ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
27-9-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 238, పేజీలు : 10+4 వెల : 6.50

గత 30 రోజుల్లో 85 మంది ప్రపంచ నేతలను కలిశా: మోడీ

5లో

అయోధ్య రామమందిరం డిసెంబర్‌లో పూర్తి

# ఇక గేర్ మార్చి జనంలోకి



● వచ్చే రెండు నెలలు జగనన్న సురక్ష, 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమాలు ● మనల్ని ఎదుర్కొనే శక్తి విపక్షాలకు లేదు.. ● టిక్కెట్ రానివారికి ప్రత్యామ్నాయం చూపిస్తాం ● ఎన్నికల్లో ఘనవిజయం మనదే: సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో మనమే ఘన విజయం సాధిస్తామని సిఎం దీమా వ్యక్తం చేసారు. మనం నిరంతరం జనంలో ఉండాలన్నారు. రాష్ట్రంలో వచ్చే రెండు నెలలు జగనన్న సురక్ష కార్యక్రమం, వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో ఇక మనం గేర్ మార్చాల్సి వచ్చిందన్నారు, ఇప్పటి వరకు మనం చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు, ఇకపై చేసే కార్యాక్రమాలు మరొక ఎత్తు అంటూ కీలక వ్యాఖ్యలు చేసారు.

మంగళవారం సాయంత్రం సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో వైకాంగ్రెస్ పార్టీ రీజినల్ కో- ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గడప గడపకు. జగనన్నకుచెబుదాం. జగనన్న సురక్ష కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష, ఎందుకు ఆంధ్రాకు జగనే (వై ఎపి నీడ్స్ జగన్) పేరుతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నెలరోజుల పాటు ప్రచారంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఆరునెలలు ఎలా పనిచేసామన్నదే ముఖ్యమైన విషయం అన్నారు. 175కి 175 వైనాట్ అనేదిశలోనే మనంఎన్నికలు రణక్షేత్రంలోకి అడుగు పెడుతున్నామన్నారు. మనంఅనుకుంటున్న లక్ష్యం సాధ్యం (పాజిబుల్) కాబట్టే క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితులున్నాయన్నారు. గడప. గడప కార్యక్రమంలో మనం ప్రజల దగ్గరకు నేరుగా వెళ్లా డం, వారు అడిగిన కార్యక్రమాలు చేసామన్నారు. మనం చేసిన ఈ పనికి జనంలో అత్యధిక స్పందన వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మనల్ని ఎదుర్కొనే మద్దతు లేనందుకే ఒంటిరిగా పోటీకి రాకుండా ప్రతిపక్ష పార్టీలు పొత్తులకు వెళ్తున్నాయన్నారు. పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల సానుకూల స్పందన చూసారు. ఇదే ఆత్మవిశ్వాసం, ఇదే ధైర్యం, ఇదు ముందస్తు ప్రణాళికతో అందరు అడుగులు ముందుకు వేయాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రజలతో నిరంతరం సంబంధాల నెరుపుతూ ఉండడం ముఖ్యమైన విషయం మన్నారు.

ఆర్గనైజేషన్, ప్లానింగ్, వ్యూహాలు మరొక ముఖ్యమైన అంశం అన్నారు. శాసనసభ నియోజకవర్గాల్లో విభేధాలు లేకుండా మానుకోవాలన్నారు. విభేధాలను పరిష్కరించుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలల్లో వీటిపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసారు. మనం అంతా ఒక కుటుంబంలో సభ్యులమేఅన్నారు. చాలామందికి టిక్కెట్లు రావొచ్చు, మరి కొంత మందికి ఇవ్వలేకపోవచ్చు అన్నారు. ≫2

## ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు

## లోకేష్‌ను ఎ-14గా చేర్చిన సిఐడి

**విజయవాడ, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను సిఐడి నిందితునిగా నిర్ధారించింది. ఈ కేసులో ఆయన ప్రమేయాన్ని, అధికార దుర్వినియోగాన్ని ఉటంకిస్తూ సంబంధిత విచారణ పరిధిలో 14వ నిందితుడిగా చేర్చింది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను సిఐడి కోర్టులో అధికారులు మెమోగా ఫైల్ చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నిందితునిగా ఉన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో నిబంధనలకు విరుద్ధంగా అప్పటి మంత్రి పి. నారాయణతో కలిసి చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారని సిఐడి ఆరోపణ. ఆయనపై పిటి వారెంట్ ఎసిబి కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ కేసులో నిందితునిగా ఉన్న నారాయణ హైకోర్టు క్వాష్ పిటిషన్ వేసారు. విచారణను అక్టోబరు3కు హైకోర్టు వాయిదా వేసింది. ఈ క్రమంలో ఇన్నర్‌రింగ్‌లో అక్రమాల పరిధిలో విచారణ చేస్తున్నట్లు సిఐడి ప్రకటించారు. ఇప్పుడు ఆయనను నిందితునిగా ఈ కేసులో చేరుస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రస్తుతం లోకేష్ తన తండ్రి కేసు విషయమై న్యాయవాదులతో ≫2



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో ఎంపీలతో కలిసి భేటీ అయిన టిడిపి నేత లోకేష్

## రాష్ట్రపతిని కోరిన టిడిపినేత లోకేష్

కేశినేని, గల్లా జయదేవ్, మరికొందరు ఎంపీలతో కలిసి రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన లోకేష్

అధికారపార్టీకి త్వరలో రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని హెచ్చరిక

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విజ్ఞప్తి చేసారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ ఎంపీలు కేశినేని శ్రీనివాస్(నాని), గల్లా జయదేవ్, కింజరపు రామ్మోహన్‌నాయుడు, కనకమేడల రవీంద్ర కుమార్‌లతో కలిసి రాష్ట్రపతిని కలిసారు. ఆమెకు ఎపి ప్రభుత్వ విధానాలపై వినతి పత్రం అందజేసారు, స్కిల్ డెవలప్‌మెంట్ కేసుపెట్టి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుపై ఎపి ప్రభుత్వం వేధింపు చర్యలకు పాల్పడిందన్నారు. ఆయన అరెస్ట్ విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు దృష్టికి తీసుకుని వెళ్లారు.

జగన్ పాలన, ప్రతి పక్షాల అణచివేతపై రాష్ట్రపతికి వివరించారు. రాష్ట్రపతితో భేటీ అనంతరం లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ 2019 నుంచి ఎపిలో ప్రతిపక్షాలపై జరుగుతున్న అరాచకాలను రాష్ట్రపతికి వివరించామన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన అంశాలను వివరించినట్లు తెలిపారు. మా వద్ద ఉన్న ఆధారాలన్నింటిని రాష్ట్రపతికి అందజేసామన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. యువగళం పాదయాత్ర తిరిగి ప్రారంభిస్తానని నిన్న తాను ప్రకటించిన తరువాతనే తనను ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఇరికించారన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్‌గ్రిడ్, స్కిల్ డెవలప్‌మెంట్‌తో నాకేంటి సంబంధమన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు లేకపోయినా కేసు ఎలా పెట్టారో అర్థం కావట్లేదన్నారు. ఢిల్లీలో ప్రతిపక్షపార్టీల నేతలను కలిసి ఎపిలో అరాచకాలపై ≫2



## 'ఫాల్కే' వహీదా

నాటి మేటి నటి వహీదా రెహ్మాన్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు

భారతీయ సినిమాకు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం

'పద్మ భూషణ్' అందుకున్న జాతీయ నటి

మహిళా బిల్లు ఆమోదించిన తరుణంలో మహిళకు ఫాల్కే అవార్డు విశేషం: కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** ప్రముఖ నటి వహీదారెహ్మాన్ 2021 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపిక అయ్యారు. కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారతీయ సినిమాకు చేసిన విశిష్ట సేవలకు గాను వహీదారెహ్మాన్‌ను ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేసినట్లుచెప్పారు. చారిత్రక మహిళా బిల్లును పార్లమెం ≫2

## సిఎం జగన్ పగటి కలలు

లోకేష్‌ను అడ్డుకుంటే ప్రజలు గోరీ కడతారు

టిడిపి సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు



**అమరావతి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపిలో 40ఏళ్ల నుంచి నాలాంటి వారెందరమో రాజకీయాలుచేస్తున్నామని, మేం ఎపుడూ ప్రభుత్వ విధానాలపై విమర్శలుచేస్తామేకానీ,,. బరితెగించి వ్యక్తిగత ఆరోపణలు చేసింది లేదని టిడిపి సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యుడు సిహెచ్ అయ్యన్న పాత్రుడు అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాతోమాట్లాడారు. జైలుపక్షి జగన్‌రెడ్డి వచ్చాక రాజకీయాలు మొత్తం దారుణంగా తయారయ్యాయని అన్నారు.. చంద్రబాబుపై ఆయన కుటుంబ సభ్యులపై వ్యక్తిగత విమర్శలుచేయటం తప్ప, వైకాపా చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. మంత్రి తన అధికారం ఉపయోగించుకుని డబ్బులు సంపాదించుకోవటం తెలినంతగా కొడాలినానికి ప్రజల గురించి రాష్ట్రం గురించి తెలియదని అన్నారు. సంస్కారం ఉన్న వారెవరూకూడ నానిలా దిగజారి మాట్లాడరు అని అన్నారు.

ఎన్టీఆర్ కుటుంబసభ్యుల మోచేతినీళ్లుతాగి నాని బతికాడనే విషయం ≫2



మంగళవారంమీడియాతో మాట్లాడుతున్న టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

## త్వరలో టిడిపి-జనసేన యాక్షన్ కమిటీ

శుక్రవారం నుంచి మళ్లీ లోకేష్ 'యువగళం' పాదయాత్ర

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ మంగళవారం భేటీ అయ్యింది. ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో తొలి సమావేశమైన భవిష్యత్ వ్యూహాలపై చర్చించిందని ఎపి టిడిపి అధ్యక్షుడు అచెన్నాయుడు తెలిపారు. ప్రధానంగా టిడిపి-జనసేన కలిసి ఈ ప్రభుత్వ దుర్మార్గాలు, దుశ్చర్యలపై పోరాడాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులు, కక్షసాధింపు విధానాలతోపాటు పాలకుల అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించినట్టు తెలిపారు. అలాగే త్వరలో రెండుపార్టీలసభ్యులతో ఉమ్మడి జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం జరిగినట్టు పేర్కొన్నారు. ఎక్కడా చిన్న ఆధారం లేని కేసులో అన్యాయంగా తమ అధినేత చంద్ర బాబును జైలులో పెట్టిన వైనంపై ప్రజలపక్షాన పోరాడుతూ ప్రశ్నించేవారిపై పెడుతున్న అక్రమ కేసులపై, టిడిపి యువనేత లోకేష్‌పై పెట్టిన ఇన్నర్ రింగ్‌రోడ్ కేసులోని వాస్తవాలను కూడ ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

ఏకేసు లేదా మరే విషయంలో అయిన దొంగతనం, అవినీతి జరిగినట్టు తేల్చాలంటే కనీసంగా కొన్ని ఆధారాలు ఉంటాయని, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో అన్యాయంగా ≫2

## చంద్రబాబు 'క్వాష్'పై నేడు 'సుప్రీం' విచారణ

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నిందితునిగా ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి క్వాష్ పిటిషన్ భారత అత్యున్నత న్యాయస్థానం నేడు విచారిస్తుంది. చంద్రబాబు తరపు న్యాయవాదులు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్‌ఎల్‌పి)ని బుధవారం విచారించడానికి అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నిర్ణయం తీసుకున్నారు. ఎస్‌ఎల్‌పీని వాస్తవానికి నిన్న మెన్షన్ చేసేందుకు అనుమతినివ్వాలని సుప్రీం కోర్టును చంద్రబాబు న్యాయమూర్తి ≫2

## ఎసిబి కోర్టు విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,సెప్టెంబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బెయిల్, కస్టడీ పిటిషన్లపై విచారణకు విజయవాడ ఎసిబి కోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసును ఇప్పటి వరకు విచారిస్తున్న న్యాయవాది ఒక రోజు సెలవుపై వెళ్లారు. దాంతో ఆమె స్థానంలో మె ట్రోపాలిటన్ సెషన్స్‌కోర్టు న్యాయమూర్తి ఇన్‌చార్జ్ బాధ్యతలు తీసుకున్నారు. మంగళవారం ఈ కేసు విచారణకు వచ్చిన సందర్భంలో ఇన్‌చార్జ్ జడ్జి రేపటికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బెయిల్ పిటిషన్‌పై ఈ రోజు తమవాదనలనువినాలని బాబు తరపు ≫2

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

గ్రామీణ పాలనలోనూ అద్భుతమైన మార్పులు

జగనన్న ఆరోగ్య సురక్ష వినూత్న పథకం

అసెంబ్లీలో జవాబిచ్చిన వివిధ శాఖల మంత్రులు



**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సచివాలయ వ్యవస్థతో గ్రామీణ పరిపాలనలో అద్భుతమైన మార్పులు తీసుకుని వచ్చినట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు స్పష్టం చేస్తే, దూపదీప నైవేద్యాల స్కీమ్‌కు ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తున్నామని మరో ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ, వైద్య ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ విప్లవాత్మక చర్యని, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాల వ్యాధి గ్రస్తులను గుర్తించి ప్రత్యేక ఆరోగ్యశిబిరాల అందిస్తున్నామని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు నాలుగవ రోజు ప్రారంభమయ్యాయి. ఉదయం తొమ్మిది గంటలకు స్పీకర్ తమ్మినేని సీతారామ్ సభ ప్రారంభం కాగానే ప్రశ్నోత్తరాలకు అనుమతించారు. విపక్ష సభ్యులు సమావేశంలో లేనప్పటికి, సభలో అధికార పార్టీ సభ్యులు నిష్కర్షగా, నిర్మోహమాటంగా అడిగారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయా మంత్రులు వివరణఇస్తూ పలుచలోక్తులు విసిరారు. ముఖ్యంగా ఆయన తామంతా ప్రసాదం భక్తులమంటూ ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్య సభలో నవ్వులు పూయించింది.

సభలో టిడిపి ఎంఎల్‌ఎల ప్రశ్నలకు సంబంధించి చర్చకు వచ్చినప్పుడు వారు సభలో లేనందున వాటిని వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ తెలిపారు. దేవాదాయశాఖపై శాసన సభలో ఎంఎల్‌ఎలు బియ్యపు మధుసూధన్‌రెడ్డి, మల్లాది విష్ణు, బ్రహ్మానాయుడు తదితరులు అడిగిన ప్రశ్నలకు ఆ శాఖను నిర్వహిస్తున్న ఉపముఖ్య మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ హిందు ధర్మం ఒక మతం కాదని, మన జీవనశైలి అని అన్నారు. సనాతన సంప్రదాయాలు, హిందు ధర్మాన్ని భావితరాలకు అందించాలనే మహోన్నత ఆశయంతో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేవదాయశాఖ పరిధిలో ఉన్న 23,001 దేవాలయాలు, 1742 ధార్మిక సంస్థలు, 133మఠాలు పవిత్రతను కాపాడేందుకు, ఆస్తులను పరిరక్షించేందుకు సిఎం జగన్ ≫2

## పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం

3లో



మంగళవారం ముంబయిలోని ఎండిఎల్ షిప్‌యార్డ్‌ను సందర్శించిన రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనే

# ఇక గేర్ మార్చి జనంలోకి

>> ప్రజల్లో ఎవ్వరి ఇస్తే కరెక్టు అనే ప్రతిపాదికన నిర్ణయాలు తీసుకొవచ్చునన్నారు. టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన,ఆ వ్యక్తి మన మనిషి కాకుండా పోతాడా? అని ప్రశ్నించారు.టిక్కెట్టు ఇవ్వనంత మాత్రాన నా వాళ్ళు కాకుండా పోరు అంటూ కీలక వ్యాఖ్యలు సీఎం జగన్ చేసారు.జుట్టు ఉంటే, మూడేసుకొవచ్చు అని ఇది వరకే చెప్పానన్నారు.టిక్కెట్లు ఇచ్చే విషయంలో ప్రతి ఒక్కరు నా నిర్ణయాలను పెద్ద మనస్సుతో స్వాగతించా లన్నారు. టిక్కెట్టు ఇవ్వని పక్షంలో వారికి మరొకటి ఇస్తామన్నారు. లీడరు మీద,పార్టీ మీద నమ్మకం ఉంచాలన్నారు. సర్వేలు కుడా తుది దశలోకి వస్తున్నాయన్నారు.చివరి దశ సర్వేలు కుడా జరుగుతుంటాయి. ఎంత ఎక్కువ ప్రజల్లో ఉంటే, అంత మంచి ఫలితాలు మీ పట్ల వస్తాయన్నారు.,అందుకనే ప్రజల్లో మమైకమయిమై ఉండాలని సూచించానన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు. వచ్చే రెండు కార్యక్రమాలు చేపడతామన్నారు. గతంలో చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల చాలా పాజిటీవ్ వచ్చిందన్నారు.దాదాపు 98 లక్ష సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు.అర్హులైనవారికి అవసర మైన దృవ పత్రాలను జారీ చేసామన్నారు.దీని లాగే ఆరోగ్య సురక్షను చేపడుతున్నాం అన్నారు. ఆరోగ్యపరంగా ప్రతి ఇంటిని జల్లెడపడతామన్నారు. ఉచితంగా మందులు,పరీక్షలు చేస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు.నయం అయ్యేంత వరకు విలేజీ క్లినిక్,ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికిచేయూతనిస్తామన్నారు.ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు, మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు.మొదటి దశలో వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు.రెండో దశలో ఎఎన్ఎంలు, సీహెచ్‌వోలు,ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపైన అవగాహన కల్పిస్తారన్నారు.మూడో దశలో వాలంటీర్లు. గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు,తేదీ. వివరాలు తెలియ చేస్తారన్నారు.నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేస్తారు.ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యేంత వరకు చేయూత నిస్తారని వివరించారు. ఏఎన్ఎం/సిహెచ్ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను,ఔషధాలను,అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు,బాలింతలు తగిన బరువులేని పిల్లలు, క్షయ, కుష్టు సంక్రమించని, సంక్రమించే వ్యాధులతో బాధపడేవారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో సికిల్‌సెల్ అనీమియా, మలేరియా,డెంగ్యూ తదితర వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.పట్టణ ప్రాంతాల్లోని మురికివాడ ప్రజలకు పూర్తిస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించా లన్నారు.వారిలో ఎటువంటి ఆరోగ్య సమస్యలుఉన్నా వెంటనే తగిన వైద్యసేవలు అందజేయాలని ఆదేశించారు.



మంగళవారం సూరత్‌లోని స్వామి నారాయణ్ గురుకుల్‌లో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న సాధువులు

## నేటికి వాయిదా

>> న్యాయవాదులు జడ్జిని అభ్యర్థించారు.బెయిల్ విషయంలో విచారణలో తాత్సర్యంపై వారు ఆందోళన వ్యక్తం చేసారు.రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు ఆరోగ్యపరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు న్యాయవాదులు ఎసిబి కోర్టు న్యాయమూర్తిని కోరారు.ఒక్క రోజు వాదనలు విని ఉత్తర్వులు ఇవ్వడం కష్టమని ఎసిబి కోర్టు జడ్జి అభిప్రాయపడ్డారు.బుధవారం నుంచి తాను సెలవులపై వెళ్తున్నట్లు తెలిపారు.బుధవారం రెగ్యులర్ కోర్టులో వాదనలు వినిపించాలని ఏసీబీ కోర్టు ఇన్‌చార్జి జడ్జి సూచించారు.సిఐడి చంద్రబాబును మరో అయిదు రోజులకు కస్టడీ కోరుతూ వేసిన పిటిషన్‌పై నిర్ణయం కుడా బుధవారం తీసుకుంటారు.ఇన్నర్ రింగ్‌రోడ్డు,ఫైబర్‌నెట్ స్కామ్‌పై సిఐడి పీటీ వారెంట్లపై పిటీషన్లను ఎసిబి కోర్టులో దాఖలు చేసింది. వీటిపై విచారణ రేపు జరిగే అవకాశం ఉంది.సోమవారం బెయిల్ పిటిషన్ విషయంలో ఎసిబి కోర్టు న్యాయమూర్తి చంద్రబాబు న్యాయవాదులకు ఒక స్పష్టతను ఇచ్చారు.కస్టడీ పిటిషన్ విచారణ తర్వాతే తాను బెయిల్ పిటిషన్ విచారిస్తామని, ఈరెండు పిటిషన్లను మంగళవారానికి వాయిదా వేస్తున్నామని వివరించారు. బెయిల్‌పై పలు పిటిషన్లు దాఖలు చేసిన అంశంపై ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.నేడు కొందరు న్యాయవాదులు చంద్రబాబుకు బెయిల్‌పై పిటిషన్లు వేసినట్లు సమాచారం.ఈ క్రమంలో బెయిల్,కస్టడీ పిటిషన్‌పై నిర్ణయాన్ని ఇన్‌చార్జి న్యాయమూర్తి వాయిదా ఒక రోజు వాయిదా వేసారు.

## యాక్షన్ కమిటీ

>> చంద్రబాబును జైలులో పెట్టారన్నారు. ఆధారాలు చూపమంటే విచారించి చెబుతామంటున్నారని, అలాగే ఫైబర్ గ్రిడ్ నెట్ ప్రాజెక్టును తెరపైకి తీసుకొచ్చారన్నారు.. దానికి కొనసాగింపుగా ఇన్నర్‌రింగ్‌రోడ్ వ్యవహారంలోతప్పు జరిగిందని అంటున్నారని అన్నారు.నిర్మాణమే జరగని ఇన్నర్ రింగ్‌రోడ్‌లో అవినీతి జరిగిందని చెప్పటం ఈ పనికిమాలిన ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఈ విధంగా ప్రభుత్వం కక్షసాధింపులే ధ్యేయంగా రోజుకొకటి తెరపైకి తెస్తున్న అంశాలపై ప్రజల్లోనే తేల్చుకోవాలని టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీ నిర్ణయం తీసుకుందన్నారు.. అలానే నారా లోకేష్ యువగళం పాదయాత్రలను అడ్డుకోవాలని చూస్తున్నారనిఅన్నారు. దీనిపైకూడా సమావేశంలో చర్చించామని, చంద్రబాబు అక్రమ అరెస్టుతో నిలిచిపోయిన పాదయాత్రను తిరిగి శుక్రవారం రాత్రి 8.15 గంటలనుంచి రాజోలు నుంచే ప్రారంభించాలని లోకేష్‌తోపాటు తామంతా ఉమ్మడిగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పాదయాత్ర కొనసాగింపునకు అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. ఇవన్నీ ఒకఎత్తయితే, మమ్మల్ని డైలామాలో పెట్టిన ఈ ప్రభుత్వం మరోపక్క ఓటర్ల జాబితాలో అవకతవకలు, దొంగ ఓట్లు చేర్చటంపై దృష్టిసారించి అనుకున్న పనిని పక్కా ప్రణాళికతో చేసుకుంటూ పోతోందన్నారు.
ఓటరు జాబితాను పరిశీలించి తొలగించిన అర్హుల ఓట్లు తిరిగి చేర్పించటంపై దృష్టిపెట్టాలని నిర్ణయించినట్టు తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లి అవి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు.. ప్రభుత్వం నుంచి ప్రతిఘటనప వస్తే ఈ వ్యవహారంపై కూడ పోరాడతామన్నారు.

## పగటి కలలు

>> తెలుగువారందరికీ తెలుసు అని అన్నారు. దివంగత హరికృష్ణకు టీలు అందించి ఆయన ఆశీర్వాదంతో చంద్రబాబు దయతో నాని ఇపుడు ఈస్థితిలో ఉన్నారని అన్నారు. నాని లాంటి వ్యక్తిని తరిమేసి మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని గుడివాడ నియోజకవర్గవాసులను కోరుతున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలోఎవరైనా మాట్లాడుకోవచ్చని, కానీ నాని నువ్వు నోరు అదుపులో పెట్టుకోకుండా మాట్లాడితే మహిళలు చెప్పులతో కొట్టే రోజు వస్తుందన్నారు.వచ్చేవారం నుంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభిస్తున్నట్టు చెప్పి, అనుమతులకు దరఖాస్తు చేస్తే, వెంటనే రాజమహేంద్రవరం వంతెన మరమ్మతులు గుర్తొస్తాయన్నారు.. యువగళం పాదయాత్ర రాజమహేంద్రవరం వంతెనపై నుంచివెళ్లకూడదని ఇలాచేస్తారా? అని ప్రశ్నించారు.
లోకేష్ దెబ్బకు ఎందుకు భయపడుతున్నారని అన్నారు. ఇలాంటి పిచ్చిపనులు మానుకోకుంటే ప్రజలు మీకు శాశ్వతంగా గోరీ కడతారని తెలుసుకోవాలన్నారు. ప్రజల కోసం ప్రజామద్దతుతో జరిగే యువగళంను ఆపితే ఈ ప్రభుత్వం తన గొయ్యి తానుతవ్వుకున్నట్టే ..అని అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

## 'ఫాల్కే' వహీదా

>> టులో ఆమోదించిన తరుణంలోనే ఫాల్కే అవార్డుకు వహీదా రెహమాన్ ఎంపిక కావడం గర్వ కారణమని ఒక ట్వీట్‌లో అభినందనలు తెలిపారు. వహీదారెహ్మాన్‌కు దాదాసాహెబ్ ఫాల్కే లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. భారతీయ సినిమాకు ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఈఅవార్డులభించింది. ప్యాసా, కాగజ్‌కాఫూల్, చాందినీ కా చాంద్, సాహెబ్ బీబీ ఔర్ గులామ్, గైడ్, ఖామోష్ వంటి పలు హిందీ చిత్రాలు చేశారు. అయిదు దశాబ్దాల నట చరిత్రలో ఎన్నో గొప్ప పాత్రలు చేశారు. ఆమె నటించిన రేష్మా ఔర్ షెర చిత్రానికి జాతీయ ఉత్తమ చిత్రం అవార్డు వచ్చింది. పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులు ఆమెను వరించాయి. కఠోర పరిశ్రమ, వృత్తి నిబద్ధతతో భారతీయ మహిళా శక్తిని వహీదా చాటుకున్నారు. నారీ శక్తి వందన్ బిల్లును పార్లమెంటు ఆమోదించిన తరుణంలోనే ఆమెకు జీవిత సాఫల్య పురస్కారం రావడం అందరూ గర్వించదగిన విషయం. సినిమాలు, ఫొటోగ్రఫీ, సమాజసేవ వంటిరంగాలలోనూ వహీదా తమ ప్రతిభను, సేవా భావాన్ని చాటుకున్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు పేరు ప్రతిష్టలు తెచ్చిన వారిలో ఒకరైన వహీదా రెహ్మాన్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేసుకుంటున్నాను అని అనురాగ్ ఠాకూర్ తన ట్వీట్‌లో తెలిపారు. వహీదా రెహ్మాన్‌కు ఈ ఏడాది చివర్లో దాదాసాహెబ్ ఫాల్కే జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నారు. ఆమెకు ముందు భారత చలనచిత్ర పరిశ్రమ నుంచి ఆశాపరేఖ్ ఈ అవార్డును అందుకున్నారు.

## కాపాడండి

>> వివరించామన్నారు. రోజుకో వదంతి,రోజుకో కేసులతో వేధిస్తున్నారన్నారు. తప్పకుండా రిటర్న్‌గిఫ్ట్ ఇచ్చే బాధ్యతను తీసుకుంటానన్నారు. జగన్ ప్రభుత్వం దొంగ కేసులు పెట్టి మమ్మల్ని వేధిస్తోందన్నారరు. కేసులకు సంబందించి ప్రభుత్వం వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. కేసు పెట్టాక ఆధారాలు ఇవ్వాలని సీఐడీ అధికారులు కోరుతునారు.చంద్రబాబుపై కక్ష సాధించడానికి తప్పించి ఆయనపై పెట్టిన ఒక్క కేసులోను చంద్రబాబు పాత్రలేదన్నారు.తనకు,తన కుటుంబ సభ్యులకు పైసా రాలేదన్నారు.ఆయా కంపెనీల వద్ద ఒక కప్పు టీ కుడా తాగలేదన్నారు.

## చేర్చిన సిఐడి

>>సమాలోచనలు చేస్తూ ఢిల్లీలో ఉన్నారు.లోకేష్ తాను వారం రోజుల తరువాత ఆపేసిన యువగళం పాదయాత్రను ప్రారంభిస్తానని ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఆయనపై ఇన్నర్ రింగ్‌రోడ్డు అక్రమాల వ్యవహారంలో నిందితునిగా చేరుస్తూ కోర్టులో పిటిషన్ నమోదు చేసింది. ఈ అంశంపై ఎపి హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేసేందుకు లోకేష్ తరపు న్యాయవాదులు ప్రయత్నిస్తున్నారు.

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:26/09/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:206 | DAY - KUIL SERIES Dr No:206 |
| 1st Prize Rs.100000/- 923418 | 1st Prize Rs.100000/- 829240 |
| 2nd Prize Rs.7000/- 88391 | 2nd Prize Rs.7000/- 24018 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01598 12584 13448 26383 32745 | 16803 21893 42721 54498 56021 |
| 38320 57258 64608 74276 85278 | 60807 67208 77426 83200 95796 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2585 2866 3648 4309 6279 6721 6939 | 0040 1311 1318 1751 2230 2533 3393 |
| 7294 8253 9380 | 5758 6011 6338 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0744 1918 2191 4219 4483 4808 4840 | 0519 0773 1508 2625 6373 6697 6985 |
| 4915 5222 7422 | 7627 8512 8583 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0076 1469 3095 4025 5328 6964 8713 | 0130 1471 3243 5443 6933 8011 9416 |
| 0294 1530 3105 4067 5499 7038 8894 | 0324 1557 3308 5471 6951 8042 9430 |
| 0356 1646 3113 4074 5571 7729 8959 | 0373 1802 3435 5636 7074 8129 9450 |
| 0413 1875 3196 4256 5729 7770 9106 | 0388 1975 3480 5690 7114 8511 9545 |
| 0693 2030 3203 4272 5761 7785 9298 | 0430 2064 3690 5751 7181 8532 9625 |
| 0704 2251 3214 4436 5952 7873 9536 | 0435 2080 3791 6053 7205 8688 9628 |
| 0733 2253 3225 4699 6062 7989 9572 | 0483 2183 3819 6063 7235 8769 9735 |
| 0763 2349 3284 4747 6083 8030 9575 | 0486 2194 3869 6079 7254 8797 9838 |
| 0854 2473 3313 4827 6233 8133 9595 | 0524 2408 4085 6193 7267 8874 9858 |
| 0894 2484 3335 4905 6262 8193 9708 | 0596 2413 4141 6212 7612 9023 9954 |
| 0961 2701 3387 4944 6348 8302 | 0602 2874 4243 6245 7700 9130 |
| 1089 2847 3411 4949 6473 8471 | 0955 2917 5192 6470 7777 9163 |
| 1168 2868 3620 5039 6783 8505 | 1297 2923 5233 6610 7791 9317 |
| 1265 2931 3632 5063 6784 8526 | 1347 3005 5344 6704 7838 9344 |
| 1276 3074 3912 5095 6875 8642 | 1373 3036 5421 6862 7956 9375 |

| ROSA DEAR SUPER TUESDAY DrawDate on:26/09/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:206 | DAY - DEAR SERIES Dr No:206 |
| 1st Prize Rs.100000/- 557583 | 1st Prize Rs.100000/- 483834 |
| 2nd Prize Rs.7000/- 00427 | 2nd Prize Rs.7000/- 22619 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03111 03942 25985 48240 49466 | 11217 16083 24864 34374 61659 |
| 49846 63147 72301 88007 95604 | 63951 67811 76341 78051 81939 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0044 0406 1111 3251 3882 5047 5787 | 0595 0759 2238 3092 3940 5491 7389 |
| 6683 6978 7175 | 7527 7661 7998 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1214 2822 3054 4413 6983 8500 9107 | 3376 3444 3604 4025 5630 5965 6431 |
| 9182 9229 9747 | 7161 7881 9125 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 0688 2601 4128 5851 7008 8548 | 0036 1155 2664 4362 5356 6593 7904 |
| 0038 0722 2703 4194 5889 7147 8571 | 0149 1495 2685 4478 5365 6596 8193 |
| 0057 0861 2746 4201 6076 7215 8914 | 0153 1799 2697 4520 5372 6606 8877 |
| 0130 1125 2867 4209 6173 7260 8933 | 0279 1843 2830 4527 5439 6639 9048 |
| 0174 1223 2897 4331 6293 7420 8999 | 0289 1975 2909 4563 5502 6851 9089 |
| 0182 1434 3120 4402 6348 7426 9093 | 0499 2065 3094 4614 5549 6892 9406 |
| 0191 1442 3158 4547 6403 7468 9460 | 0581 2066 3166 4636 5732 6933 9567 |
| 0275 1605 3289 4835 6419 7686 9575 | 0618 2174 3267 4718 5748 6956 9661 |
| 0355 1635 3506 4957 6528 7779 9780 | 0636 2219 3290 4849 5827 7008 9879 |
| 0429 1706 3859 5092 6535 8043 9806 | 0704 2253 3327 4929 5830 7058 9896 |
| 0563 1891 3887 5150 6580 8113 | 0847 2254 3703 4991 5890 7088 |
| 0574 2085 3941 5212 6764 8128 | 0848 2423 3832 5138 5977 7131 |
| 0578 2203 4002 5284 6863 8153 | 0982 2513 3933 5149 6004 7375 |
| 0615 2223 4046 5695 6881 8355 | 0992 2534 3974 5166 6054 7689 |
| 0661 2288 4079 5696 6966 8409 | 1150 2554 4177 5320 6217 7748 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:26/09/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:206 | DAY - VAIRAM SERIES Dr No:65 |
| 1st Prize Rs.100000/- 923100 | 1st Prize Rs.50000/- 139294 |
| 2nd Prize Rs.7000/- 94883 | 2nd Prize Rs.7000/- 51048 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03985 04006 09543 13617 14020 | 10405 20764 60415 64834 66693 |
| 17768 41407 45098 76809 82257 | 68196 81106 82713 84828 90470 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0306 0394 0904 1063 1721 2353 5511 | 0381 0497 0664 3268 3715 3756 5467 |
| 7403 7480 9796 | 7700 8101 9858 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0005 1180 3589 3702 4110 6065 7604 | 2750 3794 4223 4790 5221 6305 7341 |
| 7676 8544 9896 | 8050 9372 9419 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 0982 2143 3539 4485 6779 8981 | 0011 2328 3558 4324 5596 7752 8945 |
| 0138 1067 2151 3662 4597 6884 9096 | 0223 2349 3601 4458 5697 7762 8976 |
| 0197 1174 2291 3693 5000 7083 9195 | 0249 2403 3666 4521 5812 7987 9148 |
| 0247 1284 2514 3877 5172 7247 9204 | 1045 2597 3742 4553 6104 8041 9210 |
| 0353 1293 2640 3885 5457 7852 9242 | 1210 2619 3792 4691 6152 8090 9228 |
| 0494 1299 2663 3928 5665 7890 9427 | 1285 2641 3838 4906 6198 8122 9477 |
| 0608 1365 2791 4095 6151 8058 9666 | 1397 2801 3872 4943 6504 8134 9491 |
| 0613 1396 2814 4096 6174 8280 9692 | 1442 2876 3878 4997 6692 8198 9513 |
| 0622 1416 3023 4115 6178 8297 9854 | 1604 2933 3899 5030 6935 8413 9778 |
| 0641 1512 3168 4117 6246 8307 9929 | 1613 3150 3912 5222 7051 8415 9891 |
| 0711 1573 3237 4137 6282 8474 | 1698 3152 3973 5364 7057 8545 |
| 0814 1634 3362 4241 6411 8673 | 1770 3170 3990 5388 7080 8609 |
| 0850 1933 3374 4282 6529 8685 | 1831 3307 4294 5480 7093 8617 |
| 0930 1992 3496 4306 6630 8884 | 1889 3373 4295 5499 7337 8791 |
| 0933 2102 3510 4382 6639 8947 | 2046 3459 4322 5518 7439 8836 |

| NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:26/09/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:206 | DAY - MANI SERIES Dr No:65 |
| 1st Prize Rs.50000/- 837238 | 1st Prize Rs.50000/- 685775 |
| 2nd Prize Rs.7000/- 78362 | 2nd Prize Rs.7000/- 34913 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08270 26361 37679 39488 39869 | 14686 26217 32378 41819 42259 |
| 61487 70401 86814 87849 95218 | 42944 53595 54620 66840 75460 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2160 3405 7370 7530 8710 9526 9762 | 0030 2720 3112 5282 5629 5720 6019 |
| 9801 9923 9924 | 7800 9199 9627 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1268 1579 4062 4853 5378 7281 8131 | 0246 0796 5047 6051 7376 7401 7649 |
| 8245 8492 9932 | 7965 9405 9871 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0195 1424 3358 4607 6069 7486 8726 | 0040 1479 2194 3482 5184 6433 8085 |
| 0205 1453 3372 4830 6124 7563 8891 | 0139 1611 2200 3791 5246 6515 8496 |
| 0267 1468 3522 4859 6240 7675 8949 | 0181 1632 2316 3831 5427 6564 8498 |
| 0426 1758 3609 5245 6252 7777 9321 | 0207 1697 2325 3856 5450 6779 8579 |
| 0560 1856 3759 5344 6393 7815 9328 | 0211 1714 2365 3862 5539 6787 8702 |
| 0586 1877 3783 5349 6436 7921 9399 | 0262 1723 2367 4054 5541 7102 9192 |
| 0759 2308 3828 5366 6611 8006 9431 | 0424 1768 2374 4215 5696 7134 9711 |
| 0947 2394 3937 5464 6629 8185 9816 | 0435 1814 2625 4217 5718 7464 9865 |
| 0999 2415 3952 5519 6991 8230 9908 | 0691 1815 2637 4342 5742 7478 9932 |
| 1014 2558 4146 5644 7123 8265 9977 | 0802 1923 2717 4460 5852 7578 9983 |
| 1178 2983 4149 5775 7195 8447 | 0846 1997 2757 4485 6150 7605 |
| 1258 3037 4164 5817 7256 8455 | 0863 2022 2851 4502 6164 7717 |
| 1278 3132 4271 5932 7312 8486 | 0886 2038 3139 4906 6264 7932 |
| 1331 3318 4343 5982 7473 8668 | 1260 2112 3389 4970 6329 8043 |
| 1381 3344 4438 5991 7484 8669 | 1290 2182 3470 5001 6342 8045 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:26/09/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:206 | DAY - VISHNU SERIES Dr No:206 |
| 1st Prize Rs.50000/- 172701 | 1st Prize Rs.50000/- 758632 |
| 2nd Prize Rs.7000/- 66665 | 2nd Prize Rs.7000/- 38720 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16025 20529 40008 67025 71454 | 01927 17401 22873 28726 28927 |
| 72498 83630 86691 89715 98161 | 65232 69798 71953 80900 99009 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2346 2406 3573 4760 4926 5979 6224 | 2270 4316 4321 5091 5488 7333 9357 |
| 8530 8689 9587 | 9406 9473 9741 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1807 1864 2169 3343 4670 5278 7669 | 0138 0831 1284 3763 4214 4353 5278 |
| 8072 8273 9762 | 7343 7469 8411 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0081 1620 3807 5018 6098 7161 9259 | 0029 1627 3189 4780 6909 7952 9296 |
| 0139 1978 3837 5022 6173 7315 9364 | 0045 2122 3220 4958 7021 8211 9301 |
| 0192 2000 3925 5060 6185 7472 9381 | 0174 2352 3287 5023 7022 8264 9377 |
| 0389 2299 3972 5221 6240 7481 9426 | 0334 2505 3800 5071 7073 8301 9487 |
| 0609 2348 4169 5551 6474 7651 9498 | 0344 2523 3988 5186 7154 8410 9554 |
| 0693 2424 4273 5560 6593 7677 9536 | 0359 2531 4252 5258 7159 8480 9634 |
| 0750 2459 4326 5613 6605 7892 9542 | 0482 2617 4267 5308 7161 8545 9737 |
| 0819 2473 4347 5631 6682 7900 9593 | 0491 2702 4277 5703 7254 8594 9814 |
| 0884 2839 4451 5659 6734 8003 9701 | 0543 2722 4288 5728 7310 8608 9818 |
| 0887 2854 4566 5834 6866 8024 9766 | 0796 2834 4363 5861 7525 8752 9903 |
| 0890 3301 4642 5907 6954 8203 | 0856 3016 4373 6101 7678 8775 |
| 1047 3433 4647 5981 7029 8205 | 0892 3019 4516 6176 7742 8786 |
| 1418 3541 4888 6004 7086 8473 | 1019 3025 4530 6516 7836 8889 |
| 1468 3633 4940 6038 7119 8498 | 1344 3088 4714 6618 7859 8925 |
| 1474 3763 4964 6061 7151 8592 | 1573 3159 4767 6717 7897 9096 |

| SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:26/09/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:206 | DAY - LION SERIES Dr No:65 |
| 1st Prize Rs.50000/- 564203 | 1st Prize Rs.50000/- 728961 |
| 2nd Prize Rs.7000/- 97206 | 2nd Prize Rs.7000/- 41338 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18627 29511 31632 42646 53637 | 17562 28335 39680 39904 41781 |
| 64804 75446 75736 86386 86945 | 52494 63384 74883 85344 96607 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0338 3313 5447 6131 6607 6881 8252 | 0744 0931 1015 1171 2858 3890 4119 |
| 9064 9338 9807 | 4862 6334 9280 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0628 1164 2644 3889 5243 5375 6149 | 1068 1370 1966 3119 5622 5814 7378 |
| 6277 6508 7930 | 7519 8166 8403 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0008 1299 2782 4505 5848 7198 9247 | 0102 1618 3071 4740 6382 7859 9232 |
| 0064 1498 3102 4528 5961 7400 9323 | 0214 1705 3114 4776 6399 8278 9335 |
| 0065 1597 3182 4547 5979 7592 9380 | 0336 1750 3158 4903 6510 8308 9554 |
| 0099 1624 3184 4655 5993 7748 9428 | 0425 1783 3223 5011 6609 8364 9571 |
| 0146 1704 3188 4716 6092 7802 9433 | 0563 1897 3381 5047 6626 8457 9768 |
| 0169 1725 3233 4817 6279 8005 9599 | 0615 1901 3473 5102 6865 8546 9862 |
| 0196 1911 3238 4854 6338 8076 9622 | 0756 2322 3601 5318 6886 8556 9902 |
| 0204 2024 3468 4919 6369 8166 9802 | 0832 2362 3681 5348 7035 8583 9915 |
| 0349 2039 4086 5018 6373 8282 9924 | 0947 2405 3819 5388 7066 8649 9960 |
| 0566 2096 4119 5175 6535 8501 9972 | 1008 2435 4131 5673 7196 8766 9975 |
| 0765 2351 4207 5216 6575 8579 | 1173 2444 4148 5782 7210 8874 |
| 0844 2354 4246 5502 6617 8829 | 1267 2485 4330 5894 7271 8920 |
| 0995 2560 4381 5815 6715 8919 | 1369 2512 4443 6195 7402 9059 |
| 1082 2671 4395 5818 6908 8923 | 1471 2673 4671 6232 7484 9107 |
| 1169 2772 4433 5839 7001 9174 | 1484 2929 4716 6271 7659 9180 |

## చంద్రబాబు 'క్వాష్'పై నేడు 'సుప్రీం' విచారణ

>>సిద్దార్థ్ లూద్రా అభ్య ర్దించారు. చంద్రబాబుపై ఎపి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని సిజెఐ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎన్ని రోజుల నుంచి కస్టడీలో ఉన్నారని సిజెఐ చంద్రబాబు న్యాయవాదిని ప్రశ్నించారు.ఈ నెల 8న ఆయనను అరెస్ట్ చేసారని లూథ్రా ఆయనకు తెలిపారు.అయితే కేసును రేపు మెన్షన్ చేయాలని సిజెఐ ఆయనకు సూచించారు. మంగళవారం సుప్రీం కోర్టులో చంద్రబాబు కేసు మెన్షన్ కాకపోవడంతో తొలుత సందిగ్ధత నెలకుంది.దాంతో సిజెఐ దృష్టికి చంద్రబాబు క్వాష్ పిటిషన్‌కు మెన్షన్ మొమోను దాఖలు చేసినట్లు వివరించారు.కేసు విచారణ అత్యవపరంగా చేయాలని కోరారు.వారి అభ్యర్ధన మేరకు బుధవారం కేసు విచారణకు సిజెఐ అంగీకరించారు.ఈ పిటిషన్ విచారణ ఏ బెంచ్ పరిధిలోకి వస్తుందో ఈ సాయంత్రానికి వెల్లడి అయ్యే అవకాశం ఉంది.అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ కింద గవర్నర్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ చంద్రబాబు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# సంక్షేమమే సర్కార్ లక్ష్యం

>> విప్లవాత్మక చర్యలు చేపట్టారని తెలిపారు. రాష్ట్రంలోని 32 ప్రముఖ ఆలయాల అబివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసామన్నారు. భక్తులకు సౌకర్యాల కోసం అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ, మత్స్యకారుల కాలనీలో రూ.296.20కోట్లుతో 2962 నూతన ఆలయాలకు రెండు దశల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు.గ్రామీణ దేవాలయాల్లో దూపదీప నైవేద్యాలకు ప్రభుత్వం నిధులను అందిస్తోందన్నారు.ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో 600ల క్యాన్సర్ ప్రోసీజర్లులో రూ.600కోట్లుకుపైగా నిధులు వ్యయం చేస్తున్నట్లు తెలిపారు.ఎంఎల్ఎలు కాపు చంద్రారెడ్డి, డాక్టర్ మొండితోక జగన్మోహనరావులు మాట్లాడారు.రాష్ట్రంలో ప్రభుత్వాస్పత్రుల పరిధిలోనే ప్లాస్టిక్ సర్జరీ సదుపాయాలున్నాయన్నారు.విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో బైపాస్ సర్జరీలు జరుగుతున్నాయన్నారు.అందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ ఆస్పత్రులపై విశేష ప్రచారం జరగాలన్నారు.రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ముఖ్యంగా అనంతపురం జిల్లాకు సమీపంలో 10కిలో మీటర్లులో బళ్లారిలోని ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ వర్తింపచేయాలని,108 సర్వీసులను అక్కడి ఆస్పత్రులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.ఆ దిశలో స్పందిస్తామని మంత్రి విడుదల రజనీ తెలిపారు.ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలు అన్ని ప్రజల వద్దకే అందిస్తున్నామన్నారు.సచివాలయల్లో ఎప్పటి కప్పుడు ఉద్యోగాల భర్తీ చేస్తున్నామన్నారు.అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నామన్నారు.జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మేలు జరుగుతుంది,గతంలో ఒక్కో సర్టిఫికెట్ కోసం ఒక్కో ఆఫీస్‌కు తిరగాల్సి వచ్చేదన్నారు.ఇప్పుడు జగనన్న సురక్షతో ఒకే చోట అన్ని సరిఫికెట్లు అందిస్తున్నాం.పేదలకు డిబిటి ద్వారా ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తున్నామన్నారు, ఇచ్చిన హామీలన్ని సిఎం జగన్ అమలు చేసారన్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందుతునా న్నయన్నారు.ప్రతీ పథకంలోను పారదర్శకతే ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సచివాలయాలద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తామనా న్నరు. ఎంఎల్ఏ కిలారి రోశయ్య మాట్లాడుతూ కులం,మతం పార్టీ బేదం లేకుండా పారదర్శకంగా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.సమగ్ర సర్వేలో సాంకేతికత కుడా కీలకం అని ఒక ప్రశ్నకు బదులు ఇస్తూ రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఈ విధానం వలన ఫోర్జరీలకు అవకాశం లేకుండా పోయిందన్నారు.సంస్కరణలు అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటున్నామన్నారు. ప్రశ్నోత్తరాల సమయం నిర్దేశిత వ్యవధికన్నా ఎక్కువ సేపే జరిగింది.ప్రశ్నోత్తరాల సమయం ప్రారంభమైన తరువాత ఉదయం 10గంటల ప్రాంతానికి సీఎం జగన్ సభలోకి ప్రవేశించారు.ఆయన ఆయా అంశాలుపై వివరణ ఇస్తున్నప్పుడు ఆసక్తిగాఉన్నారు.సభ్యులు అడిగిన అనేకప్రశ్నలను సీఎం జగన్ ప్రత్యేకంగానోట్ చేసుకున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్ వరకు గోరుముద్ద**

శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పిడిఎఫ్ అధికారపార్టీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యావ్యవస్థలో ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకుని వచ్చిందన్నారు.కీలకంగా ఇకపై గోరుముద్ద(మధ్యాహ్నంభోజనం) పథకంను ఇంటర్ విద్యార్థులకు అమలు చేస్తామన్నారు.ప్లస్‌టు ఉన్న ప్రతి హైస్కూల్‌లో ఈ పథకం అమలు అవుతుందన్నారు.జూనియర్ కళాశాలలను ప్రతి మండల కేంద్రంలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ప్రతి మండలంలో రెండు జూనియర్ కళాశాలు ఉంటాయని,వాటిలో ఒకటి మహిళలకు కాగా,మరొకటి కోఎడ్యుకేషన్‌గా ఉంటుంద న్నారు. అంతకుముందు శాసనమండలిలో రాష్ట్ర సమగ్ర శిక్ష,కస్తూరిబా విద్యాలయాల్లోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతపై వాయిదా తీర్మానాన్ని ఫీడీఎఫ్ సభ్యులు మండలి ఛైర్మన్ మోషేన్‌రాజుకు ఇచ్చారు.వాయిదా తీర్మానాన్ని ఆయన తిరస్కరించారు.

**పోలవరం వ్యయం పెరిగింది: అంబటి రాంబాబు**

శాసన మండలిలో గతంలో కంటే ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగిందని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తెలిపారు.ప్రస్తుతం పోలవరం ప్రాజెక్టుకు రూ.55కోట్లు అవసరం ఉందన్నారు.నిధుల కోసం కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు.వరదల కారణంగా డయాఫ్రం వాల్ కొట్టుకుని పోవడంతో పనులు నిలిచిపోయిందన్నారు.పనులు ఆగిపోవడంతో కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయన్నారు.రెండు క్యాపర్ డ్యామ్‌లు నిర్మించకుండా గత ప్రభుత్వం డయాఫ్రం వాల్ నిర్మించ డంతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ పనులన్నింటి కారణంగా నిర్మాణ వ్యయం పెరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వాన్ని సమన్వయం చేసుకుంటూ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్లు తెలిపారు.

### వారం - వర్జ్యం

27-9-2023, బుధవారం
శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం,
దక్షిణాయనం, భాద్రపద మాసం,
వర్షఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా.10.07,
ధనిష్ఠ ఉ.9.02, శతభిష తె.5.29,
వ.మ.1.33-2.59,
దు.ఉ.11.34-12.22,
శుభసమయం - ఉ.6.00-6.40,
రాహుకాలం - మ.12.00-1.30 వరకు

### వారఫలం

**మేషం :** గృహ సంబంధమైన విషయముల పట్ల దృష్టిని సారిస్తారు. సులభంగా కావలసిన పనులకు కూడా ప్రయాస పడవలసి వస్తుంది.

**వృషభం :** ప్రత్యుర్థుల వ్యూహాలకు ప్రతి వ్యూహాలు అమలు చేస్తారు. న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికి అందుతుంది.

**మిథునం :** చర్చలు ఫలిస్తాయి. ప్రజా సంబంధాలు మరింతగా వృద్ధి చెందుతాయి. వస్తులాభం.

**కర్కాటకం :** అవసరాలకు సరిపడా ధనాన్ని కలిగి ఉంటారు. దూర ప్రాంతంలో నివసిస్తున్న మీ వారి యోగక్షేమాలను తెలుసుకుంటారు.

**సింహం :** వాస్తవికత ప్రామాణికగా అడుగులు ముందుకు వేస్తారు. ఆహార ఆరోగ్య నియమాల పట్ల దృష్టిని సారించడం మంచిది.

**కన్య :** వత్తిడిని తగ్గించుకోవడానికి గాను బాధ్యతలను ఇతరులకు అప్పగిస్తారు. దేవాలయాలను సందర్శిస్తారు.

**తుల :** దురలవాట్లకు స్వస్తి చెప్పుతారు. నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుదనాన్ని తీసుకువస్తారు.

**వృశ్చికం :** నూతన పంథాలో వినూత్న వ్యూహాలను అమలు పరుస్తారు. ఆత్మవిమర్శ చేసుకుంటారు.

**ధనుస్సు :** రహస్య సమాచారం వెలుగు చూస్తుంది. మీ అభిప్రాయాలలో రాజీ ధోరణి ఏర్పడుతుంది.

**మకరం :** ఆర్థికాభివృద్ధిని సాధించడానికి నూతన మార్గాలను అన్వేషిస్తారు. క్షణం తీరిక లేకుండా గడుపుతారు.

**కుంభం :** ప్రయాణాలలో మెలకువలు అవసరం. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం. చిన్నపాటి వివాదాలను ఆదిలోనే పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో., హైదరాబాద్

# 'సమసమాజ స్థాపనకు జాషువా రచనలు దోహదం'



మంగళవారం మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి ఉత్సవంలో ప్రసంగిస్తున్న విజయవాబు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు26, ప్రభాతవార్త:** మహాకవి గుర్రం జాషువా జీవితం అజరామరమని ఆంధ్రప్రదేశ్ తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయ బాబు అన్నారు. తెలుగు అధికారభాషా సంఘం, వర్సిటీ తెలుగు, సంస్కృత భాషా విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి ఉత్సవం వర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న విజయబాబు మాట్లాడుతూ జాషువా రచనలు సమాజంలో అంటరానితనాన్ని, అస్పృశ్యతను నిర్మూలించేవిగా ఉన్నాయన్నారు. తన జీవితంలో ఎదుర్కొన్న వివక్షను ఎదిరించి సమాజ మేల్కొలుపు నాందిపలికారన్నారు. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ఆయన వాటిని సన్మానాలుగా మలుచుకుని గొప్ప కవిగా ఎదిగారన్నారు. ప్రతీ సామాజిక అంశంపై ఆయన చేసిన రచనలు నేటికీ అజరామరంగా నిలుస్తాయన్నారు. గౌరవ అతిధిగా పాల్గొన్న వీసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ విశ్వజనీనతను, విశ్వ సౌభ్రాతృత్వాన్నిసమాజానికి అందించే రచనలు చేసిన జాషువా ఎంతో కీర్తిని ఘడించారన్నారు. విశ్వకవి రవీంధ్రనాథ్ ఠాగూర్ తన రచనలు ద్వారా ప్రపంచాన్ని చుట్టారని, గుర్రం జాషువా తన సాహిత్యం ద్వారా జాతిని జాగృతం చేశారని కొనియాడారు. వర్సిటీలోని తెలుగు విభాగంలో ఠాగూర్, జాషువాలపై విస్తృత అధ్యయనాలు చేస్తామన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ గుర్రం జాషువా కవిత్రయానికి వారసుడుగా నిలిచారన్నారు. తెలుగుభాషా, జాతి ఉన్నంత కాలం జాషువారచనలు ఉంటాయన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్యులు స్వరూపరాణి, గంగాధర్, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి , సిడిసి డీన్ ఆచార్య మధుబాబు తదితరులు జాషువా గొప్పతనాన్ని వివరించారు. అనంతరం విశిష్టసేవలు అందించిన వారికి సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు.

తెలుగు అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాహితీ పురస్కారాలను ప్రదానం చేశారు. పురస్కారాలు పొందినవారిలో ఎఎన్‌యు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్. స్వరూపరాణి, దుగ్గిపల్లి ఎజ్రయ్య, కొమ్మవరపు విల్సన్‌రావు, విదదల సాంబశివరావు, పోగుల విజయశ్రీ, కొండపల్లి సుదర్శన రాజు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ కాకాని సుధాకర్, గుమ్మడి విజయ్‌కుమార్, డి.అనిల్‌కుమార్, డాక్టర్ పి.వి.సుబ్బారావులు ఉన్నారు.

## అధికారంలోకి వస్తాం.. అందరి లెక్కలు తేలుస్తాం

### ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నారు.. టిడిపి జిల్లా నేతలు

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ టిడిపిని ఒక శత్రువుగా చూస్తోందంటూ మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పల్లె రఘు నాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, పరిటాలసునీత ధ్వజమెత్తారు. మంగళ వారం అనంత పురంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్షను భగ్నం చేయడంపై వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో పలువురు నేతలు పరిటాల సునీతను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామ ర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసు కున్నారు. దీక్ష భ్నగంచేసిన తీరును వారు తెలుసు కుని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.

సిఎం జగన్ పర్మినెంట్‌గా ఏపికి ముఖ్యమంత్రిగా ఉంటారన్న ఉద్దేశ్యంతో పోలీసులు ఉన్నారని ధ్వజ మెత్తారు. మహిళలని కూడా చూడకుండా వారిని ఇష్టాను సారంగా తిడుతూ లాక్కెళ్లిన తీరుపై మండి పడ్డారు. అడుగడుగునా ప్రజా హక్కులు ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ పాలన సాగిస్తున్నారని ధ్వజ మెత్తారు. పోలీసు వ్యవస్థ గుర్తు పెట్టుకోవాల్సింది ఒక్కటేనని రానున్న ఆరు నెలలలోపు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ తర్వాత ఎవరి పరిస్థితి ఏంటో ఊహించుకోవాలని హెచ్చరించారు.

## పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నం

### తీవ్రంగా ప్రతిఘటించిన టిడిపి శ్రేణులు, మహిళా నేతలు

### చివరకు బలవంతంగా ఆసుపత్రికి తరలించిన పోలీసులు



పరిటాల సునీతను అరెస్టు చేస్తున్న దృశ్యాలు

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నడుమ మాజీ మంత్రి పరిటాల సునీత ఆమరణ దీక్ష భగ్నమైంది. పోలీసుల తీరును చూసి ఉరి అయినా వేసుకుంటాను కానీ దీక్ష విరమించబోనని పరిటాల సునీత పంతం పట్టడంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది. అనంతపురం రూరల్ పరిధిలోని జొన్న ఐరదన్ మార్ట్ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టిన ఆమరణ దీక్షను మంగళవారం పోలీసులు భగ్నం చేశారు. సోమవారం రిలే దీక్షలో పాల్గొన్న పరిటాల సునీత, టీడీపీ చంద్రబాబు పరిస్థితిని తలచుకుని మెరుపు ఆమరణ దీక్షకు దిగారు. అయితే ఈ దీక్షను మంగళవారం ఉదయం పోలీసులు బలవంతంగా విరమింపజేసే ప్రయత్నం చేశారు. ఉదయం 7:30 గంటలకే పోలీసులు అధిక సంఖ్యలో దీక్షా శిభిరం వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు మరికొందరు మహిళ నేతలను బలవంతంగా దీక్షలు విరమింపజేసి ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే అక్కడికి చేరుకున్న టిడిపి శ్రేణులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. అడ్డొచ్చిన వారందరినీ లాఠీ చార్జ్ చేసి అరెస్టు చేసుకుంటూ పోలీసులు అక్కడి నుంచి తరలించారు. చివరకు మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు కొందరు మహిళా నేతలు ఉండిపోయారు. అయితే సరైన ఉమెన్ ఫోర్సు లేకుండానే వారితో దీక్ష విరమించాలని పోలీసులు మొండిగా వాదించారు. దీతంఓ పరిటాల సునీత ఆగ్రహంతో ఉరి అయినా వేసుకుంటాం కానీ దీక్ష విరమించబోమని చంద్రబాబు కోసం ప్రాణ త్యాగమైనా చేస్తామన్నారు. చివరకు మహిళాపోలీసుల ద్వారా పరిటాల సునీతను బలవంతంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోచికిత్సలకు సహకరించకుండా దీక్ష చేస్తానని పరిటాల సునీత తేల్చి చెప్పారు.

దీంతో అక్కడ కూడాచాలా సేపు వాగ్వాదం జరిగింది. చివరకు ఆమెకు లో-బిపి ఉండడంతో బలవంతంగా వైద్య చికిత్సలు అందించారు. మరోవైపు పోలీసులు బలవంతపు అరెస్టులతో పలువురు మహిళా నేతలకు గాయాలయ్యాయి. ఒక మహిళకు వేలు విరిగింది. పోలీసులు వ్యవహరించిన తీరు మీద మాజీ మంత్రి పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు ఇంత అత్యుత్సాహం ఎందుకని ప్రశ్నించారు. తన ఆరోగ్యం బాగుందని చెబుతున్నప్పటికీ ఇలా మహిళా పోలీసులు లేకుండా దౌర్జన్యంగా దీక్షలు విరమింపజేశారని ఫైర్ అయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి పరిటాల సునీతను టిడిపిజిల్లానేతలు పలువురు పరామర్శించారు. మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి, టీడీపీ నేతలు ఎల్.నారాయణ చౌదరి, నరసానాయుడు, రామ్మూర్తి నాయుడు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## టిడిపి జిల్లా నేతలను పరామర్శించిన జనసేన నేత



మాజీ మంత్రి పరిటాల సునీతను పరామర్శిస్తున్న చిలకం మధుసూధన్‌రెడ్డి

**అనంతపురం, సెప్టెంబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి అనంపతురంలో టిడిపి నేతలను పరామర్శించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆమరణ నిరాహార దీక్షకు దిగిన మాజీ మంత్రి పరిటాల సునీత దీక్షను పోలీసులు భగ్నం చేయడంపై చిలకం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీత చేపట్టినటువంటి ఆమరణ నిరాహార దీక్షను భగ్నం చేసి పోలీసులు విచక్షణ రహితంగా ఈడ్చుకెళ్తూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిచిలకం మధుసూధన్‌రెడ్డి స్థానిక అనంతపురంలోని పరిటాల సునీత స్వగృహంలో మంగళవారం పరామర్శించి మద్దతు తెలిపారు.

అదే విధంగా తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుని కూడా ఆయన స్వగృహం వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని పరామర్శించి, భవిష్యత్తులో తెలుగుదేశంపార్టీ జనసేన ఉమ్మడి కార్యక్రమంలో గురించి చర్చించినట్లు చిలకం తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అనంతపురంజిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే పవన్, గార్లదిన్నె జనసేన నాయకులు మూలి శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

## రికార్డు స్థాయిలో అభిషేకాలు

### సామాన్యభక్తుల తిప్పలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రికార్డు స్థాయిలో స్వామి అమ్మవార్ల అభిషేకాలు జరిగాయి. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా జరిగినట్లు అధికారులు అందించిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.పూజలు వేలల్లో జరుగగా అభిషేకాలు వందల్లో జరిగాయి. అయితే ఆలయంపై వస్తున్న విమర్శల దృష్ట్యా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపి ఉదయం నుంచి సాయంత్రం వరకు పర్యవేక్షించారు.స్వామి అమ్మవార్ల అభిషేకాలు 57 జరిగాయి. అలాగే సాయంత్రం నిర్వహించే మహాన్యసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 23 జరిగినట్లు వివరించారు.గోపూజలు 108,శనీశ్వరస్వామి అభిషేకాలు 13,రాహుకేతుదోష నివారణ పూజలు 3343లు జరిగాయి. అలాగే శీఘ్రదర్శనం,ప్రత్యేక ఎంట్రన్స్ టిక్కెట్లు 1373 ప్రసాదాలు పాతికవేలు అమ్ముడుపోయాయి.

**ముక్కుసూటిగా డెప్యూటీ ఇఓ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసి స్వామి అమ్మవార్ల దర్శనాలకు వస్తారు.కానీ దళారీలు ప్యాకేజీలు మాట్లాడుకొని సొమ్ములు వసూలు చేసుకొని తమ పలుకుబడితో విచ్చల విడిగా దర్శనాలు చేయిస్తూ శివయ్య ఆదాయాలకు గండి కొడుతున్నారు.అయితే ఆలయ ఆదాయాలను పరిరక్షించుటకు డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య కృషి చేస్తూ శెహ్‌భాష్ అనిపించుకుంటున్నారు. మంగళవారం ఆలయంలో రద్దీ విపరీతంగా ఉంది.వారం రోజులుగా ఆలయం మీద మీడియాలో వస్తున్న విమర్శలు, అరోపణలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య ఎఇఓ ధనపాల్ కఠినంగా వ్యవహారించారు.ఒకవేళ దళారులు పిలుచుకొని వచ్చినా పది మంది వస్తే కనీసం 5 టిక్కెట్లు అయినా కొనుగోలు చేయమని సూచిస్తూ కొనుగోలు చేయిస్తూ శివయ్య ఆదాయాలను పరిరక్షించటంలో తనవంతు కృషి చేస్తున్నారు.ఇక స్వామి గర్భగుడి వద్ద చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కట్టడి చేసారు. అంతరాలయ దర్శనం విఐపిలకు మాత్రమే అనుమతించారు.సాయంత్రం వరకు బాగానే జరిగింది.కానీ సాయంత్రం మళ్లీ దళారులు విజృంభించారు. తమ సత్తా చాటుకున్నారు.

## సుబ్రమణ్యస్వామికి అభిషేకాలతో ఆలయం కిటకిట



**శ్రీకాళహస్తి,సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లివిరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమా లతో తులతూగుతుంది.స్థానిక భక్తులేకాకుండా దూరప్రాంతాలనుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. ఓ వైపు సుబ్రమణ్యస్వామి ఆలయాలు మరోవైపు ధార్మిక కార్యక్రమాలతో వెల్లివిరిసింది.

**కొండలపై ప్రత్యేక పూజలు:**

పట్టణానికి ఓవైపు దుర్గంబాకొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వ రాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరు వీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూప రులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:**

శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలుమూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను,పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక్కడవెలసిన వినాయకుడు మహిమా న్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తులకొంగుబంగారంగావరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయంఅవుతుందనే నమ్మకం ఉంది.

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలు



## వైభవోపేతంగా చక్రధారుడి చక్రస్నానం

### వేడుకగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

### రూ. 28.73 కోట్లు హుండీ ఆదాయం

**తిరుమల, సెప్టెంబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన మంగళవారం ఉదయం చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ వారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అంతకుముందు తెల్లవారుజామున 3 నుండి 6 గంటల వరకు స్వామి వారికి పల్లకీ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6 నుంచి 9 గంటల నడుమ భూవరాహస్వామి ఆలయం ముఖ మండపంలో శ్రీదేవి, భూ దేవి సమేత శ్రీమలయప్పస్వామి వారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, చత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖునిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రములు, దివ్యప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను తిరుమల పెద్దజీయర్ స్వామి, తిరుమల చిన్నజీయర్ స్వామి వారి శిష్యబృందం పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. శ్రీ వారి ఆలయ ప్రధాన అర్చకులు అర్చకం రామకృష్ణ దీక్షితులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తొమ్మిది రోజుల ఉత్సవాలలో జరిగిన అన్ని సేవలూ సఫలమై - లోకం క్షేమంగా ఉండడానికి, భక్తులు సుఖ శాంతుల్తో ఉండడానికి - చక్రస్నానం నిర్వహించారు. ఉత్సవాలు ఒక యజ్ఞమే కనుక యజ్ఞాంతంలో అవభృథస్నానం చేస్తారు. యజ్ఞనిర్వహణంలో జరిగిన చిన్న చిన్న లోపాల వల్ల ఏర్పడే దుష్పరిణామాలు తొలగి, అన్నీ సంపూర్ణ ఫలాలు చేకూరడం కోసం చేసే దీక్షాంతస్నానం అవభృథం, ఈ ఉత్సవాలు చేసిన వారికి, చేయించినవారికి, ఇందుకు సహకరించి వారికీ, దర్శించిన వారికీ అందరికీ ఈ ఉత్సవయజ్ఞఫలం లభిస్తుంది. శ్రీ వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారికి 28.73 కోట్లు హుండి ఆదాయం వచ్చిన్నట్లు తెలిపారు. గత బ్రహ్మోత్సవాలు సందర్భంగా స్వామి వారికి లభించిన 22.38 కోట్లు కంటే ప్రస్తుతం 6.35 కోట్లు అదనంగా హుండి ఆదాయం భక్తులు సమర్పించారు.

**ధ్వజావరోహణం..**

చక్రస్నానం నాటి సాయంకాలం ధ్వజావరోహణం యథావిధిగా చేవారు. ఇంతటితో బ్రహ్మోత్సవయజ్ఞం మంగళాంతం అయ్యింది. ఎవరైతే బ్రహ్మోత్సవాలలో పాలుపంచుకొంటారో వారు సమస్త పాప విముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారు. విషమృత్యు నాశనం, రాజ్యపదవుల వంటి సకల ఐహిక శ్రేయస్సులు పొందుతారు. పరాంతకాలం వరకూ ఎటువంటి జనన, మరణ వికారములు లేకుండా సర్వలోకాలంలో యథేచ్ఛగా విహరిస్తూ బ్రహ్మానందాన్ని పొంది శాశ్వతమైన విష్ణులోకాన్ని చేరుకున్నారు. అనంతరం రాత్రి 7 నుండి 9 గంటల మధ్య బంగారు తిరుచ్చి ఉత్సవం జరిగింది. రాత్రి 8 నుండి 10 గంటల మధ్య ధ్వజావరోహణంతో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దంపతులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు, ఈవో ఎవి. ధర్మారెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్పి పరమేశ్వర్ రెడ్డి, సివిఎస్వో నరసింహ కిషోర్, పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ చిరుతను నిరంతరాయంగా కొనసాగిస్తున్న టిటిడి

**తిరుమల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా నడకదారిలో చిరుతలసంచారం కనిపించకపోవడంతో నడకదారి భక్తులుకు కొంత ఉరట లభించింది. టిటిడి ఇఓ ధర్మారెడ్డి ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. ఆపరేషన్ చిరుతలో భాగంగా ఆరు చిరుతలను బంధించారని, చిరుతల కదలికలను గుర్తించేందుకు నడకదారిలో 300 ట్రాప్ కెమరాలు ఏర్పాటుచేసారు. 19వ తేది నుంచి చిరుత, ఎలుగు బంట్ల సమాచారం కనిపించడం లేదు. నడకదారికి సమీపంలో సంచరిస్తున్న చిరుతలను అన్నింటిని ట్రాప్‌చేసినట్లు అటవిశాఖ అధికార్లు భావిస్తున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా నడకదారిలో ట్రాప్ కెమెరాలు ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఇఓ ధర్మారెడ్డి ఆదేశించారు. టిటిడి రెండు నడక దారిలో ఇనుపకంచే ఏర్పాటుకి వైల్డ్ లైప్ అనుమతులు కోరారు.

డెహ్రాడూన్‌కి చెందిన వైల్డ్ లైఫ్ సైంటిస్ట్ రమేష్ నేతృత్వంలో కేంద్ర వైల్డ్ లైఫ్‌ను కమిటీ ఏర్పాటుచేసారు. రేపటి నుంచి రెండు నడకదారిలో పరిశీలన జరపనున్న సైంటిస్ట్ రమేష్ నేతృత్వంలోని కమిటీసభ్యులు నడకదారిలో ఇనుపకంచె ఏర్పాటుకు వున్న సాధ్యాసాధ్యాలపై కమిటి నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు.

## కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధికి రూ.1021 కోట్లతో టెండర్లు

**రాజంపేట అర్బన్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** చెన్నై - బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌లో అంతర్భాగంలో భాగంగా కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధికి ఎట్టకేలకు తొలి అడుగు పడింది. దక్షిణ భారత దేశంలో ప్రధానంగా ఈ పారిశ్రామిక నడవఎంతో కీలకమైంది. కేంద్ర ప్రభుత్వం ఈ కారిడార్ అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తుంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ లిమిటెడ్ (ఎన్‌కెఐసిడిఎల్)ను ఏర్పాటు చేసింది. అందులో భాగంగా సంస్థ చీఫ్ ఇంజనీర్ కృష్ణపట్నం నోడ్ వద్ద మౌళిక సదుపాయాలు కల్పించేందుకు 1021.41 కోట్లవ్యయంతో ఇపిసి పద్ధతిలో మంగళవారం చీఫ్ ఇంజనీర్ నోటిఫికేషన్‌ను ప్రకటించారు. కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ కోసం డిపిఆర్ సిద్ధం చేయడంతో పాటు నిర్మాణం పనులు కూడా చేపడతారు. రోడ్లు, బ్యూటిఫికేషన్ వంతెనలు, డ్రైనేజి పనులు, అగ్నిమాపక వ్యవస్థ, రీసైకిల్ నీటిసరఫరా వ్యవస్థ, వరదనీటి కాలువలు, నివాసాలకు మురుగునీటి వ్యవస్థ, పారిశ్రామిక వ్యర్థాల సేకరణ, పంపింగ్ స్టేషన్‌లు, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, డ్రైనేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నాలుగేళ్ల వరకు పైన పేర్కొన్న అభివృద్ధి పనులన్నీ చేపట్టడంతో పాటు నిర్వహణకు కూడా పనులు దక్కించుకునే సంస్థనే నిర్వహించాల్సి ఉంటుంది. ఈ టెండర్లకు సంబంధించి అక్టోబరు 4న గుత్తేదారులతో ప్రీబిడ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 9న గుత్తేదారులు టెండరు దరఖాస్తులు దాఖలు చేసేందుకు చివరి గడువుగా పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టు టెండర్ నోటిఫికేషన్ వెలువడడంతో పారిశ్రామికవర్గాల్లో చర్చనీయాంశమైంది.

## రాష్ట్రంలో పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనుల కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి రాకపోకలు సాగించే పలు రైళ్లనురద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు రద్దు చేశారు. అలాగే విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్ రైలును అక్టోబర్ 02 వరకు, మచిలీపట్నం నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07067 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26, 28, 30 తేదీల్లోను, మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 27,29అక్టోబర్ 1వరకు గుంటూరు నుంచి డోన్ వెళ్లే నెంబర్ 17227 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు, కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 వరకు రద్దు చేశారు. గుటూరు-సికింద్రాబాద్-గుటూరుల మధ్య తిరిగే నెంబర్ 17253/54 డెమో ఎక్స్‌ప్రెస్ రైళ్లను అక్టోబర్ 1 వరకు, కాచిగూడ-నడికూడి-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్07791/92 ప్రత్యేక రైళ్లను, విజయవాడ-గుటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07464/65 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 01 వరకు రద్దు చేశారు. మెదక్-కాచిగూడ-మెదక్‌ల మధ్య తిరిగే నెంబర్ 07578/77 ప్రత్యేక రైళ్లను, అక్టోబర్ 02 వరకు రద్దుచేశారు. రేపల్లె- మార్కాపురం- రేపల్లె మధ్య తిరిగే నెంబర్ 07889/90 ప్రత్యేక రైళ్లను అక్టోబర్ 01 వరకు గుంటూరు-మార్కాపురం-గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

వార్త

తేలికగల పదార్థాలలో తృణమే తేలిక, దానికన్ననూ దూది తేలిక, దానికన్నా యాచకుడు తేలిక.

-చాణక్యుడు

# తెలుగుపై 'ఆచరణ' కావాలి!

భారతదేశంలో అమలులో ఉన్న చట్టాలను అందరికి సులభంగా అర్థమయ్యే రీతిలో భారతీయ భాషల్లోకి మార్చేందుకు ప్రభుత్వం త్రికరణశుద్ధిగా కృషి చేస్తున్నదని మొన్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ వెల్లడించారు. గత శనివారం ఢిల్లీలో బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ న్యాయవాదుల సదస్సును ఆయన ప్రారంభిస్తూ చట్టాలు, న్యాయప్రక్రియల్లో వాడే భాష న్యాయం అందించడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వపరంగా చట్టాలు రెండు విధాలుగా అందుబాటులో ఉండాలని తమ ఆలోచన అని, ఒకటి న్యాయవ్యవస్థలోని వారు సులభంగా ఉపయోగించుకునేలా ఉండాలి, మరొకటి సామాన్యులు సైతం అర్థంచేసుకునేలా రూపొందించాలని భావిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. వ్యవస్థ పుట్టుక, చట్టాల రూపకల్పన, సంక్లిష్టత నుంచి బయటకు రావాలని ప్రయత్నిస్తున్నాం కానీ దీనికి ఎంతో సమయం పడుతుందని, అయినా ప్రయత్నాలు కొనసాగిస్తూనే డేటా రక్షణ చట్టంతో ఈ ప్రక్రియ ప్రారంభించినట్లు ప్రధాని వెల్లడించారు. వలసకాలం నాటి భారతీయ శిక్షాస్మృతి, సాక్ష్యాధారాల చట్టాలను మారుస్తున్నట్లు ప్రకటించారు. వాటిస్థానంలో భారతీయ న్యాయం సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యాబిల్లులను ప్రవేశపెట్టినట్లు కూడా తెలిపారు. దేశవ్యాప్తంగా స్థానిక భాషల్లోకి ఈ చట్టాలను, న్యాయపరంగా జరుగుతున్న ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా ప్రాంతాలవారికి అర్థమయ్యే విధంగా రూపొందించాలనే డిమాండ్ ఎంతో కాలంగా ఉన్నా ఇన్నాళ్లకు అమలుకు శ్రీకారం చుడుతుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. మన దేశానికి సంబంధించి ఇంకా ఇంగ్లీషును వదలలేకపోతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికీ ఆప్రయత్నం జరగడం లేదనే చెప్పొచ్చు. అమ్మభాషలో ఉన్న ఆత్మీయత,ఆనందం మరెందులోనూ లభించదనేది తెలియని విషయం కాదు. రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్సీ,ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీషుతోసహా అనేక భాషల ప్రాభవాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది.మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమ, వాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకున్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కానీ మరొకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులోపడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగుభాషకు జరుగుతున్న ద్రోహం, అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచిస్తే ఆవేదన కలగక తప్పదు. ఇదంతా పరాయిప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారినమాట వాస్తవమే కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు,తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారున్నారు. అభివృద్ధివైపు పరుగులుపెట్టొద్దని చెప్పడం లేదు. అన్యభాషలను ద్వేషించమని అనడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లో మమ్మీ, డాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థలు దాదాపు మూతపడ్డాయనే చెప్పొచ్చు. ఇంగ్లీషు చదివించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు అప్పట్లో దేశంలోనే రెండోఅతిపెద్ద భాషగా గుర్తింపుపొందింది. తమిళ,కన్నడ, మళయాలం వంటి వాడుకల్లోఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలు ఏలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీకు, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. ఎన్నోదేశాలు తమతమ మాతృభాషల్లోనే విద్యాబోధన చేసుకుంటున్నాయి. ఆంగ్లభాషలోకి భావాలను అనువదించుకుంటూ తల్లిభాషను కాపాడుకుంటున్నాయి. జపాన్, సింగపూర్,కంబోడియా,వియత్నం, థాయిలాండ్, మలేషియా లాంటి ఎన్నో దేశాలు విద్యాబోధన పాఠశాల స్థాయిలో మాతృభాషలోనే జరుగుతున్నది. ఇక రష్యా, ఫ్రాన్స్, చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగురాష్ట్రాల్లో తెలుగులోతమ భావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం నామోషిగా భావించే రోజులు దాపురించాయి.తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అవి అమలుకు నోచుకోవడం లేదు. న్యాయస్థానాల్లో జరిగే వాదోపవాదనలు, తీర్పులు ఆంగ్లంలోనే ఉండడం వల్ల కక్షిదారులకు అవి అర్థంకాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేసులు వీగిపోతున్నాయి. ఇప్పటికైనా ఆలోచించాలి. కేంద్రపాలకులే కాదు రాష్ట్రాల పాలకులు కూడా మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి. సభలు, సమావేశాలు పెట్టి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే సరిపోదు. ఆ తెలుగుకు పుట్టినిల్లు అయిన రాష్ట్రాల్లో తెలుగు భాషకు ద్రోహం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది.

"అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

"యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డీగాల్

## ప్రజావాక్కు



### సీనియర్ సిటిజన్లకు ఊరట

ఏపి ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు మరింత సులభతరమైన ప్రయాణినికి వీలు కల్పించింది. ప్రస్తుతం 60ఏళ్ల దాటిన వారికి టిక్కెట్‌పై 25శాతం రాయితీ అందిస్తున్నారు. అందుకు ప్రయాణ సమయంలో ఆధార్‌కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడికార్డు వంటి గుర్తింపుకార్డును కండక్టర్‌కు చూపాల్సివచ్చేది. వృద్ధులు ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డును తమవెంట తీసుకువెళ్లడం మరిచిపోయేవారు. కండక్టర్ అడిగినప్పుడు గుర్తుకువచ్చేది. కార్డు లేకపోవడంతో పూర్తి ఛార్జీ చెల్లించాల్సివచ్చేది.దీంతో వారికి రాయితీలభించేదికాదు. ఇకపై ఈ గుర్తింపుకార్డును ఫోన్లోడిజిటల్ రూపంలో ఉన్నా రాయితీకి అనుమతించేలా ఆర్టీసీకి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. రిజర్వేషన్ చేసుకునే సందర్భంలోనూ ఈ నిబంధన వర్తిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### అడ్డాకూలీల భవన్ ఏర్పాటు చేయాలి

ఎటువంటి నిర్మాణంచేపట్టాలన్నా,మరమ్మతులు చేయాలన్నా, రోడ్డు వేయాలన్నా ఏ పనికైనా అడ్డాకూలీలు తప్పక అవసరం ఉంటారు. ఒక విధంగా చెప్పాలంటే మనదేశానికి వీరే అసలైన బలమైన పునాదులు. ఈ అడ్డ కూలీలు చౌరస్తాల వద్ద ప్రతి ఉదయంనుండి సాయంత్రం వరకు పనికోసం ఎదురు చూస్తూ ఉంటారు. ఎదురుగా వస్తున్న ప్రతి మనిషి తమ కోసమే వస్తున్నారని గంపెడు ఆశతోఎదురు వెళుతుంటారు. ఈ అడ్డాకూలీలకురోజుకు మగవారికి రూ.800ఆడవారికి రూ.700 చొప్పున కూలీ పైసలు ఇస్తారని తెలుస్తున్నది. ఆ రోజు పని దొరికితే వారి జీవితంలో ఆ రోజు గడిచినట్టే. అయితే వీరుప్రతిరోజూ ఏ కాలమైనా కాళ్లపై నిలుచోని రోజువారి పనికోసం గంటల తరబడి ఎదురుచూస్తుంటారు. అడ్డాకూలీలు గౌరవంగా తమ దైనందిన జీవనయానం కొనసాగించడానికి వసతులు ఏర్పాటు చేస్తూ ఒక భవనం ఏర్పాటు చేయాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### ప్రజల చేతుల్లో పార్టీల భవిష్యత్తు

ఎన్నికల సమయంసమీపిస్తుండటంతో రాజకీయపార్టీల్లో హడావిడి మొదలైంది.అన్ని ఎన్నికలుఒకేసారి జరిగేఅవకాశం ఉంది. కాబట్టి ఎవరికి వారు తమ తమ పార్టీల గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచి అధికారం అందుకోవాలని దృఢసంకల్పంతో అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఏపార్టీ అయితే అధికారంలోకి వస్తుందో ఆపార్టీ ప్రజలకు మంచి పాలనను అందించాలి. లేకుంటే తిరగబడతారు.

- రామరాజు, హైదరాబాద్

### మనుషులు మారాలి

మనుషులందరూ ఒకేలా ఉండరు.కొందరు ఎదుటివారికి ఉపకారం చేయాలని చూస్తారు.మరికొందరేమో అపకారం చేయడంలో ముందుంటారు. మంచి స్వభావం ఉన్నవారు ఇతరులను గౌరవిస్తారు. అహంకారపూరిత వ్యక్తులు ఎవ్వరినీ లక్ష్యపెట్టరు. ఒక మంచి పనిచేస్తే అది ప్రచారంలోకి రావడం కష్టం. వచ్చినా ఆదిఆలస్యంగా ప్రచారంలోకి వస్తుంది. అదే చెడు పని మాత్రం అతి శీఘ్రంగా అంతటా వ్యాపిస్తుంది.ఇది లోకస్వభావం. మనిషిలో ఎన్ని మంచి గుణాలున్నా అవి లెక్కలోకిరావు. ఒక్క చెడు గుణం ఉంటేచాలు. దాన్ని భూతద్దం పెట్టి చూస్తారు. అహంకారంతో తమ ఆధిక్యతను నిరూపించుకుంటారు. అందుకే ఎవరు ఏమనుకున్నా మనకంటే తక్కువస్థాయిలో ఉన్నవారిపట్ల కరుణ చూపి మంచి మనసుతో వారికి సహాయం చేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### నామినేషన్ ఫీజులు తగ్గించాలి

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు వార్డుమెంబర్, సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి, ఎంపిపి, జిల్లా పరిషత్ ఛైర్మన్, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు,రాజ్యసభ్యులు,రాష్ట్రంలో ముఖ్యమంత్రి పదవి, దేశంలో ప్రధాన మంత్రి పదవికి నూతన అభ్యర్థులు రానున్నారు. 2024వ సంవత్సరంలో ఎన్నికలు చాలా జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న నామినేషన్ ఫీజులను చాలా వరకు తగ్గించాలి. సామాన్య ప్రజలు ప్రజాస్వామికవాదులు పోటీ చేసే విధంగా దరఖాస్తు ఫీజులు ఉండాలి. జనరల్‌స్థానాలు, ఎస్సీ,ఎస్టీ, బిసి మహిళలు, వికలాంగులు అభ్యర్థులు పోటీ చేసే స్థానాలలో నామినేషన్ ఫీజులను తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### రిజర్వేషన్‌ను అమలు చేయాలి

ఎట్టకేలకు మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలపడం హర్షణీయం.దాదాపుగా పార్లమెంటులోని అన్ని పార్టీలు ఈ బిల్లును బలపరచడం మహిళా లోకం చారిత్రాత్మక విజయం అని అభివర్ణించకతప్పదు. ఆ తరువాత కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు దీనిని ఆమోదించాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఎంత త్వరగా పూర్తయితే అంత మంచిది. బిల్లు చట్టరూపం దాల్చితేలోక్‌సభతోపాటు రాష్ట్రాలశాసనసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు దాఖలుపడతాయి.ఇది ఒక్కరోజులో చోటుచేసుకున్న పరిణామం ఏమీకాదు. దశాబ్దాల తరబడి మహిళాలోకం చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పోరాడుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మహిళా బిల్లు సరే! మరి ఒబిసి బిల్లు ఎక్కడ?

*దేశ జనాభాలో ఒబిసిలు యాభైరెండు శాతానికిపైగా ఉన్నారు.కులవృత్తులు ఆధారంగా ఈఒబిసిలు జీవనం సాగిస్తుంటారు.అభివృద్ధి చెందిన సాంకేతికతను ఆసరాచేసుకుని కార్పొరేట్‌శక్తులు ప్రవేశించడంతో ఒబిసిల కులవృత్తులు అత్యధికభాగం కుదేలయిపోయాయి. తద్వారా ఒబిసిల జీవనప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయి.ఒబిసిలకు విద్య,ఉద్యోగాలలో మూడుదశాబ్దాల క్రితం 1992లో ఇరవైఏడుశాతం రిజర్వేషన్లు కల్పించారు. నాటినుంచి నేటివరకు ఒబిసిల జనాభా దేశవ్యాప్తంగా రెండురెట్లు పెరిగింది. అయినా విద్య,ఉద్యోగాలలో ఒబిసి రిజర్వేషన్లు కేంద్రం పెంచకపోవడం ఆశ్చర్యకరం.*

**కైలసాని శివప్రసాద్**

మహిళలు దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే నారీశక్తి వందన్ బిల్లు పార్లమెంటు ఉభయసభలలో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించబడింది.ఈ పరిణామం వెనుక భారతీయ జనతాపార్టీ అగ్రనాయకత్వం చొరవ,కృషి అధికంగా ఉన్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఈ మహిళా బిల్లులో ఎస్సీ,ఎస్టీలకు ముప్పై మూడు శాతం కోటా కల్పించారు. అదే సమయంలో మహిళా బిల్లులో ఒబిసిల గురించి విస్మరించడం జరిగింది. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి దేశంలోని ఒబిసిలు తమకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు, ఒబిసిల జనాభా లెక్కించడం, చట్టసభలలో జనాభా దామాషా ప్రకారం ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం, విద్య, ఉద్యోగ, పంచాయతీ రాజ్‌సంస్థ ఆధ్వర్యంలోని స్థానిక సంస్థలలో బిసిలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం పెంచడం, ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలలో, ఇండియన్ సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో, జడ్జీల నియామకాలలో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి అనేక విజ్ఞప్తులు చేశారు. వాటిలోఒక్క దానిపై కూడా నరేంద్రమోడీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. అదేవిధంగా ప్రస్తుత నారీశక్తి వందన్ బిల్లులో కూడా ఒబిసిలకు స్థానం కల్పించకపోవడంతో భారతీయ జనతాపార్టీ వ్యవహారశైలిపై రెండు తెలుగు రాష్ట్రాలతో పాటూ దేశవ్యాప్తంగా ఉన్న ఒబిసిలు రగిలిపోతున్నారు. దేశ జనాభాలో పురుషులతోపాటు సమానంగా మహిళలు యాభైశాతం ఉన్నారు. అదేవిధంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు కూడా దూసుకుపోతున్నారని కచ్చితంగా చెప్పవచ్చు. అయినా దేశానికి స్వాతంత్ర్యం లభించి డెబ్బైఆరు సంవత్సరాలు గడిచినా మహిళల్లో అత్యధిక భాగం ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా నిరాధరణకు గురి అవుతూ సమాజంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విధంగా నిరాధరణకు గురవుతున్న మహిళలకు రాజ్యాధికారంలో వాటా కల్పించినప్పుడు మాత్రమే మహిళలు పురుషులతోసమానంగా సమాజంలో మనుగడ సాగించే అవకాశం ఉంటుందని ప్రముఖ సామాజికవేత్తలు, మేధావులు, రాజకీయ నాయకులు అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లు పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం పొందబడింది. ఇది నిజంగా శుభపరిణామం. ఈ బిల్లును ప్రతి ఒక్కరూ ఆహ్వానించవలసిందే. అదే విధంగా దేశ జనాభాలో ఒబిసిలు యాభై రెండు శాతానికిపైగా ఉన్నారు. కులవృత్తులు ఆధారంగా ఈ ఒబిసిలు జీవనం సాగిస్తుంటారు. అభివృద్ధి చెందిన సాంకేతికతను ఆసరా చేసుకుని కార్పొరేట్‌శక్తులు ప్రవేశించడంతో ఒబిసిల కులవృత్తులు అత్యధికభాగం కుదేలయిపోయాయి. తద్వారా ఒబిసిల జీవన ప్రమాణాలు నానాటికి దిగజారిపోతున్నాయి. ఒబిసిలకు విద్య, ఉద్యోగాలలో మూడు దశాబ్దాల క్రితం 1992లో ఇరవైఏడు శాతం రిజర్వేషన్లు కల్పించారు. నాటి నుంచి నేటివరకు ఒబిసిల జనాభా దేశవ్యాప్తంగా రెండు రెట్లు పెరిగింది. అయినా విద్య, ఉద్యోగాలలో ఒబిసి రిజర్వేషన్లు కేంద్రం పెంచకపోవడం ఆశ్చర్యకరం. గత కొద్ది కాలంగా విద్య, ఉద్యోగాలలో జనాభా దామాషా ప్రకారం ఒబిసి రిజర్వేషన్లు పెంచమని అధికార పార్టీలకు ఒబిసి సంఘాలు పలుమార్లు విజ్ఞప్తి చేసినా అధికారంలో ఉన్న కేంద్రప్రభుత్వపెద్దలు ఈ విషయంలో నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బిసిల సంక్షేమం కొరకు స్థానిక రాష్ట్రాలు నామమాత్రంగానే నిధులు కేటాయిస్తున్నాయి. యాభైరెండు శాతం పైగా జనాభా ఉన్న ఒబిసిలు ఇప్పటివరకు కేవలం పద్నాలుగు శాతం మాత్రమే రాజకీయంగా అవకాశాలు పొందారు. రాజ్యాధికారంలో వాటా లభించినప్పుడే సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బలపడడంతోపాటూ అణగారిన తమ బతుకులు బాగుపడతాయని ఒబిసిలు అందరూ భావిస్తుండడం గమనార్హం.




అందుకు అనుగుణంగా ఒబిసిలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల సాధన కొరకు గత నాలుగు దశాబ్దాలుగా అన్ని రకాల ఒబిసి సంఘాలు నిర్విరామ పోరాటాలు చేస్తూనే ఉన్నాయి. అయినా కేంద్రంలోని పెద్దలు ఒబిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే విషయంలో నామమాత్రంగా కూడా స్పందించిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. ఒబిసిల జనగణన చేయడంలో కూడా కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. ప్రస్తుత నారీశక్తి వందన్‌మహిళా బిల్లులో ఒబిసి మహిళలకు కోటా కల్పించమని అధికార, ప్రతిపక్షం, తటస్థంగా ఉన్నపార్టీలలో అత్యధిక భాగం పార్టీలు పార్లమెంటు ఉభయ సభల్లో స్పష్టం చేశాయి. ఈ విషయంపై కేంద్రప్రభుత్వం గుంభనంగా వ్యవహరిస్తూ తన అభిప్రాయాన్ని ఇంతవరకూ బహిర్గతం చేయకపోవడం చర్చనీయాంశం. అదే సమయంలో ఇదే కేంద్రప్రభుత్వం అగ్రవర్ణాల వారిలో పది శాతం లేని ఆర్థికంగా వెనుకబడినవారికి విద్య, ఉద్యోగాలలో పదిశాతం రిజర్వేషన్లు కల్పించింది.ఒబిసిల సమస్యల పరిష్కారంలో కేంద్రప్రభుత్వం ఎందుకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో మేధావులకు సైతం అంతుచిక్కడం లేదు. కేంద్రప్రభుత్వ పెద్దలలోని అత్యధికభాగం సభ్యులలో అగ్రవర్ణ భావజాలం ఉవ్వెత్తున ఎగిసిపడుతుండడంతోనే తమ సమస్యల పట్ల ప్రభుత్వ పెద్దలు నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్నట్లు దేశవ్యాప్తంగా ఉన్న ఒబిసిలు భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లులో ఒబిసిలకు కోటా కల్పించకపోయినట్లయితే అన్నివర్గాల ప్రజలు అదేవిధంగా భావించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. చట్టసభల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తున్నట్లు? ఒబిసిలంటే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు భయమా?చులకనా? లేక తమకుగడ్డం గీసేవాళ్లు,బట్టలు ఉతికేవాళ్లు, కల్లు తెచ్చేవాళ్లు, బట్టలు నేసేవాళ్లు ఇంటికి ఇటుకలు మోసే వాళ్లు భవిష్యత్తులో దొరకరని భావిస్తున్నారా?లేక వీళ్లుచట్టసభల్లో కూర్చోవడం ఇష్టంలేకనా?ఒబిసిలు చట్టసభల్లో రిజర్వేషన్లు అడిగేది రాజ్యాలు ఏలేందుకుకాదు,తమ బతుకులు బాగు చేసుకునేందుకు మాత్రమే అనేవిషయాన్ని కేంద్రప్రభుత్వ పెద్దలతోపాటు చట్టసభల్లో ఒబిసి రిజర్వేషన్లు వ్యతిరేకించే ప్రతిఒక్కరూ గ్రహించాలి. మహిళాబిల్లు ఆమోదించి ఒబిసిబిల్లును విస్మరిస్తే బిజెపి,ఒబిసి రిజర్వేషన్లు వ్యతిరేకించే ప్రతిరాజకీయ పార్టీరాబోయే ఎన్నికల్లో ఒబిసిల ఆగ్రహానికి గురిఅవుతాయని కచ్చితంగా చెప్పవచ్చు. ●

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి!

**వాసిలి సురేష్**

రెండువేల నాలుగుసంవత్సరంలో కేంద్రంలో, రాష్ట్రంలో పాత పింఛను విధానం స్థానంలో ప్రవేశపెట్టబడిన సిపిఎస్ విధానం ఉద్యోగుల పెన్షన్‌హక్కుని హరించివేసే ప్రమాదకర పథకమని నేడుసర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సిపిఎస్ అమలులోకి వచ్చినప్పటి నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తంచేస్తూ ఉద్యోగులు అసంతృప్తిని తెలియచేస్తున్నారు. అనేక రాష్ట్రాల్లోసిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలుచేస్తున్నారు. కానీ రాష్ట్రంలో గత ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లో సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానం అమలుచేస్తామన్న రాష్ట్రప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అనే మరో కొత్తవిధానం ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్ని కొనసాగించాలని మరోప్రత్యామ్నాయ మార్గాలు ఏవైనా ఒప్పుకునే ప్రసక్తే లేదని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిరసన కార్యక్రమాలు, కలెక్టరేట్లవద్ద ధర్నా కార్యక్రమాల కార్యాచరణ ప్రకటించాయి.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షన్ విషయంలో మరొక మారు పునరాలోచన చేయాలి.ఉద్యోగ ఉపాధ్యాయుల భవిష్యత్తు కోసం వారి జీవితాలను మెరుగుపరిచే జీవితభద్రతనిచ్చే పాతపెన్షన్ పథకంఅమలు పరచాలి. పాతపెన్షన్ విధానంవల్ల కలిగేలాభాలు ఏమిటంటే ప్రభుత్వంతో జీవితాంతం సంబంధంఉంటుంది. అంటే సంవత్సరానికి రెండు డిఏలు,ఐదేళ్లకు ఒకసారి పీఆర్సీతో పెన్షన్ పెంపు సౌలభ్యం ఉంటుంది.పదవీవిరమణ తరువాత కూడా హెల్త్‌కార్డులు వర్తిస్తాయి. ఉద్యోగులు పెన్షన్ కోసం నిర్వహణ ఛార్జీలు చెల్లించనక్కర్లేదు. పెన్షన్ కొరకు ఉద్యోగి ప్రతినెలా చందా చెల్లించనవసరం లేదు. పదవీ విరమణ తరువాత ఉద్యోగి మరణించినా కూడా వారి కుటుంబానికి ప్రభుత్వం తోడుగా ఉంటుంది. జీవితాంతం పెన్షన్ సౌకర్యం కమ్యూటేషన్ సౌలభ్యం ఉంది. గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉంటుంది. ఫ్యామిలీ పెన్షన్ కొరకు ఉద్యోగి ఒక్కరూపాయి చెల్లించనవసరం లేదు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం విధానం వల్ల కలిగే నష్టాలు ఏమిటంటే పదవీ విరమణ తరువాత ఉద్యోగికి, ప్రభుత్వానికి సంబంధం ఉండదు.పదవీ విరమణ తరువాత డిఏలు, పీఆర్సీ వర్తించవు. ఉద్యోగి ప్రతినెలా బేసిక్ పే, డిఏపై పదిశాతం అమౌంట్ చెల్లించాలి. పి.ఎఫ్.ఆర్.డి.ఏకు ఉద్యోగి, ప్రతి సంవత్సరం నిర్వహణ ఛార్జీలు చెల్లించాలి. పదవీ విరమణ తరువాత హెల్త్‌కార్డులు వర్తించవు. షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్. అది కూడా 70 సంవత్సరాల వరకే. పదవీ విరమణ తరువాత తీసుకునే అరవై శాతం అమౌంట్‌కు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.మిగిలిన నలభై శాతం అమౌంట్‌తో అన్యూటీ ప్లాన్‌లు కొనవలసి ఉంటుంది. పెన్షన్‌కు ఎటువంటి గ్యారంటీ లేదు. పదవీ విరమణ తరువాత ఉద్యోగి మరణిస్తేవారి కుటుంబానికి దిక్కులేదు. ఫ్యామిలీ పెన్షన్ వర్తించదు.ఉద్యోగం చేస్తూ మరణించిన సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి మాత్రమే ఫ్యామిలీ పెన్షన్‌వర్తిస్తుంది.అయితే అప్పటివరకు సిపిఎస్ ఉద్యోగి కాంట్రిబ్యూషన్ మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయాలి. పదవీ విరమణ తరువాత కూడా ప్రభుత్వ పథకాలకు అనర్హులు. గ్రాట్యుటీ వర్తిస్తుంది.గ్యారంటీ పెన్షన్ స్కీమ్ విధానం వల్ల కలిగే నష్టాలు ఏమిటంటే పెన్షన్ కొరకు పది శాతం చందా తప్పకుండా చెల్లించాలి.పెన్షన్ అంటే ఉద్యోగికి రిటైర్మెంట్ తరువాత ప్రభుత్వం చెల్లించే భరణంలేదా జీవనభృతి.ఉద్యోగి నుండి చందా తీసుకుంటే దానిని పెన్షన్ అనిఎలా పిలుస్తారు? రిటైర్మెంట్ తరువాత యాభైశాతం పెన్షన్ కావాలంటే ఉద్యోగి తనప్రాన్ అకౌంట్‌లో అప్పటివరకు దాచుకున్న మొత్తం డబ్బును ప్రభుత్వానికి ఇచ్చేయాలి. సిపిఎస్ ఉద్యోగి డబ్బును మొత్తం ప్రభుత్వం తీసుకుని నెలసరివాయిదాలు చెల్లించినట్లు నెలనెలా అకౌంట్‌లోవేస్తారు. పూర్తియాభైశాతం పెన్షన్‌కావాలంటే 33 సంవత్సరాల సర్వీసు పూర్తిచేసి ఉండాలి. యాభైశాతం పెన్షన్ కావాలంటే పాక్షిక ఉపసంహరణ చేసి ఉండకూడదు. డిఏలు వర్తిస్తాయి. పీఆర్సీ వర్తించదు.మినిమం పెన్షన్ పదివేలరూపాయలుగా ఉంటుంది.ఫ్యామిలీ పెన్షన్ వర్తిస్తుంది.అయితే ఉద్యోగి ప్రాన్ అకౌంట్‌లోని మొత్తం డబ్బును ప్రభుత్వానికి ఇచ్చేయాలి. రిటైర్మెంట్ తరువాత హెల్త్‌కార్డుల అమలు గురించి క్లారిటీ లేదు. అడిషనల్ క్వాంటంఆఫ్ పెన్షన్‌వర్తించదు. పదవీవిరమణ తరువాత సిపిఎస్ ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి ఫ్యామిలీ పెన్షన్ వర్తింపు గురించి క్లారిటీలేదు.సిపిఎస్ జిపిఎస్ వద్దు. 1980 పెన్షన్ రూల్స్‌ప్రకారం ఉన్న పాతపెన్షన్ మాత్రమే ఇవ్వాలి. ●




# జి-20 విజయంతో పెరిగిన భారత్ కీర్తి!



వుప్పల నరసింహం
సీనియర్‌జర్నలిస్టు

ప్రతిష్టాత్మక జి-20 శిఖరాగ్ర సదస్సు అత్యంత వైభవంగా గతవారం సంపన్నమైంది.అధ్యక్ష స్థానంలోని భారత్ తనను తాను ఎంతో గొప్పగా ఆవిష్కరించుకుంది. కూటమి చరిత్రలో కనివినీ ఎరుగని రీతిలో శిఖరాయమానంగా సదస్సు నిర్వహించి సభ్యదేశాల మన్ననలు పొంది, మనసులు గెలుచుకుంది. కేవలం బాహ్య అలంకరణ, సౌందర్యమే గాక, భారత తాత్వికత, దార్శనికత అడుగడుగునా ఆహుతులను అబ్బురపరిచింది. విశ్వశ్రేయస్సు విశ్వకల్యాణమే శ్వాసగా భావించే భారతీయ ఆత్మను ఎంతో శక్తిమంతంగా భారత్ ప్రదర్శించింది. ఇక అన్నిదేశాల ఏకాభిప్రాయ సాధనతో రూపొందించిన 'ఢిల్లీ డిక్లరేషన్'నూ అది ప్రతిఫలించడం మహాద్భుతం. ఒకే భూమి, ఒకే కుటుంబ, ఒకే భవిష్యత్,వెరసి వసుధైక కుటుంబమ్ అన్న మానవీయ పరిమళం సదస్సు ప్రాంగణమంతా గుబాళించింది. ఇదేకదా భారతీయత అంటే, ఇదే కదాగాయపడిన దేశాలకు విశ్వసనీయత ఓదార్పు మలాం రాయడమంటే.భూగోళపు ఉత్తర, దక్షిణ ప్రాంత దేశాలమధ్య అంతరాలు అంతరించి సమస్త మానవాళి వికాసనమే కీలకమని అందరి గుండెలకు హత్తుకునేలా భారత్ వివరించి చెప్పిన వైనం. విశ్వకళ్యాణానికి బీజం వేసినట్టయింది. ఇది యుద్ధాల శకం కాదు. అణుయుద్ధాల కాలం అసలే కాదన్న భారత్ మాట ప్రపంచానికి శిరోధార్యం కావడం భారత తాత్వికత సాధించిన తాజా ఘన విజయం. ప్రకృతి ప్రకోపాలు, ఆర్థిక సంక్షోభాలు, విశ్వాసలేమితో ఏర్పడే ఉద్రిక్తతలు, ఇలాగే కొనసాగితే అంతిమంగా మిగిలేదేమిటి? అని ఆత్మపరిశీలన చేసుకుని సరైన నిర్ణయం తీసుకునేందుకు ప్రధాని మోడీ ప్రదర్శించిన చాణక్యం,నైపుణ్యం, దౌత్యబలం ఎంతో గొప్పఫలితాల్ని ఇచ్చింది.ప్రపంచంలోని అధిక జనాభా, 85శాతం జిడిపి గల ఈ కూటమికి జవసత్వాలు అందించడమేకాక, దిశానిర్దేశం చేస్తూ అరుదైన ఉత్ప్రేరక మంత్రంలా 'డిక్లరేషన్' రూపొందించడం అత్యంత కఠినమైన కసరత్తు అయినప్పటికీ దిగ్విజయంగా పూర్తిచేసి భారత విద్వత్‌ను, విశిష్ట,విశేష మేధస్సును ప్రపంచానికి చాటి చెప్పినట్టయింది. తాజాగా ఆఫ్రికా దేశాల యూనియన్ (ఏయూ)కు శాశ్వత సభ్యత్వం అందరి ఆమోదంతో కల్పించడంతో భారత్ దౌత్యనైపుణ్యం అంకితభావం మరింతగా ద్యోతకమైంది. ఆఫ్రికాలోని పేదదేశాలకు అన్ని విధాలా అండగా నిలవాల్సిన ఆవశ్యకతను గుర్తించి అటుగా బలమైన అడుగులు వేయడం భారత తాత్వికతకు మరో గొప్ప నిదర్శనమే చెప్పాలి. ఆర్థిక అంతరాలు, వెనుకబాటుతనం, వివక్ష, వెలివేత 21వ శతాబ్దపు ప్రజాస్వామ్యయుగంలో ఏమాత్రం అభిలషణీయం కాదని మొత్తం ప్రపంచంపై దానిప్రభావం నకారాత్మకంగా పడుతుందని చాటిచెప్పి దాఖలాలు చూపి ఆయా దేశాలను ఆర్థికంగా, సాంకేతిక పరిజ్ఞానంతో ఆదుకోవడానికి అనుసంధానం చేయడానికి భారత్ అందరిని ఒప్పించింది. నిజమైన స్వాతంత్ర్యం తమకు ఇప్పుడే లభించినట్లుగా 'ఏయూ'లోని పలు దేశాలు సంతోషంగా సంబరాలు చేసుకోవడమంటే ఇది భారత్ సాధించిన ఘన విజయంగా భారతీయతలోని చెదిరిపోని చెరిగిపోని మానవీయ లక్షణమని భావించాలి. అగ్రరాజ్యం అమెరికాసైతం భారత ప్రతిపాదనలకు, దృక్పథానికి ఎక్కడా అడ్డంకులు సృష్టించకుండా సహకరించడమంటే భారత్ విలక్షణ శక్తి, సంపన్నతే అందుకు కారణమన్నా అతిశయోక్తి అవదు.రుణవితరణ, ఆర్థిక సంస్థ పునర్వ్యస్థీకరణ సంస్కరణలకు సైతం అమెరికాతోసహా అన్నిదేశాలు అంగీకరించడం గమనార్హం. దీనివల్ల పేదదేశాలకు ఎంతో మేలుకలుగుతుంది. వాటి ఆర్థిక వికాసానికి బాటలు పడతాయి. సమ్మిళిత వృద్ధి జరుగుతుంది. అంతిమంగా మానవ వికాసం కొత్తఉషస్సులా తేజోవంతమవుతుంది. కూటమి లక్ష్యం ఇదేకదా. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పాలం విమానాశ్రయం నుంచి నేరుగా ప్రధాని మోడీ అధికార నివాసానికి చేరుకుని అక్కడ ద్వైపాక్షిక చర్చలు జరిపి జి-20 సదస్సు చక్రం కదలికకు అంకురార్పణ చేయడం, అనంతరం అప్రతిహతంగా ప్రపంచం అబ్బురపడేలా, విరోధులు సైతం ఊపిరి బిగపట్టి వీక్షించేలా భారతమంటపం కళకళలాడింది. తళుకులీనింది. తాండవమాడే అంతెత్తు నటరాజమూర్తిని దాటుకుని, పచ్చికబయళ్లు, ఫౌంటేన్లు, భారతీయ సంగీత ఝరిని ఆస్వాదిస్తూ లోపలికి అడుగిడి మయసభను చూస్తున్నామా? అన్న విస్మయంతో అతిధులు ఉత్తేజితులయ్యారంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. మంటపం అంటేనే శుభసూచకం, భారతీయ సంస్కృతికి పర్యాయపదంగా ధ్వనించే శోభస్కర మాట. దాన్ని మరింత శోభాయమానం చేసేలా ఐదువేల ఏళ్ల భారతీయ, ప్రజాస్వామ్య, సంప్రదాయ సాంస్కృతిక, కుడ్యచిత్రాలు, వర్ణచిత్రాలు, ఆధునిక కృత్రిమ మేధ(ఏఐ) మాధ్యమంలో చరిత్రను,సమాచారాన్ని పొందుపరిచి ప్రజాస్వామ్యానికి భారత్ తల్లిలాంటిదని సభ్యదేశాలకు చూపడంతో, భారతీయ ఆత్మఎంత విశిష్టమైనదో, ఇక్కడి నీరు, గాలి ఎంత పవిత్రమో చాటిచెప్పడంతో ప్రతినిధుల జ్ఞానచక్షువులు విప్పారాయన్నా పొరపాటవదు. కోణార్క్ సూర్యదేవాలయానికి చెందినరథచక్రం బ్యాక్‌డ్రాప్‌గా (నేపథ్యంలో) ప్రధాని ఆహుతులకు స్వాగతం పలికి ఆ శిల్పకళ విశిష్టతను, చారిత్రక వైభవాన్ని వివరించడం,అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అతిథుల కిచ్చిన విందు సందర్భంలో వేల ఏళ్లనాటి నలంద విశ్వవిద్యాలయం ఆనవాళ్ల బ్యానర్‌ను బ్యాక్ డ్రాప్‌గా ఏర్పాటు చేయడం, జ్ఞానానికి, పరిశోధనలకు, భారత్ క్రీస్తు పూర్వం నుంచే పెద్దపీట వేసి ప్రపంచాన్ని ఆకర్షించిన అంశాన్ని ప్రధాని అందరికి దగ్గరుండి క్లుప్తంగా వివరించడం,ఇక రెండవరోజు రాజ్‌ఘాట్‌లో జాతిపితకు ప్రపంచప్రముఖ నాయకులు పుష్పాంజలి ఘటించే సందర్భంగా సబర్మతీ ఆశ్రమం బ్యానర్‌ను బ్యాక్‌డ్రాప్‌గా ఏర్పాటు చేయడం, దానిగూర్చి వివరించడంతో సంపూర్ణత సమకూరినట్టయింది. వైవిధ్యభరిత అనుభూతిని అతిథులు పొందారు.ఇక బ్రిటన్ ప్రధాని రిషిసునాక్ ఢిల్లీలోని అక్షరధామ్ మందిరాన్ని సందర్శించి సాష్టాంగ ప్రణామం చేయడం భారతీయ సంస్కృతికి,సంప్రదాయానికి ఆయనిచ్చే విలువ,గౌరవం మరోసారి రుజువైంది. సదస్సు సందర్భంగా ఇది హైలైట్‌గా నిలిచింది. అలాగే జపాన్ ప్రధాని సతీమణి కంచిపట్టుచీరకట్టి భర్తతో పాటు వేదికపైకి రావడం అందరిని అబ్బురపరిచిన మరో అంశం. భారతీయత పట్ల అనురక్తి, ఆసక్తిని ఆమె అలా వ్యక్తపరిచారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి ఉన్నతాధికారి గీతాగోపీనాథ్ కూడా చీరకట్టుతో మన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో కనిపించారు. 'భారతీయత' అతిథులను కమ్మేసిందంటే ఏమాత్రం పొరపాటు అవదు. సదస్సుల్లో కీలక పరిణామం భారత్ మిడిల్‌ఈస్ట్ (అరబ్బు దేశాలు) మీదుగా యూరప్-ఇజ్రాయిల్‌కు రైలు సముద్ర మార్గం కారిడార్ ఏర్పాటుకు అంగీకారం కుదరడం. దీంతో అనేక పేద దేశాలు వాణిజ్యపరంగా ఇతరత్రా లబ్ధిపొందడమే గాక ప్రధాన స్రవంతిలో చేరిన భావన వారిలో కలుగుతుంది. ఇలాంటిదే చైనాకు చెందిన 'బిల్ట్‌రోడ్డు' ప్రాజెక్టునుంచి ఇటలీ వైదొలుగుతున్నట్టు, ఈ సందర్భంగా ప్రకటించడంతో ఆ ప్రాజెక్టుపూర్తిగా అయోమయంలో పడినట్లు పరిశీలకుల భానవ.భారత ప్రతిపాదిత ప్రాజెక్టు పెద్దఎత్తున స్వాగతం పలుకుతున్నారు. ఏదిఏమైనా ఇంతటి చారిత్రాత్మక అపురూప సదస్సునిర్వహణ, కత్తులు దూసుకునే వారిని కలహాలతో కాలంగడిపే వారిని ఏకాభిప్రాయానికి తీసుకొచ్చి విజయవంతంగా డిక్లరేషన్ రూపొందించడం వెనుక మన విదేశాంగ మంత్రుల అవిశ్రాంత శ్రమ దాగిఉంది. ప్రధాని వారందరికి వేదికపై నుంచే ధన్యవాదాలు పలికి వారిలో నూతనోత్సాహం నింపారు. ఏ ప్రమాణంతో చూసినా, ఏ కొలమానంతో కొలిచినా ఇదో మిలినీయం మిరాకిల్ అని చెప్పకతప్పదు. దీనివెనుక 'భారతీయ ఆత్మ' దాగి ఉందని జగత్ అంతటికీ భారత కీర్తి వ్యాపించిందని మరువరాదు. ●

# విద్యార్థుల దారుణ హత్యతో వేడెక్కిన మణిపూర్: పెల్లుబికిన నిరసనలు



**ఇంఫాల్, సెప్టెంబరు 26:** ఇప్పుడిప్పుడే ఆంక్షల చట్రం నుండి బయటపడుతోన్న మణిపూర్‌లో తాజాగా వెలుగులోకి వచ్చిన విద్యార్థుల హత్య దృశ్యాలు సంచలనంగా మారాయి. దాంతో ఒక్కసారిగా నిరసనలు పెల్లుబికాయి. రాజధాని నగరం ఇంఫాల్‌లో వందలాది మంది విద్యార్థులు వీధుల్లోకి వచ్చి ఆ దారుణాన్ని నిరసించారు. జాతుల మధ్య వైరంతో అట్టుడికిపోతున్న ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో అల్లర్ల సమయంలో చోటుచేసుకున్న ఈ దారుణం ఇంటర్నెట్‌పై ఆంక్షలు ఎత్తివేయడంతో వెలుగులోకి వచ్చింది. మృతులు మైతేయ్ వర్గానికి చెందిన 17 యేళ్ల అమ్మాయి, 20 యేళ్ల అబ్బాయిగా గుర్తించారు. వారిని సాయుధులు కిడ్నాప్ చేసి, హత్య చేసినట్లుగా తెలుస్తోంది. పొదల మధ్యలో విద్యార్థుల మృతదేహాలను పడేసిన మరో ఫొటో కూడా వైరల్ అయింది. దీంతో ఈ ఘటన మరోసారి దుమారం రేపింది. ఇది తోటి విద్యార్థుల ఆగ్రహానికి దారితీసింది. దాంతో వందలాది మంది విద్యార్థులు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ నివాసంవైపు దూసుకెళ్లేందుకు యత్నించగా భద్రతా సిబ్బంది వారిని చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ షెల్స్, స్మోక్ బాంబ్స్‌ను వాడాల్సి వచ్చింది. పోలీసులు లాఠీ చార్జి చేయడంతో 30 మంది గాయపడ్డారని, వారిలో ఎక్కువ మంది బాలికలే ఉన్నారని మీడియా కథనాలు పేర్కొన్నాయి. గాయపడినవారిని వెంటనే ఆసుపత్రులకు తరలించారు. జులై 6వ తేదీన ఆంక్షలు సడలించడంతో అమ్మాయి నీట్ కోచింగ్ నిమిత్తం ఇంటి నుంచి బయటకు వెళ్లింది. పరిస్థితులు సద్దుమణిగాయని భావించిన ఆమె తర్వాత తన స్నేహితుడితో బైక్‌పై లాంగ్ డ్రైవ్‌కు వెళ్లింది. ఇక అప్పటి నుంచి వారి జాడలేకుండా పోయింది. వారు ఇంఫాల్‌కు సమీపంలోని నంబోల్‌వైపు వెళ్లినట్లు సిసిటివి కెమెరాల్లో రికార్డ్ అయిందని పోలీసులు అప్పట్లో వెల్లడించారు. ఈ క్రమంలోనే సాయుధులు వారిని కిడ్నాప్ చేసి హత్య చేసి ఉండవచ్చని భావిస్తున్నారు.

# బెంగళూరు బంద్, వెయ్యిమందికి పైగా అరెస్టు



**బెంగళూరు, సెప్టెంబరు 26:** కావేరీ నీటిని తమిళనాడుకు విడుదల చేయరాదంటూ కన్నడనాట ఆందోళనలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. తమిళనాడుకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలన్న కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఆదేశాలపై రైతు సంఘాలు భగ్గుమంటున్నాయి. మంగళవారం బెంగుళూరు బంద్‌కు పిలుపునిచ్చిన రైతు సంఘాలు శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు సిద్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో బెంగళూరులోని విధాన సౌధ నుంచి రాజ్‌భవన్ వైపు నిరసనకారులు ప్రదర్శన చేపట్టగా నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్న కారణంగా దాదాపు 1000 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక జలసంరక్షణ సమితి సారథ్యంలో రైతు సంఘాలు, కన్నడ అనుకూల సంఘాలు చేపట్టిన ఈ బంద్‌కు బిజెపి, జెడిఎస్ మద్దతు ప్రకటించాయి. ఈ బంద్ నేపథ్యంలో కన్నడ అనుకూల సంస్థలు ఫ్రీడమ్ పార్కు, రాజ్‌భవన్, టౌన్‌హాల్ వద్ద నిరసనలు చేపట్టాలని రైతు, పలు కన్నడ సంఘాలు భావించగా పోలీసులు మాత్రం ఫ్రీడమ్ పార్కులో మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా కాటన్‌పేట బద్ద భారీగా పోలీసులను మోహరించారు. అత్యవసర సర్వీసులు మినహా మిగతా దుకాణాలన్నింటినీ మూసివేశారు. మరోవైపు నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తూ బెంగళూరు అర్బన్ జిల్లా డిప్యూటీ కమిషనర్ కెఎ దయానంద్ ఆదేశాలు ఇచ్చారు. అయితే క్యాబ్ సర్వీసులు ఈ రోజు యథాతథంగా నగరంలో నడుస్తాయని, ఓలా, ఉబర్ డ్రైవర్లు, ఓనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు తన్వీర్ పాషా ఇప్పటికే స్పష్టం చేశారు. నగరంలో హోటళ్లు, రెస్టారెంట్లు తెరిచే ఉన్నప్పటికీ బెంగళూరు హోటళ్ల సంఘం తమ బాధ్యతగా ఈ బంద్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపింది. శుక్రవారం నాటి రాష్ట్రవ్యాప్త బంద్ నేపథ్యంలో హోటళ్లు మూతపడే అవకాశం ఉంది. ఆటో డ్రైవర్లు సైతం నేటి బెంగళూరు బంద్‌కు మద్దతు తెలిపినట్లు సమాచారం, అటు, వాల్‌మార్ట్, గూగుల్, ఐబిఎం, యాక్సెంచర్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు బెంగళూరులోని తమ ఉద్యోగులు ఈ రోజు ఇంటి నుంచే పనిచేయాలని సూచించాయి. కర్ణాటక, తమిళనాడు మధ్య కావేరీ జలాల కోసం జగడం బ్రిటిష్ కాలం నుంచే కొనసాగుతోంది.

# అరుణాచల్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే: అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** అరుణాచల్‌ప్రదేశ్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమేనని కేంద్ర క్రీడలశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పష్టం చేశారు. దీనిపై వెనక్కితగ్గే ప్రసక్తేలేదని ఆయన అన్నారు. హాంగ్‌జౌ వేదికగా జరుగుతున్న 19వ ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లిన అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన ముగ్గురు అథ్లెట్లకు చైనా వీసా నిరాకరించడంపై ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒలింపిక్ చార్టర్ ప్రకారం ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇస్తున్న దేశం అందులో పాల్గొనే అథ్లెట్లకు ఖచ్చితంగా వీసా మంజూరు చేయాలన్నారు. కానీ, ప్రస్తుతం ఆసియా క్రీడలకు ఆతిథ్యమిస్తున్న చైనా ఉద్దేశపూర్వకంగానే ఆ ముగ్గురు అథ్లెట్లకు వీసా, అక్రిడిటేషన్ నిరాకరించిందని విమర్శించారు. అరుణాచల్‌ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ అని పిలుస్తున్న డ్రాగన్, ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు వెళ్లిన ముగ్గురు అరుణాచల్ అథ్లెట్లకు వీసాలు నిరాకరించడంపై విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఉద్దేశపూర్వకంగానే చైనా ఈ చర్యలకు దిగిందని అధికారికంగా ఫిర్యాదు చేసింది. భారత్ అథ్లెట్లపై వివక్ష చూపడం సరికాదన్న అనురాగ్ ఠాకూర్ తన చైనా పర్యటనను కూడా రద్దు చేసుకున్నారు.

# అయోధ్య రామమందిరం డిసెంబర్‌లో పూర్తి, జనవరిలో ప్రారంభోత్సవం

### రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా

**లక్నో, సెప్టెంబరు 26:** అయోధ్యలో భవ్య రామ మందిరం నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మూడంతస్తుల ఈ ఆలయం గ్రౌండ్ ఫ్లోర్ డిసెంబర్ చివరి కల్లా పూర్తవుతుందని రామాలయ నిర్మాణ కమిటీ చైర్‌పర్సన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 22న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం ఉండవచ్చని అన్నారు. జనవరి 20 నుంచి 24 మధ్య ఏరోజైనా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొంటారని, ఖచ్చితమైన తేదీని ప్రధానమంత్రి కార్యాలయం ఇంకా తెలియజేయలేదని చెప్పారు. ఆలయ నిర్మాణ పనులపై మిశ్రా మాట్లాడుతూ, ఆలయ శిఖరానికి సంబంధించిన డిజైన్ వర్క్ జరుగుతోందని, ఏటా శ్రీరామనవమి రోజున



గర్భాలంయలోని దేవతావిగ్రహాలపై సూర్యకిరణాలు ప్రసరించేలా దీన్ని డిజైన్ చేస్తున్నారని చెప్పారు. బెంగళూరులో శిఖర నిర్మాణం జరుగుతోందని, సైంటిస్ట్‌ల పర్యవేక్షణలో డిజైన్‌వర్క్ జరుగుతోందన్నారు. ఇందుకోసం రూర్కీలోని సెంట్రల్ బిల్డింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పుణెలోని మరో ఇన్‌స్టిట్యూట్ కలిసి కంప్యూటరైజ్డ్ ప్రోగ్రాం రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. కాగా, అయోధ్యరామాలయం రామ్‌లల్లా విగ్రహాన్ని గర్భగుడిలో ప్రాణప్రతిష్ఠ చేసే కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీని శ్రీరామ్ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు లాంఛనంగా ఆహ్వానించనుంది. జనవరి 14వతేదీ మకరసంక్రాంతి తర్వాత రామ్‌లల్లా ప్రాణప్రతిష్ఠ ప్రక్రియ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనుంది.

పదిరోజుల పాటు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు ఉంటాయి. ప్రాణప్రతిష్ఠ అనంతరం జనవరి 24 నుంచి భక్తులకు దర్శనానికి అనుమతించే వీలుంది. కాగా, ప్రాణప్రతిష్ఠకు ఎందర్ని ఆహ్వానించనున్నారని అడిగినప్పుడు సాధువులు, సంతులు, రామాలయ ఉద్యమంతో ముడిపడిన వ్యక్తులతో సహా 10,000 మందితో ప్రాథమిక జాబితా సిద్ధం చేస్తున్నామని మిశ్రా తెలిపారు.

# బకాయిల వివాదం, 50 లక్షల లెటర్లతో తృణమూల్ సిద్ధం!

**కోల్‌కతా, సెప్టెంబరు 26:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల విడుదల విషయంలో పశ్చిమబెంగాల్, కేంద్రప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను విడుదల చేయాలని పశ్చిమబెంగాల్ పోరాడుతుంది అని తృణమూల్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించడంతోపాటు మరుసటి రోజు నగరంలో



డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో తృణమూల్ కాంగ్రెస్ భారీ నిరసనకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే 50 లక్షల లెటర్లను కేంద్ర మంత్రికి పంపించనున్నట్లు తెలిపింది. ఉపాధిహామీ పథకం కింద పని చేస్తున్నప్పటికీ బకాయిలు మాత్రం విడుదల చేయడంలేదు. అందుకే కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిశ్చయించాం. ఇప్పటివరకు 50 లక్షల లేఖలను సేకరించాం. ప్రధాని మోడీ కార్యాలయంతోపాటు కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు వీటిని పంపిస్తాం. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తోన్న అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఉపాధి హామీ పథకంతోపాటు గ్రామీణ్ ఆవాస్ యోజనకు సంబంధించి రాష్ట్రానికి రావాల్సిన రూ.50వేల కోట్లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలుపుదల చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దీంతో దేశ రాజధానిలో నిరసనలకు సిద్ధమైంది. ఇందుకు అనుమతికోసం ప్రయత్నించినప్పటికీ ఇప్పటివరకు రాలేదని సమాచారం. ఈ క్రమంలోనే కేంద్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు లేఖలను పంపిస్తామని తృణమూల్ కాంగ్రెస్ వెల్లడించింది.

# ఆధారాలు లేకుండా ట్రూడో ఆరోపణలా?: భారత్‌కు మద్దతుగా శ్రీలంక

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కెనడాతో వివాదం విషయంలో భారత్‌కు పొరుగుదేశమైన శ్రీలంక నుంచి మద్దతు లభించింది. ఆ దేశ విదేశాంగ శాఖ మంత్రి అలీ సబ్రీ తాజాగా ఓ ఆంగ్ల వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జస్టిన్ ట్రూడో ఎటువంటి ఆధారాలు ఇవ్వకుండా దారుణమైన ఆరోపణలు చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. కొందరు ఉగ్రవాదులకు కెనడా సురక్షితమైన అడ్డాగా మారింది. ఎటువంటి ఆధారాలు లేకుండానే కెనడా ప్రధాని దారుణమైన ఆరోపణలతో ముందుకొచ్చినట్లు అనిపిస్తోంది. ఇలాంటి ఆరోపణలనే శ్రీలంకపై కూడా వేశారు. మా దేశంలో ఎటువంటి హత్యాకాండ జరగలేదని అందరికీ తెలుసు. బలహీనమైన ఆరోపణలతో ట్రూడో ముందుకు రావడాన్ని చూసి నేనేమీ ఆశ్చర్యపోలేదు. నాజీలతో కలిసి పనిచేసిన వారికి ట్రూడో స్వాగతం పలకడం నిన్న చూశాను. అందుకనే ఆయన చర్యలు ప్రశ్నార్థకం అని వ్యాఖ్యానించారు. చైనా పరిశోధన నౌక షియాన్ 6 అక్టోబర్‌లో శ్రీలంకకు రానుంది. ఈ నేపథ్యంలో భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై శ్రీలంక మంత్రి అలీ సబ్రీ మాట్లాడుతూ తాము అనుమతులు ఇవ్వడానికి ఓ విధానం ఉందని పేర్కొన్నారు. తాము భారత్ సహా మిత్రదేశాలను సంప్రదిస్తామన్నారు. గతంలో కూడా ఇటువంటి చర్చ చాలాకాలం జరిగింది. మేము ఒక ఎస్‌వోపి తో ముందుకు వచ్చాం. దీనిని తయారు చేసే సమయంలో మేము మిత్రులను సంప్రదించాము. వీటిల్లో భారత్ కూడా ఉంది. ఈ నేపథ్యంలో చైనా నౌక మా నిబంధనలు పాటిస్తే ఎటువంటి సమస్య లేదు. పాటించకపోతే మాత్రం మాకు అభ్యంతరాలున్నాయి. నాకు తెలిసినంతవరకు షియాన్ 6కు అనుమతులు ఇవ్వలేదు. చర్చలు జరుగుతున్నాయి. భారత్ ఆందోళనలు వాస్తవమైనవి. మాకు అవి చాలా ముఖ్యం. మా ప్రదేశాన్ని శాంతియుతంగా ఉంచాలని మేము ఎప్పుడూ చెబుతుంటాం అని పేర్కొన్నారు. విదేశీ నౌకలు, విమానాలు శ్రీలంక పరిధిలో ప్రయాణించే సమయంలో ఎస్‌వోపిని పాటించాల్సిందేనన్నారు. చైనాకు చెందిన పరిశోధన నౌక షియాన్6 అక్టోబర్‌లో శ్రీలంక తీరంలో లంగరేయనుంది. ఇక్కడ ఆ నౌక పలు పరిశోధనలు నిర్వహించనుంది. మరోవైపు అమెరికా అండర్ సెక్రటరీ విక్టోరియా నూలాండ్ ఇటీవల శ్రీలంక విదేశాంగ శాఖ మంత్రితో భేటీ అయిన సమయంలో ఈ నౌక విషయంలో ఆందోళన వ్యక్తం చేశారు.



# కేసు విచారణకు 40 యేళ్లు, 75 యేళ్ల దోషికి సుప్రీంకోర్టు బెయిల్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** మేనకోడలిపై హత్యాచారం కేసు విచారణలో 40 యేళ్ల తీవ్ర జాప్యాన్ని దృష్టిలో ఉంచుకుని పశ్చిమబెంగాల్‌కు చెందిన 75 యేళ్ల దోషికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఆయన అప్పీలుకు ప్రాధాన్యత ఇవ్వాల్సిదిగా కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. దోషికి విధించిన శిక్షను రద్దు చేసేందుకు నిరాకరిస్తూ మే 2023లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ అభయ్ ఎస్ ఓకా. జస్టిస్ పంకజ్ మిత్తల్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది. విచారణ పూర్తి చేసేందుకు ఇంత జాప్యం ఎందుకని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హత్యాచార ఘటన 1983లో జరిగితే 40ఏళ్ల తర్వాత కస్టడీకి



తీసుకోవడంపై ఆశ్చర్యం వ్యక్తంచేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సునీల్ ఫెర్నాండెజ్ వాదనలు వినిపించారు. ఈ కేసును హైకోర్టుకు బదిలీ చేయాలని కోర్టుకు విన్నవించారు. కేసు నమోదైన నాటి నుంచి అతడు బెయిల్‌పైనే ఉన్నాడని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా అతడిని మళ్లీ బెయిల్‌పై విడుదల చేయాలన్న ఆలోచనని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. 1983, 1988 మధ్య కాలంలో ఈ కేసుపై పూర్తి స్థాయిలో విచారణ జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే అప్పీలుదారు తన వద్ద ఇతర ఆధారాలున్నాయంటూ కోర్టును ఆశ్రయించారని, బాధితురాలు సూసైడ్ లేఖ రాసిందంటూ కొత్త వాదనను తెరమీదకు తెచ్చారని అన్నారు. అయితే ఎఫ్ఐఆర్‌లో సూసైడ్ నోట్ ప్రస్తావన లేకపోవడంతో ఆ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత 1988 నుంచి 2018 వరకు దీనిపై విచారణ జరగలేదని వివరించారు. దీనిపై జస్టిస్ అభయ్ ఓకా స్పందిస్తూ స్టే కోసం దరఖాస్తు చేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. బెయిల్‌పొందేందుకు ఖచ్చితంగా ఇంతకాలంపాటు జైలుశిక్ష అనుభవించాలని నియమం ఏమీలేదని పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వ న్యాయవాది రెండు వారాల గడువు కోరగా ధర్మాసనం తిరస్కరించింది. సంబంధిత అంశాలన్నీ ఇప్పటికే ట్రయల్ కోర్టు రికార్డుల్లో ఉన్నాయంటూ పిటిషనర్‌కు బెయిల్ మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన విచారణను వేగవంతం చేయాలని హైకోర్టును ఆదేశించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-40

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 40 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,565కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,078మంది కోలుకోగా 456 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,031కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణం గా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,480కి చేరగా,80,22,747మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,286కి చేరింది. అందులో 68,35,226మంది కోలుకున్నారు. 72,042 మంది మరణించారు.

# గత 30 రోజుల్లో 85 మంది ప్రపంచ నేతలను కలిశా: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** గత 30 రోజుల్లో భారత దౌత్యం సరికొత్త శిఖరాగ్రాలను అందుకుందని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ వ్యవధిలో తాను 85 మంది ప్రపంచ నేతలను కలిసినట్లు చెప్పారు. జి20 సదస్సులో భాగంగా తీసుకున్న కొన్ని నిర్ణయాలు 21వ శతాబ్దపు ప్రపంచ దిశను మార్చే శక్తి కలిగి ఉన్నాయని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లోని విద్యార్థులను, వివిధ వృత్తుల్లోని యువ నిపుణులను అనుసంధానం చేసేందుకు ఢిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన జి20 యూనివర్సిటీ కనెక్ట్ తుది వేడుకను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. అంతర్జాతీయంగా భిన్న పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఇన్ని దేశాలను ఒకే వేదికపైకి తీసుకురావడం చిన్న విషయం కాదు అని ఇటీవల జి20 సదస్సును గుర్తుచేస్తూ ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. దేశ అభివృద్ధి ప్రయాణం కొనసాగాలంటే స్పష్టమైన, స్థిరమైన పాలన అవసరమని స్పష్టం చేశారు. చంద్రయాన్ 3 విజయాన్ని ప్రస్తావిస్తూ ఆగస్టు 23 జాతీయ అంతరిక్ష దినోత్సవంగా దేశ చరిత్రలో నిలిచిపోయిందన్నారు. గత 30 రోజుల్లో భారత దౌత్యం కొత్త శిఖరాలకు చేరుకుందని తెలిపారు. జి20 సదస్సు ఢిల్లీ




కేంద్రీకృత కార్యక్రమమే అయినప్పటికీ భారత్ దీన్ని దేశవ్యాప్త ఉద్యమంగా మలిచినట్లు చెప్పారు. భారత్ చొరవతో బ్రిక్స్ కూటమిలో కొత్తగా ఆరు దేశాలు చేరినట్లు ప్రధాన మోడీ తెలిపారు. ఢిల్లీ డిక్లరేషన్‌పై ఏకాభిప్రాయం ప్రపంచ హెడ్‌లైన్‌లలో నిలిచిందన్నారు. గత నెల రోజుల్లో పేదలు, ఎస్సీలు, ఎస్టీలు, ఒబిసిలు, మధ్యతరగతి వర్గాల సాధికారత కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. పిఎం విశ్వకర్మ యోజన, రోజ్‌గార్ మేళా, కొత్త పార్లమెంట్ భవనంలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం వంటివి ప్రస్తావించారు. ఆశావాదం, అవకాశాలు, స్వేచ్ఛగా అభిప్రాయాలు వ్యక్తపరచగలిగే చోటే యువత రాణిస్తుంది. గొప్పగా ఆలోచించండి ఇదే యువతకు నా సందేశం అని ప్రధాని మోడీ అన్నారు.

# అణ్వాయుధాలే ప్రయోగిస్తే అంతం చేస్తాం!

### కిమ్‌కు దక్షిణ కొరియా హెచ్చరిక

**సియోల్, సెప్టెంబరు26:** వరుస క్షిపణి ప్రయోగాలు, కవ్వింపు చర్యలతో ఉత్తర కొరియా నుంచి ముప్పు ఎదుర్కొంటున్న వేళ దక్షిణ కొరియా సేనలు సియోల్ వీధుల్లో కదం తొక్కాయి. 75వ సాయుధ బలగాల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన సైనిక కవాతులో భాగంగా పెద్దఎత్తున ఆయుధ సంపత్తిని ప్రదర్శించాయి. ఈ స్థాయి ప్రదర్శన పదేళ్లలో ఇదే మొదటిసారి. ఉత్తర కొరియా ఆగడాలను కట్టడి చేసేందుకు పటిష్టమైన సైన్యాన్ని నిర్మిస్తామని దేశ అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ ఈ సందర్భంగా ప్రతినబూనారు. ఉత్తర కొరియా అణ్వాయుధాలే ప్రయోగిస్తే అమెరికాతో కలిసి కిమ్ పాలనను అంతం చేస్తామని హెచ్చరించారు. యుద్ధ ట్యాంకులు, ఫిరంగి వ్యవస్థలు, డ్రోన్లు, ఉత్తరకొరియాలోని ఏ మూలకైనా చేరుకోగల శక్తిమంతమైన బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధ వ్యవస్థలను దక్షిణ కొరియా ప్రదర్శించింది. వేలాది మంది సైనికులు రైఫిళ్లు, జెండాలతో పరేడ్‌లో పాల్గొన్నారు. 300 మంది అమెరికన్ సైనికులు ఇందులో భాగమయ్యారు. 2013 తర్వాత ఇదే అతిపెద్ద మిలిటరీ పరేడ్ అని స్థానిక అధికారులు పేర్కొన్నారు. శత్రువులో భయాన్ని పుట్టించే బలమైన మిలిటరీని నిర్మించేందుకు కృషి చేస్తానని దేశాధ్యక్షుడు యోల్ ఈ సందర్భంగా చెప్పారు. ఉత్తరకొరియా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే వెంటనే ప్రతికారం తీర్చుకుంటామన్నారు. ఒకవేళ అణ్వాయుధాలే ఉపయోగిస్తే దక్షిణ కొరియా, అమెరికా కూటమి ప్రతిస్పందనతో కిమ్ పాలన అంతం అవుతుందని పేర్కొన్నారు. గతేడాది అధికారం చేపట్టిన యూన్ సుక్ యోల్ దక్షిణ కొరియా సైనిక సామర్థ్యాన్ని పెంచడానికి కృషి చేస్తున్నారు. ఉత్తరకొరియాను ఎదుర్కొనేందుకు, దాని అణ్వాయుధ ఆశయాలను నిలువరించేందుకుగాను అమెరికాతో కలిసి సైనిక కసరత్తులను విస్తరిస్తున్నారు. మరోవైపు ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఇటీవల రష్యాలో పర్యటించడం అమెరికా సహా దాని మిత్రదేశాలను ఆందోళనకు గురిచేసింది. రష్యాకు ఉత్తర కొరియా నుంచి ఆయుధాల సరఫరా, ప్రతిఫలంగా కిమ్ క్షిపణి కార్యక్రమాలకు మాస్కో సాయం అందేలా ఒప్పందాలు జరుగుతాయేమోనని అనుమానం వ్యక్తం చేశాయి. అయితే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘిస్తూ ఇటువంటి ఒప్పందాలు చేసుకుంటే ఊరుకోమని యూన్ సుక్ యోల్ ఇప్పటికే స్పష్టం చేశారు.





# వై ఎన్ కళాశాల ఏడుకొండలకు ఈసీ సభ్యత్వం అరుదైన సత్కారం ఐదుగురిలో ఒకరు

ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం వై.యన్. కళాశాల నాన్-టీచింగ్ విభాగం లో గత 42 సంవత్సరాలు గా పనిచేయుచున్న కళాశాల సూపరిండేంట్ తోట ఏడుకొండలు " ఆల్ ఇండియా కాలేజీ మరియు యూనివర్సిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్" లో ఎక్యుకుటివ్ కమిటీ మెంబెర్ గా 5 సంవత్సరాల కాలపరిమితికి నియమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎ.పి.ఎ.సి.ఎన్.టి.ఎస్. అసోసియేషన్ నుండి ఐదుగురిని ఈ ఫెడరేషన్ కు నియమించడం జరిగింది అని ఎం. జహీర్ ఆహ్మెద్ద్ తెలియచేసారు. ఏడుకొండలు వై ఎన్ కళాశాలలో విశేష సేవలు అందిస్తూ అందరిలో మంచి పేరు పొందారు స్నేహపాత్రుడు కావడంతో ఆయనకు లభించిన పదవ పట్ల పలువురు అభినందనలు తెలిపారు శ్రీ వై.యన్. కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ డా" చినమిల్లి సత్యనారాయణ రావు, కోశాదికారి పోలిశెట్టి శ్రీ రఘురామారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.పి.వి. అప్పారావు, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీ చింతపల్లి కనకారావు, శ్రీ బెజవాడ వెంకట రత్నం, పి. జి. కోర్స్ డైరెక్టర్ డా. ఎన్. చింతారావు, యం.బి.ఎ. హెడ్ డా. ఆర్. పార్ధసారధి, ఎచ్.ఆర్.డి డైరెక్టర్ డా. సియచ్. శ్రీనివాస్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శ్రీ తోట ఏడుకొండలుకు అబినందనలు తెలిపారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# నేడు నర్సాపురంలో జగనన్నకు చెబుదాం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష



నరసాపురం: సెప్టెంబరు 26, ప్రభాతవార్త : ఈనెల 27 వ తేదీనహొనరసాపురం అర్బన్ & మండలంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరుహొపి.ప్రశాంతిహొ మంగళవారంహొఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి వారంలో బుధవారం, శుక్రవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగాహొ నరసాపురం అర్బన్ & మండల ప్రజల కోసం ఈనెల 27 వ తేదీన బుధవారం నరసాపురం పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నరసాపురం పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 10:00 గంటల నుంచి జగనన్నకు చెబుదాం, స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నరసాపురం అర్బన్ & మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆ ప్రకటనలో తెలిపారు.

# గణేశ నవరాత్రుల ఉత్సవ అన్నదానం

ప్రభాతవార్త నరసాపురం రూరల్ : స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏరియాలో దస్తావేజు లేఖరులు స్టాంప్ వెండరూలు ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాల పందిట్లో మంగళవారం అన్న సమారాధన జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సబ్ రిజిస్టర్ వీరవల్లి సురేష్ పాల్గొని స్వామి వారికి పూజలు జరిపారు. అనంతరం అన్న సమారాధన శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు రామచంద్ర రావు ప్రధాన కార్యదర్శి టీ వి రమణ సీనియర్ అసిస్టెంట్ రమణ పలువురు రైటర్స్ స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచం జగనన్న ఆరోగ్య సురక్ష: కర్రి భాస్కరరావు

తాడేపల్లిగూడెం,సెప్టెంబర్26,ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యానికి రక్షణ కల్పిస్తూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తాడేపల్లిగూడెం మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్, వన్ టౌన్ వార్డు సచివాలయాల కన్వీనర్, సి.జి.ఎఫ్.కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు అన్నారు. ప్రజలకు ఆరోగ్య పరంగా ఇదొక రక్షణ కవచం వంటిదని పేర్కొన్నారు. స్థానిక 10,12 వార్డులలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. వార్డు వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయం ఉద్యోగులు ఇందులో పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం ప్రజల ఆరోగ్యం మీద ఆయనకు ఉన్న ప్రత్యేక శ్రద్ధకు నిదర్శనమన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనేది లక్ష్యమన్నారు. సెప్టెంబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు రెండు నెలల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ముందుగా 15 రోజులు పాటు వాలంటీర్లు, గృహ సారథులు తమ పరిధిలోని ఇంటింటికీ వచ్చి ప్రతీ కుటుంబంలోని అందరి ఆరోగ్యం గురించి సమాచారం సేకరిస్తారన్నారు. 16వ రోజున శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ఏడు రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సేవలు, మందులు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. షుగర్, బి.పి., వంటి దీర్ఘకాలిక వ్యాదులతో బాధపడుతూ మందులు వాడేవారికి ఇకనుంచి ప్రభుత్వమే ప్రతీ నెలా వారికి అవసరమైన



మందులను ఉచితంగా అందిస్తుందన్నారు. తాడేపల్లిగూడెంలో స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ ప్రభుత్వపరంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా పట్టణంలో నాలుగు అర్బన్ హెల్త్ సెంటర్లతో పాటు ఒక బేబి సెంటర్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ద్వారా సేవలందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కర్రి భాస్కరరావు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ఎం.ఎల్.ఓ. మారిశెట్టి రమణ ఆధ్వర్యం వహించారు. వార్డు ఇన్‌ఛార్జులు చామన సూర్యచంద్రరావు, అడ్డాల నరసింహరావు, ఆరిమిల్లి రవి, గృహ సారథులు కలవలపల్లి మల్లికార్జునరావు, టి.ఆంజనేయులు, అచ్యుత శ్రీనివాసరావు తదితరులు పాల్గన్నారు.

# పారిజాతగిరిలో శ్రీవారి కళ్యాణం



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలోని పారిజాతగిరి ఆలయంలో స్వామివారి జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడంతో శ్రీదేవీ, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి కళ్యాణాన్ని మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. వెంకటేశ్వరరావు - వెంకటపద్మావతి కుటుంబ సభ్యులు కళ్యాణంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు నల్లూరి రవికుమారాచార్యులు వారికి వేదాశీస్సులు అందజేసి, స్వామివారి ప్రసాదాలతో సన్మానించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# పిడుగు పడి ఇద్దరు మహిళలు మృతి..



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 26....ఏలూరు జిల్లా లింగపాలెం మండలంలో పాచ్చ్య నగరం గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు కూలి పనులకు వెళ్ళి వస్తుండగా గ్రామ శివారులో వర్షం పడుతుంది అని టేకు చెట్టు కింద ఆగగ,ఒక్కసారిగా చెట్టు పై పిడుగు పడటంతో ఇద్దరు మహిళలు సొంగ మనీషా(19), దేవమాత( 50) లు చింతలపూడి ప్రభుత్వాసుపత్రి తీసుకొచ్చే లోపు మృతి చెందారు.సొంగ జ్యోత్స్న (17) చికిత్స పొందుతూ ఉంది... వర్షాలు,ఉరుములు పడుతున్నప్పుడు చెట్ల కింద ఉండ రాదు.ఎది ఏమైనా పొట్ట కూటి కోసం కూలి పనులకు వెళ్లిన మహిళలు పిడుగు పాటు కు మృత్యు వాత పడటం పై గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు.



# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి : కమీషనర్ వెంకటకృష్ణ


ప్రభాతవార్త-ఏలూరు : పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలని ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ అన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంపై నగరపాలక సిబ్బంది, విద్యార్థులతో నిర్వహించిన అవగాహన ర్యాలీని స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం నుండి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ అపరిశుభ్రత కారణంగా రోగాలు వ్యాప్తి చెందుతాయని, ప్రతీ వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించినప్పుడే రోగాలు దరిచేరవన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిస్థితుల పై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు



నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ లలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మాలతి, డిఈ, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డ్ పర్యావరణ కార్యదర్శులు, నగరపాలక సంస్థ సిబ్బంది, యువతీ, యువకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యాన్ ఢీ కొనడంతో మహిళ మృతి

కొయ్యలగూడెం ప్రభాతవార్త:26: ఐచర్ వ్యాన్ ను వెనక నుండి కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఒక మహిళ అక్కడే మృతి చెందిన సంఘటన కొయ్యలగూడెం మండలంలో మంగళవారం చోటు చేసుకుంది..... ఎస్సై జి జె. విష్ణువర్ధన్ కథనం ప్రకారం కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెంగ్రామ శివారు పవర్ గ్రేడ్ నేషనల్ హైవేపై ఆగి ఉన్న ఐస ర్ వ్యాన్ నుకారు వెనక నుంచి ఢీ కొట్టింది. తూర్పుగోదావరి జిల్లా దొండపూడి గ్రామానికి చెందిన బల్లే నాగ లక్ష్మి శివకుమారి (28)మృతి చెందిందని భర్త వెంకట రమణకు తలపై బలమైన గాయాలు అయ్యాయని అన్నారు. ప్రమాద%శీ% జరగడానికి కారణం ఐచర్ వ్యాన్ డ్రైవర్ రోడ్డుపై ఆపి ఎటువంటి సిగ్నల్స్ కానీ ప్రమాద హెచ్చరికలు లేకపోవడం వల్లే జరిగిందని. బల్లె వెంకటరమణ భార్యతో కలిసి కారులో గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి గుడికి వెళ్లి తిరిగి వస్తుండగా కారు వెనకనుంచి ఢీకొట్టింది. చికిత్స నిమిత్తం వెంకటరమణ జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కి పంపించమన్నారు. ఫిర్యాదుదారుడైన బ ల్లె నాగలక్ష్మి కుమారి అన్నయ్య మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు



# పామాయిల్ తోటలలో విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన : ఎస్ఇ సాల్మన్ రాజు

ప్రభాతవార్త-ఏలూరు : పామాయిల్ తోటల యజమానులు మరియు రైతు కూలీలతో పామాయిల్ తోటలలో విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యల కొరకు విద్యుత్ భద్రత అవగాహన సదస్సులను 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు మంగళవారం తెలిపారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్, విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు ఏలూరు సర్కిల్ పరిధిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలలో అన్ని మండలాలలో గల సెక్షన్ ఆఫీసులలో ఉద్యానవన శాఖ మరియు ఏపిఇపిడిసియల్ సంయుక్త ఆధ్వర్యంలో పామాయిల్ తోటల యజమానులు మరియు రైతు కూలీలతో పామాయిల్ తోటలలో విద్యుత్ ప్రమాదాల నివారణ చర్యల కొరకు విద్యుత్ భద్రత అవగాహన సదస్సులను సోమవారం నుంచి 3 రోజుల పాటు నిర్వహిస్తున్నామన్నారు. పామాయిల్ చెట్ల యొక్క ఆకులు మరియు గెలలను కోయుటకు అల్యూమినియం పైపులను ఎట్టి పరిస్థితులలోను వాడరాదన్నారు. అల్యూమినియం పైపులకు బదులుగా ప్లాస్టిక్ పైపులు లేదా విద్యుత్ వాహక నిరోదక పైపులను వాడవలసినదిగా ఆయన కోరారు. పామాయిల్ తోటలలో విద్యుత్తు లైన్లు ఉంటే తగిన లైన్ క్లియరెన్సులను సంబంధిత లైన్ మెన్ దగ్గర తీసుకుని, లైనుకు విద్యుత్తు సరఫరా ఆపిన తర్వాత సదరు లైన్ మెన్ పర్యవేక్షణలో మాత్రమే పామాయిల్ ఆకులను కానీ గెలలను గాని కోయాలన్నారు. పామాయిల్ తోటలలో ఎక్కడైనా విద్యుత్ లైన్లు ఎత్తు తక్కువగా ఉన్నచో వెంటనే సంబంధిత విద్యుత్తు అధికారికి తెలియజేయాలన్నారు. ఏదైనా విద్యుత్ అంతరాయము లేదా సమస్య తలెత్తినచో టోల్ ఫ్రీ నంబరు 1912కు ఫోన్ చేసి విద్యుత్ సమస్యలు తెలియ పరచవచ్చున్నారు. పైన తెలిపిన సలహాలు మరియు సూచనలను విద్యుత్ వినియోగదారులు అందరూ పాటించి విద్యుత్ ప్రమాదములు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించి విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఆయన కోరారు.

# కడియద్ద సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నాయకులు

తాడేపల్లిగూడెం,సెప్టెంబర్26,ప్రభాతవార్త : తాడేపల్లిగూడెం రూరల్ మండలం కడియద్ద గ్రామ సర్పంచ్ యాతం కోటేశ్వరి బూరయ్యల కుటుంబాన్ని వైకాపా నేతలు పరామర్శించారు. ఇటీవల యాతం బూరయ్య తండ్రి యాతం వెంకన్న మరణించారు. బూరయ్య సతీమణి కోటేశ్వరి కడియద్ద గ్రామ సర్పంచ్ గా ఉన్నారు. బూరయ్య వైకాపా నాయకులుగా ఉన్నారు. బూరయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆయన తండ్రి వెంకన్న చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. వెంకన్న ఆత్మకు శంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల మాజీ జడ్పటీసీ, గ్రామ సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్, ప్రస్తుత జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, నవాబుపాలెం సొసైటీ ఛైర్మన్ జద్దు హరిబాబు, గ్రామ వైకాపా నాయకులు దారపురెడ్డి శ్రీనివాస్, ఇంకా పలువురు గ్రామ పెద్దలు పాల్గన్నారు.



# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా



ఆగిరిపల్లి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : మండలంలోని వడ్లమానులో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రులు చివరి రోజు మంగళవారం విజయవాడ కనకదుర్గ మల్లేశ్వరి దేవస్థానం చైర్మన్ కర్నాటి రాంబాబు పాల్గొని పూజలు నిర్వహించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం ముదావహమని అన్నారు. గ్రామంలో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. విజయవాడ కనకదుర్గ ఆలయంలో నవరాత్రులకు అన్ని ఏర్పాట్లు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆగిరిపల్లి నుండి మేళతాళాలతో వడ్లమాను గ్రామస్తులు చైర్మన్ కు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జలసూత్రం లక్ష్మి కుమారి, ఎంపీటీసీ రాణి మేకల బు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ జలసూత్రం కృష్ణమూర్తి, రెడ్డి రామకృష్ణ పలువురు గ్రామ ప్రముఖులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుణ దేవుని కరుణ కోసం అన్నదాతలు ఎదురుచూపులు



చాట్రాయి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: వరుణ దేవుని కరుణ కోసం అన్నదాతలు ఎదురుచూపులు చూస్తున్నారు. వర్షాకాలంలో కూడా తగిన మోతాదులో వర్షాలు పడకపోవడంతో అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారు. వరి పంటను రక్షించుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చెరువుల్లో, వాగుల్లో,కాలువలలో నిల్వ ఉన్న నీటిని ఇంజన్ల ద్వారా తోడుకుంటూ పంటను రక్షించుకునే పనిలో రైతులు మునిగిపోయారు. నిత్యం వర్షం పడే విధంగా మబ్బులు పట్టడం, చిరుజల్లులు పడటం తప్ప భారీ వర్షం కురవకపోవడంతో రైతుల ఇబ్బందులు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. వరుణ దేవుడు కరుణ కోసం రైతులు పలు విధాలుగా పూజలు నిర్వహిస్తూ గ్రామ దేవతలను వేడుకుంటున్నారు. చెరువులో కూడా కొద్దిపాటి నీరు ఉండడంతో బోర్లు నుండి కూడా నీరు తగ్గిపోతోందని దీనికి తోడు కరెంటు కష్టాలు తప్పటం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చాట్రాయి మండలంలో 12000 ఎకరాల వరకు వరి సాగు ఉండగా మిర్చి పసుపు, మొక్కజొన్న, కూరగాయలు పంటలను కూడా రైతులు పండిస్తున్నారు. కరెంటు రాత్రి సమయంలో ఎప్పుడు ఇస్తున్నారో తెలియకపోవడంతో రాత్రి సమయాల్లో కూడా రైతులు పొలాల్లోనే నివాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక గంట కరెంటు వాడుకోకుంటే పొలం ఎండిపోతుందేమో అని భయంతో రైతులు కరెంటు కోసం పొలాల్లో జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్యకాలంలో వర్షాకాలంలో ఇంత తక్కువ వర్షపాతం నమోదైన సంఘటన లేదని ఈ ఏడాది వరుణ దేవుడు కరుణించడం లేదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 28న మెగా వైద్య శిబిరం

చాట్రాయి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త : చాట్రాయి మండలం ఆరుగొలనుపేట గ్రామంలోని యూపీ స్కూల్లో ఈనెల 28న మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జనార్ధనవరం ఎంపీటీసీ పోతిరెడ్డిపల్లి కృష్ణ తెలియజేశారు. లయన్స్ క్లబ్ మరియు పుట్టగుంట వెంకట సతీష్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తారని విజయవాడలోని ఆంధ్ర హాస్పటల్, అమరావతి కంటి ఆసుపత్రి, దోహతి డెంటల్ హాస్పిటల్ మరియు మణిపాల్ హాస్పిటల్ లో వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు చేసేందుకు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. కావున మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచితంగా వైద్య సేవలు అందుకోవాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటల నుండి పరీక్షలు మొదలవుతాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుట్టగుంట సతీష్ కుమార్ వస్తున్నట్లు ఆయన తెలిపారు.

## అన్నదానం పవిత్రమైనది - ఏవో వై శ్రీనివాస్



ప్రభాతవార్త నరసాపురం: భారతీయ సంస్కృతిలో అన్నదానం చాలా పవిత్రమైనదని నర్సాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో ఏడిద శ్రీనివాస్ అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ముగించుకుని మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని శ్రీనివాస్ నిర్వహించి అన్నదానం యొక్క గొప్పతనాన్ని తెలియజేశారు. గత తొమ్మిది రోజులు పాటు భక్తిశ్రద్ధలతో గణపయ్యకు నియమ నిష్ఠలతో పూజలు చేసి నిమజ్జనం చేయడం జరిగిందని శ్రీనివాస్ అన్నారు. స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మిత్రులు, సహచర ఉద్యోగులు పాల్గోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రులు



పెనుమంట్ర, సెప్టెంబర్-26, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదోవ రోజు శివాలయం దగ్గర నెలకొల్పిన శివాలయ గణపతికి 1108 కుడుములతో ముత్యాల షణ్ముఖ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## మండలంలో సామూహిక ఎలుక నిర్మూలనా కార్యక్రమం.

అత్తిలి -సెప్టెంబర్ 26( ప్రభాత వార్త ):అత్తిలి మండలంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి టి కే. రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమములో భాగంగా రైతులకు విషపు యర గా ఎలుకల మందు ,నూనె ,నూకలు కలిపి రైతులకు అందిచినట్లు తెలిపారు. రైతులు ఈ ఏరను చిన్న చిన్న పొట్లాలుగా చేసుకొని ఎలుక ఉన్న బొరియలలో వేస్తే ఎలుక ఉన్నట్లైతే ఈ ఏరను తిన్న మూడు రోజుల్లో చనిపోతుందని తెలిపారు. రైతులు మరల 15 రోజులకోసారి మందు పెట్టుకునట్లయితే ఎలుకలను సమర్థవంతంగా నివారించవచ్చున్నారు. రైతులందరూ సామూహికంగా ఏడుకల నివారణ చేపడితే మంచి ఫలితాలు ఉంటాయనీ తెలిపారు.

## రోడ్ , డ్రైన్ పనులు ప్రారంభం



అత్తిలి -సెప్టెంబర్ 26( ప్రభాత వార్త ):అత్తిలి గ్రామం పంచాయతీ పరిధి లో 17 వ వార్డు చిన్న పేట లో మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఆదేశం మేరకు సుమారు ఏడు లక్షల రూపాయల గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన అంతర్గత రహదారులు, డ్రైనేజీ పనులను గ్రామ సర్పంచ్ గంటా విజేత నాగరాజు ప్రారంభించారు. 30 లక్షల ఎన్ ఆర్ జి ఎస్ మండలం నిధులతో ఇంటర్నల్ రోడ్డు , డ్రైనేజ్ పనులు కొంతమేర గతంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బుద్దరాతి భరణి ప్రసాద్, మండల వైసీపీ అధ్యక్షులు పైబోయిన సత్యనారాయణ ,ఎంపీపీ మక్కా సూర్యనారాయణ ,కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ హబిబుద్దీన్ , బూత్ కన్వీనర్ గారపాటి నాగరాజు, వార్డు మెంబర్ కుసంపూడి పుష్ప కుమారి ,సేవాదళ్ అధ్యక్షులు కంకటాల సతీష్ స్థానిక సంఘ పెద్దలు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : అంగన్‌వాడీ వర్కర్లపై ప్రభుత్వం దమన కాండ విధిస్తూ అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయు టౌన్ కార్యదర్శి సుభాషిణి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ స్లీవ జోజికి వినతి పత్రం అందజేశారు.

### బాలికల పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇండియన్ స్వచ్ఛత లీగ్-20 స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ పి. భవానీప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమానికి మరింత ప్రోత్సాహమిస్తూ పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోడీ స్వచ్ఛత సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.

### జంగారెడ్డిగూడెంలో భారీ వర్షం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పల్లపు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. స్థానిక అశ్వారావుపేట రోడ్డు, ఏలూరు రోడ్డులలో వర్షపు నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మునసబు వీధిలోకి చేరిన వర్షపు నీరు ముందుకు వెళ్ళలేక నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

## మేరీ మాటి మేరీ దేశ్ కార్యక్రమం



పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం ముక్కామల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగినది ఇందులో భాగంగా పాఠశాలలో ప్రభాత్ బేరి భాగంగా ఉదయం దేశ నాయకుల చిత్రపటాలు జాతీయ జెండాలు ,డ్రమ్స్, వాయిద్యాలతో ,ర్యాలీ నిర్వహించడం అనంతరం పాఠశాలలో పంచ్ ప్రాణ ప్రతిజ్ఞ విద్యార్థులందరితో నిర్వహించడం జరిగినది అనంతరం స్కూల్ విద్యార్థులందరూ అమృత కులాస యాత్ర ఒక చిన్న కులాసంలో విద్యార్థులు చేత మట్టి సేకరించి మండలానికి పంపించడం జరిగింది . ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ కేతా త్రిమూర్తులు ,మండల ఉపాధ్యక్షులు వెంద్ర శ్రీను, సొసైటీ అధ్యక్షులు రేలంగి ఏసు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అరిగెల నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొలుగూరి సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### టిటిడి కళ్యాణ మండపం వద్ద రైతు బజారు ఏర్పాటు చేయాలని కోరిన ఏఎంసి చైర్మన్



**ప్రభాతవార్త-ఏలూరు :** ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నెర్సు చిరంజీవి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ని మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. మంగళవారం స్ధానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వారిని కలిసిన వారిలో ఏఎంసి చైర్మన్ తో పాటు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు మున్నుల జాన్ గురునాథ్, ఏఎంసి వైస్ చైర్మన్ కాంచన రామకృష్ణ, ఉన్నారు. అనంతరం ఏఎంసి చైర్మన్ నెర్సు చిరంజీవి మాట్లాడుతూ ఏలూరు త్రీ టౌన్ పరిధిలో ఉన్నటువంటి టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో కొత్తగా రైతు బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వారిని ఆయన కోరారు. అలాగే మార్కెట్ యార్డ్ సమస్యల గురించి చర్చించారు.

## సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



పెనుమంట్ర, సెప్టెంబర్-26, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు రైతు భరోసా కేంద్రాల వద్ద మంగళవారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా పెనుగొండ ఏ ఎం సి చైర్మన్ శ్రీమతి వెలగల వెంకట రమణ మరియు జడ్పిటిసి సభ్యురాలు కర్రీ గౌరీ సుభాషిని పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ మాట్లాడుతూ రైతులంతా సామూహికంగా ఎలుకల నిర్మూలన చేయాలని పిలుపునిచ్చారు. అలా చేస్తేనే వరి పంట ఎలుకల బారి నుండి కాపాడుకోవచ్చునని తెలియజేశారు. జడ్పిటిసి కర్రీ గౌరీ సుభాషిని మార్టేరు ఆర్బికే వద్ద హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని రైతులంతా సద్వినియోగం చేసు కోవాలన్నారు. పంచాయితీలు వద్ద నూకలు, నూనె తో కూడిన ఎరను ఉచితంగా ఇస్తారని వీటిని తీసుకొని రైతులు వారి యొక్క పంట పొలాల్లో పొట్లాలుగా కట్టి ఎలుక బొరియల దగ్గర ఉంచాలని తెలియ జేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారి జోషిలా మాట్లాడుతూ పెనుమంట్ర మండలానికి 59 కేజీల బ్రో మోడయోనిన్ ఎలుకల మందు వచ్చిందని మరియు గ్రామ పంచాయతీల ద్వారా నూకలు నూనె సమకూర్చినారని ఈ విషపు ఎరను 10 గ్రాముల పొట్లాలుగా కట్టి సజీవ ఎలుక బొరియల వద్ద ఉంచాలని తెలిపారు. ఈ పొట్లాలు కట్టేటప్పుడు చేతులతో తాగకుండా కట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని శ్రీమతి పద్మజ, ఆయా గ్రామాల సర్పంచులు మరియు ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

### డ్రోన్ పైలట్ శిక్షణపై గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి



పెనుమంట్ర, సెప్టెంబర్-26, ప్రభాతవార్త: డ్రోన్ పైలట్ శిక్షణపై గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆచార్య ఎస్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉపకులపతి డా. ఆర్. శారదా జయలక్ష్మి దేవి, పరిశోధనా సంచాలకులు డా. ఎల్. ప్రశాంతి తెలిపారు. మంగళవారం మండలంలోని మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని ఇరువురు కలసి సందర్శించారు. ఈ సందర్భంగా డా.జయలక్ష్మి మాట్లాడుతూ మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి గత సంవత్సరం 135 -140 రోజుల కాల పరిమితి కలిగి, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక మరియు పుదుచ్చేరి రాష్ట్రాలలో సాగుకొరకు ఎంటియు-1310 మరియు ఎం.టి.యు-1321 రకాలను రూపొందించామని తెలిపారు. ఈ సంవత్సరం ఈ రకాలపై జోన్ లో ఉన్న అన్ని విస్తరణ కేంద్రాలలో క్షేత్ర పరిశీలనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనిని గ్రామీణ యువత పూర్తి స్థాయిలో వినియోగించుకొని స్వయం ఉపాధి పొందాలని కోరారు. విలేఖరులు ప్రశ్నలకు సమాధానంగా ప్రతి పరిశోధన మరియు విస్తరణ కేంద్రాలలో శాస్త్రవేత్తల కొరత ఉన్న మాట వాస్తవేమని, పోస్ట్ ల భర్తీ పూర్తి కాగేనే ప్రతి విభాగంలో ఖాళీగా ఉన్న పోస్ట్ లలో శాస్త్రవేత్తలను నియమిస్తామని తెలిపారు. పరిశోధనా సంచాలకు డా. ఎల్. ప్రశాంతి మాట్లాడుతూ మౌలిక వలసతుల కల్పనలో భాగంగా గత మూడు సంవత్సరాలలో రూ. 133 కోట్ల రూపాయల విలువైన పనులను చేపట్టామని తెలిపారు. అంతేకాక పరిశోధనా స్థానం లో పనిచేస్తున్న లేబర్ ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచారు. ఈ కార్యక్రమంలో మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, డా. ఎం. భరత లక్ష్మి, శాస్త్రవేత్తలు, బోధనేతర సిబ్బంది మరియు పాలిటెక్నిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా మహిళల దీక్ష.



తణుకు -(అత్తిలి - ప్రభాత వార్త ) :స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు ను అరెస్ట్ చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్ కు రిమాండ్ తరలించడాన్ని నిరసిస్తూ తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ నాయకత్వంలో నియోజకవర్గ తెలుగు మహిళలు 14వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వారికి ఆరిమిల్లి కండువా కప్పి దీక్షను ప్రారంభించారు. సాయంత్రం 5 గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. అనతరం రాధాకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా తణుకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలు భాగంగా 14వ రోజు మహిళలందరూ కూడా పెద్దఎత్తున పాల్గొని సంఘీభావం ప్రకటిస్తున్నారని అన్నారు. ఈ రాష్ట్రంలో ఏ వర్గానికి న్యాయం చేయలేనటువంటి పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి ఉన్నాడని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు జగన్మోహన్ రెడ్డి పరిపాలన వలన ఇబ్బందులు పడుతూ ప్రతి ఒక్కరు తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బాబు ప్రారంభించిన డ్వాక్రా సభ్యులందరూ ఈరోజు చంద్రబాబు నాయుడు కి సంఘీభావం తెలియజేస్తున్నారని అన్నారు. ఈరోజు మహిళలందరూ కూడా ముక్తకంఠంతో జగన్మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి చర్యలను చంద్రబాబు నాయుడు పై పెడుతున్నటువంటి కేసులను కూడా తీవ్రంగా ఖండిస్తూ చంద్రన్న జైలు నుంచి క్షేమంగా రావాలనే ప్రతి ఒక్కరు ప్రార్థిస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు సుప్రీంకోర్టు వరకు వెళ్లి కేసుని రద్దు చేయాలని చంద్రబాబు తరుపున లాయర్లు కూడా పోరాడుతున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు కడిగి ముత్యాల బయటికి వస్తారని తెలియజేశారు. దీక్షలో పాల్గొన్నటువంటి మహిళలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామరపు రమణమ్మ, తణుకు పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు కుప్పాల ఇందిరాదేవి, వేల్పూరు గ్రామ సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, మాజీ ఎంపిపి కట్ట అనంతలక్ష్మి, నర్సాపురం పార్లమెంట్ మహిళా కార్యదర్శి తణుకు రేవతి, అంగరరాజు మధులత, గుణ్ణం శ్రీదేవి, అన్నంరెడ్డి భవాని, చలుమురి వెంకటరమణ, పారిచర్ల బేబీ రాణి,దూలం చిట్టిపాప, వల్లూరి మంగతయారు, పెనుమర్తి జయలక్ష్మి, దాసం కుసుమకుమారి, కాలాల్లో కౌసల్య, చవకుల లక్ష్మీ ఈ దీక్షలో పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ మీటర్లు పంపిణీ



పెరవలి మండలం ప్రభాత వార్త : తూర్పుగోదావరి జిల్లా ,పెరవలి మండలం ముక్కామల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పేదలందరికీ ఇళ్లు లో భాగంగా ముక్కామల లేఔట్ నందు ఉచిత విద్యుత్ మీటర్లను అర్హులకు అందజేయడం జరిగినది.గ్రామ సర్పంచ్ కేత త్రిమూర్తులు మాట్లాడుతూ.. పేదలందరికీ ఇళ్లను నిర్మించడంతోపాటు ఉచిత విద్యుత్ కనెక్షన్ కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని.. నిర్మాణం పూర్తయిన వారందరికీ కూడా విద్యుత్ మీటర్ తో పాటు సర్వీస్ ను కూడా ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గండేపల్లి రామకృష్ణ, వైస్ ఎంపీపీ వేంద్ర శీను, వేంద్ర ఏసు, స్థానిక లైన్మెన్ అక్క బత్తుల అశోక్ కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### పిడుగుపాటుకు మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన చింతలపూడి టిడిపి పార్టీ యువ నాయకులు



లింగపాలెం ప్రభాతవార్త సెప్టెంబర్ 26 లింగపాలెం మండలంలో పాచ్చ్య నగరం గ్రామానికి చెందిన ముగ్గురు మహిళలు కూలి పనులకు వెళ్ళి వస్తుండగా ఒక్కసారిగా చెట్టు పై పిడుగు పడటంతో ఇద్దరు మహిళలు సొంగ మనీషా(19), దేవమాత( 50)లు అక్కడికక్కడే మృతి చెందగా .సొంగ జ్యోత్స్న (17) చింతలపూడి గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యం అందిస్తుండగా ఈ విషయం తెలుసుకున్న సొంగ రోషన్ కుమార్ గారు వెంటనే స్పందించి చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి వచ్చి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారుచికిత్స పొందుతున్న జోష్నాకు ధైర్యం చెప్పి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చెప్పిరు మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున రావాల్సినవన్నీ ఇప్పిస్తానని చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం 10 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు

## సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



నిడమర్రు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : నిడమర్రు మండలం బువ్వనపల్లి, చానమిల్లి, అడవికొలను, ఎనికేపల్లి, బావాయిపాలెం తదితర గ్రామాల్లో మంగళవారం సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేల గట్లపై ఉన్న ఎలుక బొరియలను గుర్తించి, మూసివేశారు. బుధవారం ఉదయం తెరిచి ఉన్న బొరియల్లో ఎలుకలు ఉన్నట్టు గుర్తించి, వాటిల్లో బ్రోమోడయోలిన్ మందు ఎరను పెట్టాలని, దాన్ని తిన్న ఎలుకలు మృతి చెందుతాయని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలి



నిడమర్రు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని సీపీఎం మండల కన్వీనర్ నారపల్లి రమణారావు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన నిడమర్రు ప్రజాసంఘాల కార్యాలయంలో సీపీఎం, సీఐటీయు కమిటి ముఖ్యుల సమావేశం కోనా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ కార్మికవర్గంపై వైసీపీ ప్రభుత్వం ఎమర్జెన్సీని తలపించే విధంగా చట్టాలను, పోలీసులను ప్రయోగించడం సబబు కాదన్నారు. కార్మిక హక్కులు, చట్టాలపై తీవ్ర నిర్బంధాలు ఉపయోగిస్తూ అక్రమ అరెస్టులు చేయడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేకుంటే కార్మికులకు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్ సాయిరాజ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గవర సత్యనారాయణ, వెలగలేటి మోహన్, లావేటి సోంబాబు, కానూరు రాజా, జి.ఏసు తదితరులు పాల్గొన్నారు.

### జంగారెడ్డిగూడెంలో 15వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను పెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 15వ రోజుకు చేరుకున్నారు. చింతలపూడి నియోజకవర్గ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి చేను ప్రసాద్, కోటగిరి ప్రమీల, కొత్తూరి సత్తిబాబు, చేను రాజు, చిట్టూరి బాపినీడు, మంగేశ్వరి, వెంకట్, రాంబాబు, చిక్కాల సత్యనారాయణ, సత్తిబాబు తదితరులు టీడీపీ నాయకులు మానికల వెంకటేశ్వరరావు, ఆకుమర్తి రామారావు, అల్లూరి రామకృష్ణ, కోనేటి చంటి, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, గెడా సుబ్రహ్మణ్యం, తూటికుంట రాము, కొంచాడ ఉమాప్రసాద్, చెరుకూరి శ్రీధర్, కొండ్రెడ్డి కిషోర్, రాజాన సత్యనారాయణ, చిట్రోజు తాతాజీ, షేక్ యాకూబ్‌లు దీక్షలో పాల్గొని వారికి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన వారిలో పెనుమర్తి రామ్‌కుమార్, బొమ్మాజీ అనిల్, షేక్ ముస్తఫా తదితరులు విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటంకాలు వచ్చిన అభివృద్ధి ఆగదు ఎంపీపీ దిగమర్తి



పెనుమంట్ర, సెప్టెంబర్-26, ప్రభాతవార్త: ఆచంట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీపీ శ్రీమతి దిగమర్తి సూర్యకుమారి మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్ని అవాంతరాలు, అవరోధాలు సృష్టించి ఇబ్బందులు కలిగించిన మా మండల ప్రజాపరిషత్ నిధులతోనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని తెలిపారు. కరుగోరుమిల్లి గ్రామపంచాయతీ పరిధిలో రూ. 25.00 లక్షల వ్యయం తో సిసి రోడ్ల నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ అల్లం పద్మావతి మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.


## సామూహిక ఎలుకల నివారణ కొరకు రైతులకు అవగాహన సదస్సు

మొగల్తూరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : మండలంలోని గొల్లగూడెం గ్రామం పరిసర ప్రాంతాల్లో పంట పొలాల్లో ఏర్పాటు చేసిన రైతుల సమావేశం మంగళవారం స్థానిక వ్యవసాయ అధికారి ఎస్ అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో రైతులకు సామూహిక ఎలుకలనివారణ కొరకు మరియు పంట దిగుబడి కొరకు రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి వరి నాటు నాటిన నుండి పంట చేతికి వచ్చేదాకా నమ్మకంలేదని మధ్యలో ఎలుకల బాధ మరియు పంట చేతికి వచ్చేసరికి ప్రకృతి వైపరీత్యాలతో రైతులు నష్టపోతున్నారు అన్నారు రైతులు నష్టపోకుండా ప్రభుత్వం నుండి ఎలుకల నివారణ కొరకు. ఉచితంగా బ్రో మోడామోలిన్ అనే ఎరమందును అందించారు ఈ మందు వాడటం వల్ల ఎలుకలను పూర్తిగా నివారించొచ్చు అన్నారు అలాగే సరి అయిన సమయంలో ఎరువులు వేసి పురుగు రాకుండా పిచికారి చేస్తే మంచి దిగుబడి పొందుతారు అన్నారు ఈకార్యక్రమంలో జెడ్ప్ పి టిసి సభ్యులు



తిరుమాని బాపూజి.మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కైలసుబ్బారావు, కొవ్వురు సితామహలక్ష్మి సుబ్బారావు, రైతుభారోసా కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## యాదవుల వీధిలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



నిడదవోలు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణ యాదవుల విధి లో వినాయక చవితి 9 వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ వినాయకుడును దర్శించుకుని అనంతరం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, మున్సిపల్ కౌన్సి లెర్స్ బిర్రె పార్వతి, పువ్వుల రతిదేవి, చిలకల శారదా ,గోపిరెడ్డి శ్రీనివాస్, కొత్తపల్లి సుప్రియ, అలమురి భారతి ,ముగండి మాణిక్య మాల, గాజుల రంగారావు, నాయకులు బిర్రె రామకృష్ణ, ముగండి కృపన%శీ%దం, మేడపాటి రామకృష్ణ రెడ్డి, అడపా రాజు, అడపా ఏడుకొండలు, అలమురి రాజా, పెద్దిరెడ్డి శ్రీనివాస్, గుడ్ల అబ్బాయి, గంగుల గోపీ యాదవ్, తాత రాంబాబు చింత సతీశ్ కట్ట నాగలక్ష్మి బత్తుల నాగమణి గుడ్ల శ్రీపాద పెద్దిరెడ్డి భవాని తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలు మండలంలో సామూహిక ఎలుకల నిర్మూలన ఉచితమందు పంపిణీ

నిడదవోలు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈరోజు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఉచితంగా రైతులకు మందులు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ తెలిపారు. ఎలుకల వలన రైతులు అపారమైన పంట నష్టానికి గురి అవుతున్నారని ఎలుకల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని గట్లపై కలుపు మొక్కలను తొలగించి సాధ్యమైనంత వరకు ఒకే ప్రాంతంలో ఒకేసారి వరి నాట్లు పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసిన ఎలుకల నిర్మూలన మందును వ్యవసాయ అధికారులు తెలిపిన విధంగా రైతులు వినియోగించి సామూహిక



ఎలుకల నిర్మూలనకు సహకరించి అధిక దిగుబడి సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకు ఉచితంగా ఎలుకల నిర్మూలన మందులను పంపిణీ చేశారు.

## ఈడూరు లో జనసేన కార్యక్రమాలు ప్రచారం .

అత్తిలి -సెప్టెంబర్ 26( ప్రభాత వార్త (:అత్తిలి మండలం ఈడూరు గ్రామం ఉప్పరగూడెంలో జనంలోకి జనసేన జనం కోసం జనసేన కార్యక్రమం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు దాసం ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు పాల్గొన్నారు. విడివాడ ప్రతి ఇంటికి వెళ్లి పవన్ కళ్యాణ్ ఆశయాలను , సిద్ధాంతాల ను,చేసిన సేవా కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి తెలియజేశారు. గ్రామంలో ఉన్న నీటి సమస్య, డ్రైనేజ్ సమస్య, దోమలు ఎక్కువ ఉన్నాయని సరైన పారిశుద్ధం వహించలేదని నాయకులకు తెలిపారు. ఈడూరు మెయిన్ రోడ్డు నుండి ఉప్పరగూడెం వెళ్లే గ్రామం రోడ్డు సరిగ్గా లేదని ఉప్పరగూడెం గ్రామస్తులు చెప్పారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల కమిటీ నాయకులు, అత్తిలి టౌన్ కమిటీ జనసేన పార్టీ నాయకులు ఈడూరు,ఉప్పరగూడెం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మద్దిలో ముగిసిన పవిత్రోత్సవాలు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా పూర్ణాహుతితో ముగిశాయని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఈ నెల 23 నుంచి 26వ తేది మంగళవారం వరకు ప్రతీ రోజూ వివిధ పూజా కార్యక్రమాలు జరిగాయని, చివరి రోజున ఉదయం పూజా కార్యక్రమాలు, మహదాశీర్వచనాలు, పండిత సత్కారాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం 1 గంట వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా ఒక లక్షా 15వేల 396 రూపాయలు ఆదాయం సమకూరింది. సుమారు 800మంది భక్తులు



నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాదం స్వీకరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ పర్యవేక్షులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేశామని కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## విజయదుర్గమ్మ ఆలయం వద్ద భారీ అన్నసమారాధన



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం విజయదుర్గమ్మ వారి ఆలయంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మంగళవారం భారీ అన్నసమారాధన నిర్వహించినట్లు ఆలయ శాశ్వత కమిటి ప్రధాన కార్యసదర్శి మాడా రామ్మోహన్‌రావు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ (సీహెచ్ఆర్), సొసైటీ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు), బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీవీ.రామలక్ష్మి హాజరయ్యారని శాశ్వత కమిటి సంయుక్త కార్యదర్శి రామిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు గుడిమెట్ల యుంగధర్, సభ్యులు, మహిళా కమిటి అధ్యక్షురాలు మానేపల్లి రోహిణి, శాశ్వత కమిటి సభ్యుడు పురోహిత అశోక్ సింగ్, గుడిమెట్ల సత్యనారాయణ, కర్పూరం తుకారం, యర్రం ఉదయ్‌కుమార్, మధు, జోరిగే సాయిరాం తదితరులు సేవలందించారు. భక్తులకు గుడి అర్చకులు సుదర్శనం వేణుగోపాలాచార్యులు అమ్మవారి ఆశీస్సులు అందించారు.

## నేడు 'జగనన్నకు చెబుదాం'కు టీడీపీ నేతలు తరలిరండి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రెవెన్యూ శాఖ జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈ నెల 27వ తేది ఉదయం జరగనుందని, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులందరూ వచ్చి చంద్రబాబు అరెస్టు అక్రమం అని అర్జీ ఇవ్వాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్‌చంద్రశేషు, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 10 గంటలకు కళ్యాణ మండపం వద్దకు రావాలని, అక్కడ అర్జీ ఇచ్చిన తర్వాత అక్రమ అరెస్టుపై ధర్నా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు, ముళ్ళపూడి శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా చిలకమర్తి 156వ జయంతి ఉత్సవాలు

వీరవాసరం , ప్రభాతవార్త ,సెప్టెంబర్ 26: జాతీయకవి, కళాప్రపూర్ణ, స్వాతంత్ర్య సమరయోధుడు కీ. శే. చిలకమర్తి లక్ష్మీ నరసింహం 156వ జయంతిని వీరవాసరం కళాపరిషత్ సేవాసంఘం అధ్యక్షులు గుండా రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తూర్పుచెర్వు గట్టున నెలకొల్పబడిన చిలకమర్తి విగ్రహంకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వీరవాసరం మండల వైస్ ప్రెసిడెంట్ అడ్డాల శ్రీరామ్మూర్తి, కేజీఆర్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి చంద్రాజీ , ప్రముఖ పండితులు చిలకమర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి , ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక నాటక పరిషత్ సెక్రటరీ జవ్వాది దాశరధి శ్రీనివాస్, బిజెపి నాయకులు ఆకుల లీలాకృష్ణ , గోదాసి రాంబాబు , ఎం.ఆర్.కె.జిల్లా పరిషత్ ఉన్నత





పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్ హాజరయ్యారు. పండితులు చిలకమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రి చిలకమర్తి జీవితచరిత్రను మరియు ఆయన ఔన్నత్యాన్ని, సమాజసేవా నిరతిని, హరిజనోద్ధరణకు చేసిన కృషిని కొనియాడారు. కె. జీ ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ దాయన చంద్రాజీ మాట్లాడుతూ చిలకమర్తి వారు సాహిత్యమును ఆయుధంగా చేసుకొని సంఘసంస్కరణకు పూనుకున్నారని, కందుకూరి వీరేశలింగం గారి శిష్యులుగా సమాజశ్రేయస్సుకై జీవితాంతం పోరాడారని, సుమారుగా 100 కావ్యాలు, నాటకాలు రచించి సాహిత్యసేవ చేయడంతో పాటుగా భరతఖండంబు చక్కని పాడియావు అను పద్యంతో ఆంగ్లేయులు భారతదేశాన్ని పరిపాలించిన విధానాన్ని ఎండగట్టి ప్రజలలో స్వాతంత్ర్యకాంక్షను రగిల్చి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని దేశసేవ కూడా చేశారన్నారు. సభాధ్యక్షులు గుండా రామకృష్ణ మాట్లాడుతూ చిలకమర్తి వారు వీరవాసరం వాస్తవ్యులు కావడం మన సుకృతం అని, విద్యార్థులు వారి చరిత్రను తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా దాయన చంద్రాజీని, ఎం ఆర్.కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్ ని, సంస్కృత ఉపాధ్యాయులు చిలుకూరి ఫణికుమార్ ని, తెలుగు ఉపాధ్యాయులు పంపన సాయిబాబు ని, కుసుమే ఆనందరావు ని వీరవాసరం కళాపరిషత్ తరపున చిలకమర్తి పురస్కారంతో ఘనంగా సత్కరించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కాపు వనిత క్లబ్ ,యర్రం శెట్టి సీనయ్య, యర్రంశెట్టి వెంకటరత్నం, గుండా చిన్న, మొఖమట్ల దుర్గ ప్రసాద్, డాక్టర్ లక్ష్మీ కళ్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## 27న జగనన్నకు చెబుదాం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ప్రతీ బుధ, శుక్రవారాల్లో మండల స్థాయిలో జేకేసీ గ్రీవెన్స్ డే నిర్వహణలో భాగంగా జంగారెడ్డిగూడెం మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదిన నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జంగారెడ్డిగూడెంలోని అశ్వారావుపేట రోడ్డులోని సరిత ఆసుపత్రి దగ్గర వాసవి కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉదయం 10 నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చన్నారు. మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అందరూ జిల్లా అధికారులతో కలిసి నిర్వహించడం జరుగుతుందన్నారు.



## అలరించిన సాంఘిక నాటకం



నిడదవోలు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) : నిడదవోలు గణేష్ చౌక్ సెంటర్లో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రదర్శించిన సాంఘిక నాటకం అత్యంత ఆహ్లాదాన్ని పంచింది .. హాస్య సన్నివేశాలతో కూడిన ఈ నాటకం శ్రోతలను ఎంతగానో ఆకట్టుకుంది.. ఈ నాటక ప్రదర్శనకు సత్య ప్రసాద్ రెడ్డి ఏ ఎన్ వి రామారావు లు దాతలుగా సహకారం అందించారు .నిడదవోలు పట్టణంలో గణేష్ చౌక్ సెంటర్లో వేంచేసియున్న శ్రీ పూజ గణపతి, కుమారస్వామి వార్ల ఆలయం వద్ద101 గణపతి నవరాత్రి ఉత్సవాలు సోమవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి.. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కారంకి సాయిబాబు సరిదే సత్యం వల్లూరి శ్రీనివాసరావు లంకం సాని సూర్యారావు కారింకి నాగేశ్వరరావు తోలేటి కోటేశ్వరరావు బొప్పన బోయిన గంగారావు పెండెం వీరా బాబూజీ సరిదే సురేష్ లొల్ల చిన్న గొల్ల మురళి కోయి రవికుమార్ లొల్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : అంగన్‌వాడీలపై ప్రభుత్వ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఏఐటీయుసీ, సీఐటీయు, ఇఫ్టూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారానికై అంగన్‌వాడీలు చలో విజయవాడలో నిర్వహించిన మహాధర్నాపై జగన్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపి, నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని నిరసిస్తూ మూడు కార్మిక సంఘాలు రాష్ట్ర వ్యాప్త ధర్నాలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి కేవీ.రమణ, సీఐటీయు పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాషిణి, ఏఐటీయుసీ జిల్లా నాయకులు కూనపాముల విఘ్నేష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించారు. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జెవీ.రమణరాజు, చింతల శ్రీను, ఎస్.శ్రీనివాస్, పీవోడబ్ల్యు పట్టణ నాయకులు కే.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులపై వైసీపీ ప్రభుత్వం దమనకాండను నిరసిస్తూ రాస్తారోకో




నిడదవోలు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త) : తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం ఎలుగెత్తి చాటేందుకు నిర్వహించే ప్రదర్శన ప్రదర్శనలో పాల్గొనే అంగన్వాడీ కార్యకర్తల పై ప్రభుత్వం పోలీసుల ధమలకాండము నిరసిస్తూ నిడదవోలులో అంగన్వాడీ కార్యకర్తలు రాస్తారోకో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు జువ్వలరాంబాబు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్న వేలాది మంది అంగన్వాడీలను రాష్ట్ర మంతా నేరస్తుల్లా భయభ్రాంతులకు గురి చేస్తూ ఆఖరికి మూత్ర విసర్జనకు కూడా సమయం ఇవ్వకుండా పోలీస్లు విరుచుకు పడటం అమానవీయం అని అన్నారు గతంలో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని అంగన్వాడీలు కోరుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు మేరీ విక్టోరియా. సూర్యాకాంతం. మమత. కుమారి. శ్యామల. రత్న కుమారి బోడమ్మ ఇందిరా విమల %ఎ% కుమారి లక్ష్మీ. గారపాటి ప్రసన్న కృష్ణ తది తరులు పాల్గొన్నారు.

**ఐఎఫ్టియు నిరసన**

అంగన్వాడీ ఉద్యోగుల అక్రమ నిర్బంధానికి నిరసనగా ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో నిడదవోలు ఎమ్మార్వో కార్యాలయం అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తల్లి పిల్లల ఆరోగ్య సంరక్షణలో ప్రధాన పాత్ర పోషిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉద్యమిస్తున్న వారిపై పోలీసుల ప్రభుత్వ ధమణ కాండను ఖండిస్తున్నట్లు తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఆమోదించాలని అన్నారు. కార్యక్రమంలో టి వీర్రాజు పి సూర్య కిరణ్ సత్యనారాయణ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా అక్టోబరు 1న శ్రమదాన్- స్వచ్ఛత కార్యక్రమం : కలెక్టర్ వెంకటేష్



ప్రభాతవార్త-ఏలూరు : మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని (అక్టోబరు,2) స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదాన్ పేరుతో జిల్లా వ్యాప్తంగా అక్టోబరు 1న ఆదివారం పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కోరారు. అక్టోబరు 1న ఆదివారం ఉదయం 10 గంటలకు సమిష్టిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత జిల్లా అధికారులు, మండల, గ్రామ పంచాయితీ, గ్రామస్థాయిలోఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ క్షేత్ర సిబ్బందికి అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛత కోసం ప్రతిఒక్కరూ ఒకగంట పాటు శ్రమదాన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యంగా మార్కెట్లు, రైల్వే ట్రాక్, పర్యాటక కేంద్రాలు, నీటివనరులు, జనసముదాయ ప్రాంతాల్లో చేపట్టే ఈశుభ్రత కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిందిగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ మేరకు కార్యక్రమానికి సంబంధించిన విధి విధానాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ ఉత్తర్వులు జారీచేశారు.

## జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పధకం ద్వారా ఔత్సాహికులకు వ్యాపార సరళిలో ప్రోత్సాహం : జెసి లావణ్యవేణ

ప్రభాతవార్త-ఏలూరు : ఔత్సాహిక రైతులకు, నిరుద్యోగులకు, వ్యాపార సరళిలో ప్రోత్సహించేందుకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డా. జి.నెహ్రూబాబు అధ్యక్షతన పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ జిల్లాస్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు జెసి లావణ్య వేణి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంవర్ధకశాఖ గ్రామీణ స్థాయిలో పశుపోషణ ద్వారా ఆర్థిక పురోగతి కొరకు జాతీయ లైవ్ స్టాక్ మిషన్ నిధులతో 2021 నుండి 2025-26 సంవత్సరాల కాలపరిమితిలో ఔత్సాహిక రైతులను వ్యాపార సరళిలో ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ పథకం ద్వారా గొర్రెలు మరియు మేకలు పెంపకం, కోళ్లు పెంపకం, పందులు పెంపకం, పశుగ్రాసం, దాణాతయారీలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు పాటించి అసంఘటితంగా ఉన్న పశు సంవర్ధక రంగాన్ని వ్యవస్థీకరణ రంగంలోకి తీసుకువచ్చి పాలు, గ్రుడ్లు, మాంసం ఉత్పత్తినిపెంచి వాటికి సరైన మార్కెటింగ్ సౌకర్యాలు గ్రామ స్థాయిలో నిరుద్యోగులకు, రైతులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గొర్రెలు, మేకలు, ఫారము యూనిట్ 100 నుండి 500 వరకు సబ్సిడీ గరిష్టంగా రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని వినియోగించుకోవడానికి అవసరమైన సమాచారాన్ని అవగాహన సదస్సుద్వారా తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. వీటిని అందరూ ఉపయోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షీప్ ఫెడరల్ చైర్మన్ ప్రకాష్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశు



సంవర్ధక శాఖ ద్వారా జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకాన్ని 2021-26 సంవత్సరం వరకు వర్తింప చేస్తూ అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఫిజికల్ గా యూనిట్ కలిగియున్నవారికి మాత్రమే పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ ఫారము ను పెట్టి మంచిగా ఉత్పత్తి పెరిగి ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. యూనిట్ తప్పక పెట్టాలని లేకపోతే 50 శాతం సబ్సిడీ రాదని స్పష్టం చేశారు. ఈ పథకంపై అవగాహన ప్రజలకు తెలిసే విధంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకానికి బ్యాంకులు కూడా ముందుకు వచ్చి రుణాలు అందజేయాలని కోరారు. ఈ వర్క్ షాపులో డా. కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ 65 సంవత్సరాల లోపు అందరూ ఈ పథకానికి అర్హులేనని పెరటికోళ్ల పెంపకం, నాటుకోళ్ల పెంపకం, పందులు పెంపకం, దాణ తదితర అంశాలపై వర్క్ షాపులో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జాతీయ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద లోన్లుమంజూరు చేసిన బ్యాంకు అధికారులకు మెమెంటోను జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా షీప్ ఫెడరేషన్ చైర్మన్ ఆకుల కృష్ణారావు, ఏలూరు డిడి టి. గోవిందరాజులు, ఎల్ డిఎం నీలాద్రి, ఏడి ఐఎస్డిటి బిఎన్వి లక్ష్మీనారాయణ, వ్యవసాయ అభివృద్ధి కమిటీ మెంబర్స్, ఆర్బికే కమిటీ మెంబర్స్, రైతులు, గొర్రెల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.


## గొంతేరు కాలువలో జల దీక్ష, పూజాలు



మొగల్తూరు సెప్టంబర్ 26 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును ఇటీవల ఆక్రమంగా ఆరెస్టు కారణంగా నిరసిస్తు మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు మంగళవారం గొంతేరుకాలువలో నారా చంద్రబాబు నాయుడు విడుదల చేయాలని జలదీక్ష చేస్తు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొల్లాటి బాలకృష్ణ మాజీ ఎంపీటీసీ రేవు పద్మ రావు మాజీ సర్పంచ్ కొత్తట పడవల వెంకట నర్సింహారావు టీడీపీ పార్టీ దొంగ శ్రీను,నాగిడి రాంబాబు,కొల్లాటి నాగేశ్వరావు,కొల్లాటి పెంటయ్య , కొల్లాటి మూలస్వామి , బందస నాగేశ్వరరావు ,అడ్డాల పెద్దిరాజు ,తదితరులు పాల్గొన్నారు

## అన్న కాంటీన్ వద్ద 378 వ రోజు పేదలకు అన్న దానం

అత్తిలి -సెప్టెంబర్ 26( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నకాంటీన్ 378 వ రోజు కు చేరుకుంది.పాలూరు కు చెందిన పీలా పార్వతమ్మ జ్ఞాపకార్థం కుమారుడు లక్ష్మి గణపతి సహకారంతో అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి,పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినిడి శ్రీనివాస్, మండల టిడిపి కార్యదర్శి



ఆల్తి సత్యన్నారాయణ, బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,మారిశెట్టి శ్రీను,గొనగాల సూర్యరాజు, చిట్టాల పార్వతి, బడేటి సత్రామూర్తి,మన్యం దానయ్య , మరపట్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# మేకప్‌లో షార్ట్‌కట్స్ వద్దు !



ప్రస్తుతం మేకప్ ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగమైపోయింది. అయితే ఈ విషయంలో కొంతమంది కొన్ని షార్ట్‌కట్స్ ఫాలో అయిపోతూ ఉంటారు. మరి, ఇవి మంచివో, కావో తెలుసుకుందాం రండి..

**మేకప్‌పై మేకప్ వద్దు..!** ఆఫీస్ పూర్తవగానే మీరు ఒక ఫంక్షన్‌కు వెళ్లాల్సి ఉంది. ఇంటికొచ్చి తయారై వెళ్లే సమయం లేదు. నేరుగా ఆఫీస్ నుంచే ఫంక్షన్‌కు వెళ్లాల్సి వస్తే ఏం చేస్తారు. ఉదయం వేసుకున మేకప్‌పై నుంచే తిరిగి టచప్ ఇస్తుంటారు చాలామంది కానీ అదే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే మేకప్ పైన వేసే మేకప్ సరిగా సెట్ అవ్వదు. పైగా ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. చర్మం బాగా ఎండిపోయినట్లు నిర్జీవంగా మారిపోవడమే కాకుండా మొటిమలు కూడా వచ్చే అవకాశాలు ఎక్కువంటున్నారు నిపుణులు.

**బ్రష్‌లు శుభ్రం చేస్తున్నారా? ...** మీరు ఉపయోగించే మేకప్ బ్రష్‌లను శుభ్రం చేసి ఎన్ని రోజులైంది? ఇలా అడుగుతున్నారేంటని అనుకుంటున్నారా? ఎందుకంటే.. తరచూ శుభ్రం చేయని బ్రష్‌లలో బ్యాక్టీరియా చేరుతుంది. వాటిని తిరిగి ఉపయోగిస్తే లేనిపోని చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నట్లే. అందుకే మేకప్‌కు ఉపయోగించే బ్రష్‌లనుఎప్పటికప్పుడు శుభ్రం చేయడం తప్పనిసరి.

**సన్‌స్క్రీన్ తప్పనిసరి...** చాలామంది మేకప్ వేసుకున్నాం కదా.. ఇంక సన్‌స్క్రీన్ అవసరం ఉండదులే అనుకుంటారు. కానీ అది పొరపాటు. మిగతా సమయాల్లో ఎలా ఉన్నా



మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే తప్పకుండా సన్‌స్క్రీన్ రాసుకోవాలి. ఎందుకంటే సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షించగలిగేదా సన్‌స్క్రీన్ మాత్రమే. సన్‌స్క్రీన్ రాసుకున్న తర్వాత దాని మీద మామూలుగా మేకప్ వేసుకున్నా సెట్ అవుతుంది.

**డ్రయర్‌తో తల ఆరబెడుతున్నారా?** పొద్దున్నే లేచి తలస్నానం చేసే సరికే ఆఫీసు టైం దగ్గరపడుతుంది. ఇక తల ఆరబెట్టుకునే టైం ఎక్కడుంటుంది? అందుకే గబగబా హెయిర్ డ్రయర్‌తో ఆరబెట్టేసి, స్ట్రెయిట్‌నర్‌తో స్ట్రెయిట్



చేసేసి, నచ్చిన హెయిర్ స్టైల్ వేసేసుకుంటారు చాలామంది. కానీ దానివల్ల జుట్టుకు, ఆరోగ్యానికి నష్టం .

**నిద్రపోయే ముందు....** పార్టీకో, పంక్షన్‌కో వెళ్లొచ్చి బాగా అలసిపోయారు. ఇక ఏపనీ చేసే ఓపిక లేక అలాగే వెళ్లి మంచం ఎక్కేస్తారు. ఇలా చేస్తే మీ చర్మానికి మీరే హాని తలపెట్టినట్లువుతుంది. ఎందుకంటే ముందు మీ



ముఖానికి ఉన్న మేకప్‌ను పూర్తిగా తొలగించుకోవాలి. లేదంటే మేకప్ అవశేషాలతో చర్మ రంధ్రాలు మూసుకుపోయి మృతకణాలు, మొటిమల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు.

**గడువు తేదీ గమనిస్తున్నారా? ......** మేకప్ సామగ్రి కొన్న తర్వాత అవి ఎన్ని రోజులు ఇంట్లో అలానే ఉన్నా వాటిని ఉపయోగిస్తూనే ఉంటాం. కానీ వీటి గడువు తేదీ కూడా ఎప్పటికప్పుడు గమనించాలంటున్నారు నిపుణులు. ఒకవేళ ఎక్స్‌పైరీ దాటిన ఉత్పత్తులను ఉపయోగిస్తే అలర్జీ, చర్మ సంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువంటున్నారు. కాబట్టి గడువుతేదీని బట్టి ఏడాదికోసారి మేకప్ ఉత్పత్తులు మార్చడం మంచిది. ❑

# అటవీ శాఖ తొలి అధికారిణి



కజిరంగా నేషనల్ పార్క్.. 430 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్న ఈ అటవీ ప్రాంతానికి 118 ఏళ్ల ఘన చరిత్ర ఉంది. వన్యప్రాణులు, ఖడ్గమృగాలు, వందలాది పక్షులు, క్షీరదాలు, చుట్టూ పచ్చదనంతో అలరారే ఈ జాతీయ ఉద్యానవన సంరక్షణ బాధ్యతలు ఇప్పటివరకు పురుషుల చేతుల్లోనే ఉన్నాయి. కానీ తొలిసారిగా ఈ పగ్గాలందుకోనున్నారు భారత అటవీ శాఖ అధికారిణి డాక్టర్ సొనాలీ ఘోష్. ఈ ఘనత సాధించిన తొలి మహిళగా చరిత్రకెక్కారు.

**ఆమె ప్రమేయంతో...** మన దేశంలోని సుప్రసిద్ధ జాతీయ ఉద్యానవనాల్లో కజిరంగా నేషనల్ పార్క్ ఒకటి. దేశంలోనే సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉన్న రెండో నేషనల్ పార్క్ ఇది. అసోంలోని బ్రహ్మపుత్ర నది ఒడ్డున 430 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న ఈ జాతీయ పార్కు, ఒంటి కొమ్ము ఖడ్గమృగాలకు నెలవు. ప్రపంచ వ్యాప్తంగా మూడింట రెండు వంతుల ఒంటి కొమ్ము ఖడ్గ మృగాలు ఇక్కడ ఉన్నట్లు ఖడ్గ మృగాల జనగణన నివేదికలు చెబుతున్నాయి. అయితే ఇది ఇప్పటి మాట. ఒక్కసారి 118 ఏళ్ల వెనక్కి వెళ్తే.. 1904లో ఈ ఖడ్గ మృగాల సంఖ్య శూన్యం. అప్పటి భారత వైస్రాయ్ లార్డ్ కర్జన్ భార్య మేరీ కర్జన్. ఆ సమయంలో కజిరంగాను సందర్శించడంతో.. వేటగాళ్ల వల్లే ఈ ఖడ్గ మృగాలు అంతరించిపోయాయన్న విషయం తెలుసుకన్నారు. దీంతో ఈ విషయాన్ని ఆమె తన భర్త లార్డ్ కర్జన్‌తో చెప్పడం.. ఆయన చొరవ తీసుకోవడంతో 1908లో దీన్ని రిజర్వ్ ఫారెస్ట్‌గా ప్రకటించారు. 1974లో జాతీయ ఉద్యానవనంగా హోదాను అందుకున్న కజిరంగాను 1985లో ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించింది.

**అడవులపై ప్రేమతో...** ఇలా గత 118 ఏళ్లుగా ఒక్కో ఘనతను అందుకుంటూ వచ్చిన ఈ జాతీయ ఉద్యానవనానికి ఇన్నేళ్లుగా పురుషులే అటవీ అధికారులుగా ఉన్నారు. ఇకపై ఆ బాధ్యతల్ని ప్రముఖ మహిళా ఐఎఫ్ఎస్ ఆఫీసర్ డాక్టర్ సొనాలీ ఘోష్ అందుకోనున్నారు. తద్వారా ఈ జాతీయ ఉద్యానవనానికి తొలి మహిళా ఫీల్డ్ డైరెక్టర్‌గా చరిత్ర సృష్టించనున్నారామె. ఆర్మీ కుటుంబంలో పుట్టి పెరిగిన సొనాలీ.. తన తండ్రి ఉద్యోగ రీత్యా చిన్నతనం నుంచి అటవీ ప్రాంతాల్లో ఎక్కువగా గడిపారు. దీంతో ప్రకృతి, వన్యప్రాణి సంరక్షణపై ప్రేమను పెంచుకున్నారు. ఈ మక్కువతోనే వన్యప్రాణి సంరక్షణ, అటవీ శాఖలోనే తన కెరీర్‌ను వెతుక్కోవాలనుకున్న ఆమె. అటవీ, వన్యప్రాణి శాస్త్రం ప్రధాన సబ్జెక్టులుగా పిజి పూర్తి చేశారు. 'ఎన్విరాన్‌మెంటల్ లా' విభాగంలో పిజి డిప్లొమా చేశాక.. ఇండో-భూటాన్ భూభాగంలో విస్తరించి ఉన్న మానస్ నేషనల్ పార్క్‌లోని పులుల సంరక్షణకు రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీ ఎంతవరకు ఉపయోగపడుతుందన్న అంశంపై పరిశోధనలు చేసి డాక్టరేట్ పొందారు. ఇక 2000-2003 ఐఎఫ్ఎస్ బ్యాచ్ టాపర్‌గా నిలిచిన సొనాలీ.. అసోం రాష్ట్ర జూ డివిజన్, కజిరంగా నేషనల్ పార్క్ పరిధిలోని అడవులకు అసిస్టెంట్ కన్జర్వేటర్‌గా తొలి బాధ్యతలు అందుకున్నారు.

**వివిధ హోదాల్లో....** తన 23 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో.. వివిధ హోదాల్లో విధులు నిర్వర్తించారు సొనాలీ. 'సెంట్రల్ జూనియర్ అథారిటీకి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (డిఐజి)గా, స్వచ్ఛ భారత్ మిషన్'కి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించిన ఆమె. ఢిల్లీలోని నేషనల్ జూలాజికల్ పార్క్ డైరెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుతం గువహటి 'చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్' హోదాలో కొనసాగుతోన్న ఆమె. కజిరంగా నేషనల్ పార్ ఫీల్డ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. . ఈ క్రమంలో వన్యప్రాణి పర్యాటకానికి సంబంధించినకార్యక్రమాలు నిర్వహించడం, వన్యప్రాణి సందర్శన, పర్యటకాన్ని ప్రోత్సహించడం, సందర్శకుల అనుమతులు.. వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. గత కొన్నేళ్లుగా అటవీ శాఖలో మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతుండడం మంచి పరిణామం అంటున్నారామె.



**అది మంచి పరిణామం !..**2000లో నేను విధుల్లో చేరినప్పుడు మహిళా ఐఎఫ్ఎస్ ఆఫీసర్ల సంఖ్య వంద కంటే తక్కువగా ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా ఈ రంగాన్ని ఎంచుకునే మహిళలు పెరుగుతున్నారు. అయితే ఈ రంగంలో మహిళలు ఇంటిని-పనిని సమన్వయం చేసుకోవడం కష్టమే. ఈ విషయంలో నేనూ పలు సవాళ్లను ఎదుర్కొన్నా.ఎందుకంటే అడవుల్లో పిల్లల కోసం వైద్య, విద్యా సదుపాయాలు ఉండవు. పసి పిల్లల్ని చూసుకోవడానికి క్రెచ్ లాంటి వసతులు కూడా తక్కువే! నేను విధుల్లో చేరిన కొత్తలో అయితే బాత్‌రూమ్స్/ టాయింలెట్స్ సదుపాయాల్లేక పలు ఇబ్బందులు ఎదుర్కొన్నా. నిజానికి ఈ పరిస్థితుల్లో క్రమంగా మార్పులొస్తున్నాయి. కానీ వర్క్-లైఫ్ బ్యాలన్స్ చేసుకోవడానికి కావాల్సిన సదుపాయాలన్నీ సమకూరితే.. పురుషులతో సమానంగా మహిళలూ ఈ రంగంలో రాణించగలరు. అంతేకాదు. అటవీ వాతావరణంలో పెరిగిన పిల్లలు జీవితానికి సంబంధించిన బోలెడన్ని విషయాలు నేర్చుకోగలుగుతారు. అవి వారికి వ్యక్తిగతంగానే కాదు. కెరీర్‌లోనూ దూసుకుపోయేలా సహాయపడతాయి అంటోన్న సొనాలీ. ఎంచుకున్న రంగమేదైనా మనసు పెట్టి పనిచేస్తే ఎదురే ఉండదంటున్నారు. వన్యప్రాణి సంరక్షణ, అటవీ పరిరక్షణపై ఆయా వేదికలపై ప్రసంగాలు కూడా ఇస్తుంటారీ ఐఎఫ్ఎస్ ఆఫీసర్. ❑

## చెలి చిట్కా

వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపోతుంది. ❑

# శరీరం దృఢంగా..




ప్లాంక్స్.. సులువుగా చేయగలిగే వ్యాయామం. దీంతో శరీరం దృఢంగా మారుతుంది. ప్లాంక్స్ చేయడం మొదట్లో కష్టంగా అనిపించినప్పటికీ రోజూ సాధన చేయడం వల్ల లాభాలు చాలానే.. అవేమిటంటే...

- భుజాలు, చేతులు బలంగా తయారవుతాయి. చక్కని ఆకృతిని పొందుతాయి.
- ఎముకలు, కీళ్లు, కండరాల స్థానంలో మార్పు రాదు.
- ప్లాంక్ చేస్తే వెన్ను కండరాలు బలోపేతం అవుతాయి. వెన్ను నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- రోజూ ప్లాంక్స్ చేస్తే అదనపు క్యాలరీలు ఖర్చవుతాయి. జీవక్రియరేటు పెరుగుతుంది.
- కండరాల అలసట, ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. ❑

# పట్టు చీరెపై మరక సులువుగా..

పండగలకు వేడుకలకు వ్రత మూహూర్తాలకు పట్టు చీరెలు కట్టందే గడవదు. కానీ వాటిపై ఏవైనా మరకలు పడితే మాత్రం మనసు చివుక్కుమంటుంది. వాటిని సలువుగా తొలగించే చిట్కాలివి.



- పట్టు వస్త్రాల మీద చాక్లెట్ మరకలు పడితే గోరువెచ్చని నీళ్లలో జాడించి ఉతికితే పోతాయి. పెరుగు, వెన్న వంటి మరకలు పడితే మాత్రం మరకపై ఒక చుక్క కార్బన్ టెట్రాక్లోరైడ్‌ను వేసి ఉతకాలి.
- కాఫీ, టీలు పడితే పట్టు వస్త్రంపై మరక ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. ఇలాంటప్పుడు కార్బన్ ట్రెటాక్లోరైడ్‌ను అద్ది ఆపై ఉతికితే మరకలు పోతాయి. అప్పటికీ పోకపోతే చన్నీటిలో కొద్దిగా హైడ్రోజన్ పెరాక్సైడ్ ఆ నీటిలో ఉతికితే సరి.
- అసలే వర్షాకాలం. పేరంటానికో, ఏదైనా కార్యక్రమానికో రోడ్డుపై నడిస్తే.. బురద మరకలు అంటడం ఖాయం. వీటిని వదిలించడానికి కాస్త షాంపూ చాలు. అదే షూ పాలిష్ మరకలు పడితే కొద్దిగా లిక్విడ్ డిటర్జెంట్ వేసి రుద్దాలి. ఆపై రబ్బింగ్ ఆల్కహాల్ వేసి మరోసారి మృదువుగా ఉతికి ఆరేయాలి.
- పట్టు వాటిమీద ఇంక్ లేదా లిప్‌స్టిక్ డిటర్జెంట్ మరకలు పడితే ఆ భాగంలో పేపర్ టవల్‌ను ఉంచి వెనుక నుంచి డ్రైక్లీనింగ్ ద్రావణం లేదా ఆల్కహాల్ రాయండి. మరక పూర్తిగా పోయేవరకు నీటిని వాడకూడదు. అదే నెయిల్ పాలిష్ పడితే అసిటోన్‌లో ముంచితే సరిపోతుంది. ❑

# నువ్వులతో జ్ఞాపకశక్తి

పిల్లల్ని స్కూలుకి, ఆయన్ని ఆఫీసుకి పంపాలి. ఈ హడావుడిలో ఏ వస్తువు ఎక్కడ పెట్టామో మర్చిపోతాం. అంతే కాదు, రేపు బాబు స్కూలుకి వెళ్లేప్పుడు గుర్తుపెట్టుకుని మరీ పెన్సిల్ బాక్సు ఇవ్వాలనుకుంటాం. కానీ, ఆ ధ్యాసే ఉండదు. మన ఇంట్లో దొరికే నువ్వుల్లో ఆరోగ్యకరమైన విటమిన్లెన్నో ఉన్నాయి. వీటిని రోజువారీ ఆహారంలో తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి సహ పలురకాల ఆరోగ్యకరమైన ప్రయోజనాలు న్నాయి.



అవేంటో తెలుసుకుందాం...

**బరువు తగ్గించే :** నువ్వుల్లో ఉండే లిగ్నాన్స్ బరువుని తగ్గిస్తాయి. హార్మోన్ల పని తీరుని మెరుగు పరిచి చెడు కొవ్వుని పెరగుండా చేస్తాయి.

**జీర్ణశక్తిని పెంచి...** వీటిల్లోని పీచు జీర్ణశక్తిని పెంచుతుంది. పేగు కదలికల్ని సులభం చేస్తుంది. కడుపు నిండిన భావన కలిగించి అతిగా తినకుండా చేస్తాయి. వీటిలో ఉండే విటమిన్ ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచు తుంది.

**మెదడుకి మేలు..** వీటిలో మెగ్నీషియం ఎక్కువ ఇది మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. జ్ఞా పకశక్తిని నాడీవ్యవస్థ పని తీరునీ మెరుగుపరుస్తుంది.

**గుండెకు ఆరోగ్యం....** వీటిఓ ఒమోగా 3ఫాటీ యాసిడ్లు ఎండుగా ఉంటాయి . ఇవి కొలెస్ట్రాల్‌ని కరిగించడమే కాకుండా, శరీరంలో చెడు కొవ్వుని పెరగకుండా చూస్తాయి. 5. రోగ నిరోధకశక్తి.. నువ్వులోని జింక్ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి శరీరానికి వ్యాధులో పోరాడశక్తినిస్తుంది. ❑

# క్యారట్ మూంగ్‌దాల్ సలాడ్



పచ్చిగా, కచ్చాపచ్చాగా, ఉడికించి.. ఎలా తిన్నా టేస్టీగానే ఉంటుంది. క్యారట్ అందుకే కరకరల క్యారట్‌ను మరింత రుచిగా ఇలా కూడా వండుకోవచ్చు.

**తయారీకి కావల్సినవి :** క్యారట్ తురుము-కప్పు, పెసరపప్పు-పావు కప్పు, పచ్చికొబ్బరి తురుము-రెండు టేబుల్ స్పూన్లు, పచ్చిమిర్చితరుగు-రెండు టీస్పూన్లు, నిమ్మరసం-రెండు టీస్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, కొత్తిమీర తరుగు-టేబుల్ స్పూను.

**తయారీ విధానం :** పెసరపప్పుని శుభ్రంగా కడిగి గంటసేపరు నానబెట్టుకోవాలి. నానిన పప్పులోనీళ్లు పంపేసి పప్పుని పెద్ద గిన్నెలో వేయాలి. ఈ పప్పులో క్యారట్ తురుము, కొబ్బరి, పిచ్చిమిర్చి తురుము, నిమ్మరసం, ఉప్పువేసి చక్కగా కలపాలి. చివరిగా కొత్తిమీర తరుగుతో వేసి సర్వ్ చేసుకోవాలి. ❑

# ఏది ఎక్కువ పుణ్యమంటే..

ఒక రోజు వశిష్ఠుడు విశ్వామిత్రుడి ఆశ్రమానికి వచ్చాడు. చాలాసేపు ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాక అతడు తిరిగి వెళ్లేటప్పుడు కలకాలం గుర్తుండే కానుక సమర్పించాలని తన వెయ్యేళ్ల తపశ్శక్తిని ధారపోశాడు విశ్వామిత్రుడు. కొన్నాళ్లకు తన ఆశ్రమానికి విశ్వామిత్రుడు రాగా సకల ఉపచారాలూ చేశాడు వశిష్ఠుడు. పుణ్యానికి సంబంధించిన విషయాలు మాత్రం కొద్దిసేపే మాట్లాడుకున్నారు. వీడ్కోలు సమయంలో అందాకా తాము మాట్లాడుకున్న మంచి విషయాల పుణ్య ఫలాన్ని బహుమానంగా ఇస్తున్నట్టు చెప్పాడు వశిష్ఠుడు. విశ్వామిత్రుడు చిన్నబోయాడు. తానుకానుకగా ఇచ్చిన వెయ్యేళ్ల తపఃఫలానికి బదులు కొద్దిసేపు మాట్లాడుకున్న మంచి మాటల పుణ్యఫలం సాటి రాదుగా అనుకుని, ఆ మాటే అడిగాడు విశ్వామిత్రుడు. వాదన పెరిగి, ఏది గొప్పదో తెలుసుకోవడానికి ఇద్దరూ బ్రహ్మవద్దకు వెళ్లారు. ఆయన విష్ణువు వద్దకు వెళ్లమన్నాడు. విష్ణువు, పరమశివుడే సరైన సమాధానం చెప్పగలడన్నాడు. శివుడేమో పాతాళంలో ఉన్న ఆదిశేషుడు తప్ప మరెవరూ చెప్పలేరని అక్కడికి పంపాడు. సందేహాన్ని తీర్చాలంటే కొంత వ్యవధి కావాలని, అప్పటివరకు తాను మోస్తున్న భూలోకాన్ని ఇద్దరిలో ఎవరో ఒకరు మోయాలంటూ షరతు పెట్టాడు ఆదిశేషుడు. తలపై పెట్టుకుంటే బరువు కనుక గగనంలో నిలబెట్టగలిగితే మంచిదని సలహా ఇచ్చాడు. వెంటనే విశ్వామిత్రుడు 'నా వేయి సంవత్సరాల తపఃఫలాన్ని ధారపోస్తాను. ఆ తపశక్తితో ఈ భూమి ఆకాశంలో నిలబడుగాక అన్నాడు. కానీ భూమిలో చలనం లేదు. అప్పుడు వశిష్ఠుడు ' ఒక పూట సమయంలో మేం చర్చించిన ఆధ్యాత్మిక విషయాల వలన కలిగిన పుణ్యఫలం ధారుపోస్తున్నాను. ఆ శక్తితో భూమి ఆకాశంలో నిబడాలని కోరుకుంటున్నాను అన్నాడు. అంతే ఆదిశేషుని తలపై ఉన్న భూమి ఆకాశంలో తేలుతూ నిలబడింది. కాసేపయ్యాక ఆదిశేషుడు తిరిగి భూమిని తన తలపై పెట్టుకుని మీరిద్దరూ ఇక వెళ్లవచ్చు అన్నాడు. వెయ్యేళ్ల తపశ్శక్తి కంటే కొద్దిసేపటి మంచి మాటల పుణ్యఫలమే గొప్పదని గ్రహించారు. మంచి మాటల ప్రభావం గొప్పదంటూ రామానుజులు చెప్పిన కథ ఇది. ❑

ఆధ్యాత్మికం

# మనసుకి నచ్చినట్టుగా ..

మారిన జీవనశైలి పెరిగిన అంతర్జాల వినియోగం.. భార్యాభర్తలు కలిసి గడిపే సమయాన్ని తగ్గిస్తోందంటున్నాయి పలు అధ్యయనాలు. ఆ ఇబ్బందుల్ని అధిగమించి సంసారాన్ని సంతోషంగా సాగేలా చేయాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.



❖ ఆలుమగలు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తే కానీ ఇల్లు గడవని రోజులు.. దాంతో మిగిలిన సమయాన్ని కుటుంబ బాధ్యతల నిర్వహణ, పిల్లల పెంపకం వంటి వాటికోసమే కేటాయించాల్సిన పరిస్థితి. ఈ ఇబ్బంది మీకూ ఉందా! అయితే, పనుల పంపకంతో కాస్త వెసులువాటు తీసుకోండి. ఇంట్లో ఎవరి పని వారు పూర్తి చేసుకోవాలన్న నిబంధన తీసుకురండి. అంటే ఉదయాన్నే వేసుకోవాల్సిన దుస్తులను ముందు రోజే ఎవరికివారు తీసి పెట్టుకోవడం, షూస్ పాలిష్ చేసుకోవడం వంటివన్న మాట. వీటితో మీకు కొంత తీరిక చిక్కుతుంది.

❖. ఇద్దరికీ కాస్త సమయం దొరికిందంటే చాలు.. ఫోనులు మాట్లాడటం, వీడియోలు చూస్తూ గడిపేయడం చేస్తున్నారా? దీనివల్ల ఇలా ఎవరికివారే పర్చువల్ ప్రపంచంలో మునిగి తేలుతుంటే మీ ఇద్దరి సంతోషం కోసం సమయందొరకదు. మీరు మాత్రమే ఉన్నప్పుడు ఓ అరగంటైనా ఫోనుల్ని, టీవిల్ని ఆపేసి మనసు విప్పి మాట్లాడుకోండి. ఆ టైమ్ మీ మధ్య అభతద్రను దూరం చేస్తుంది. ఆనందనంగా గడిపేందుకు బాటలు వేస్తుంది.

❖ మీ కోసం కేటాయించుకునే సమయం ఎంతో ఎప్పుడైనా గమనించుకున్నారా? అయినా అసలు అలా ప్రత్యేకంగా ఎందుకు కేటాయించుకోవాలి? ఇంక ఇంట్లో కలిసే ఉంటాం కదా అనేయకండి. మనసుకి నచ్చినవారితో మాట పంచుకోవడానికీ, ఏకాంతంగా గడపడానికి కొంత సమయం ఉంటేనే ఒకరికి ఒకరు తోడుగా ఉన్నామన్న భావన ఉంటుంది. లేదంటే ఒంటరితనం ఒత్తిడిని కలుగజేస్తుంది. అసహనానికి గురి చేస్తుంది. అలానే ఏం చేసినా ఎవరికి వారు కాకుండా ఇద్దరూకలిసి చేయండి కలిసి నడవండి. కాఫీ తాగుతూ కబుర్లు చెప్పుకోండి. టివినే చూస్తున్నా.. సరదాగా ఆ సమయాన్ని వినియోగించుకోండి. అలా చేస్తుంటే మీ మధ్య దూరం పెరగదు. ❑

# ఆరోగ్య గుణాలు మెండుగా..



తీపి కోసం చక్కెరకు ప్రత్యామ్నా యంగా బెల్లం వాడుతాం. ఆరోగ్య గుణాలు మెండుగా ఉండే బెల్లం సత్వరమే శక్తి నివ్వడమే కాదు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బెల్లం తినడంవల్ల కలిగేప్రయోజనాలివి..

- బెల్లం జీర్ణాశయంలోని ఎంజైమ్‌లను ఉత్తేజం చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చూస్తుంది.
- కాలేయంలోని విషపదార్థాలను తొలగిస్తుంది. ఒంట్లోని మలినాలను బయటకు పంపుతుంది. సత్వర శక్తినిస్తుంది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు. జింక్, సెలీనియం వంటి లవణాలు ఫ్రీరాడికల్స్‌ను బయటకు పంపుతాయి.
- మహిళలు రోజూ కొద్దిగా బెల్లం తింటే నెలసరి సమయంలో వచ్చే పొత్తికడుపులో నొప్పి, పోస్ట్ మోనోపాజ్ లక్షణాలు తగ్గిపోతాయి.
- బెల్లంలో అధిక మోతాదులో ఉండే ఐరన్, ఫోలిక్ ఆమ్లం రక్తహీనత సమస్యను తగ్గిస్తాయి. ముఖ్యంగా గర్భిణులకు బెల్లం అన్ని విధాలా మేలు చేస్తుంది.
- వేడినీళ్లలో బెల్లం వేసుకొని తాగితే ఈ సీజన్ తరచుగా వేధించే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది. బెల్లం తింటే ఒళ్లు వెచ్చగా ఉంటుంది. ❑

# బంగ్లాదేశ్‌పై న్యూజిలాండ్ విజయం

## సిరీస్ కైవసం!

**మిర్పూర్:** వన్డే ప్రపంచకప్ ముందు బంగ్లాదేశ్ పర్యటనను న్యూజిలాండ్ విజయంతో ముగించింది. మూడు వన్డేల సిరీస్‌ను 2,0తో సొంతం చేసుకుంది. మంగళవారం జరిగిన ఆఖరి వన్డేలో న్యూజిలాండ్ 7 వికెట్ల తేడాతో ఆతిథ్య బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 34.3 ఓవర్లలో 171 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ నజ్ముల్ హొస్సెన్ షాంటో ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే నాలుగు వికెట్లతో బంగ్లాదేశ్ పతనాన్ని శాసించగా, కోల్ మెక్‌కోనిక్, ట్రెంట్ బౌల్ట్ రెండేసి వికెట్లు తీసారు. లూకీ ఫెర్గూసన్, రచిన్ రవీంద్ర తలో వికెట్



తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన న్యూజిలాండ్ 34.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసి సునాయాసంగా విజయాన్నందుకుంది. విల్‌యంగ్, హెన్రీ నికోల్స్ హాఫ్ సెంచరీలతో రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో షోరిపుల్ ఇస్లామ్ రెండు వికెట్లు తీయగా నసుమ్ అమ్మద్ తలో వికెట్ తీసారు. హాఫ్ సెంచరీతో పాటు రెండు కీలక క్యాచ్‌లు అందుకున్న విల్ యంగ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కగా హెన్రీ నికోల్స్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు వరించింది. ఈ సిరీస్ తొలి వన్డే వర్షం కారణంగా రద్దవగా రెండో వన్డేలో న్యూజిలాండ్ 86 పరుగుల తేడాతో గెలుపొందింది. బంగ్లాదేశ్ నుంచి నేరుగా న్యూజిలాండ్ వన్డే ప్రపంచకప్ కోసం భారత్‌కు రానుంది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానం వేదికగా పాకిస్థాన్‌తో ప్రపంచకప్ వామప్ మ్యాచ్ ఆడనుంది. ఉప్పల్‌లో జరగనున్న ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులకు అనుమతి లేదు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో సెక్యూరిటీ కల్పించలేమని పోలీసులు సమాచారం ఇవ్వడంతో హెచ్‌సిఎ ప్రేక్షకులు లేకుండా మ్యాచ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. కేన్ విలియమ్సన్ సారథ్యంలోనే న్యూజిలాండ్ వన్డే ప్రపంచకప్ బరిలోకి దిగనుంది. బంగ్లాదేశ్ పర్యటనకు దూరంగా ఉన్న అతను భారత్‌లో జట్టుతో కలవనున్నాడు. న్యూజిలాండ్ వరల్డ్ కప్ టీమ్: కేన్ విలియమ్సన్, ట్రెంట్ బౌల్ట్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, టామ్ లాథమ్, డారిల్ మిచెల్, జిమ్మీ నీషమ్, గ్లేన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, ఇష్ సోదీ, టీమ్ సౌథీ, విల్‌యంగ్.




# ఆసియా క్రీడల్లో భారత్‌కు మరో స్వర్ణం

## ఈక్వెస్ట్రియన్‌లో బంగారు పతకం

**హాంగ్‌ఝౌ:** ఆసియా క్రీడల్లో ఈక్వెస్ట్రియన్ విభాగంలో భారత్ బంగారు పతకం సాధించింది. 41 యేళ్ల తర్వాత తొలిసారి ఈక్వెస్ట్రియన్‌లో భారత్ బంగారు పతకం కైవసం చేసుకోవడం గమనార్హం. సుదీప్తి హాజెలా, హృదయ్ విపుల్, అనూష్ గార్వాలా, దివ్యకృతి సింగ్‌లతో కూడిన భారత బృందం ఈక్వెస్ట్రియన్‌లో భారత్‌కి నాలుగో గోల్డ్‌మెడల్. మిగిలిన మూడు బంగారు పతకాలు 1982 ఆసియా క్రీడల్లో గెలుచుకోవడం విశేషం. మరోవైపు సెయిలింగ్‌లో భారత్ పతకాలవేట కొనసాగుతోంది. ఇప్పటికే సెయిలింగ్‌లో నేహా ఠాకూర్ రజత పతకం గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సెయిలింగ్‌లోనే మరో రెండు పతకాలు భారత్ ఖాతాలో చేరాయి. పురుషుల విభాగంలో రెండు కాంస్య పతకాలు దక్కాయి. ఎబాద్ అలీ ఆర్ఎస్ ఎక్స్ కేటగిరీలో విష్ణు శరవణన్ ఐఎల్‌సిఎ విభాగంలో విష్ణు శరవణన్ కాంస్య పతకాలు సాధించారు. భారత బాక్సర్ సచిన్ అదరగొట్టేశాడు. దీంతో రెండో రౌండ్‌లోకి ఎంటరయ్యాడు. 57 కేజీల విభాగంలో ఇండోనేషియాకు చెందిన అస్రి ఉదిన్‌పై 5,0 ఆధిక్యంతో విజయం సాధించాడు. ఇక 92 కేజీల విభాగంలో 16వ రౌండ్‌లో కర్గిస్తాన్ బాక్సర్ ఒమర్‌బెక్‌తో భారత బాక్సర్ నరేంద్ర తలపడేందుకు సిద్ధమవుతున్నాడు. మరోవైపు ఈ స్పోర్ట్స్‌లో భారత ద్వయం అయాన్ బిస్వాస్, మయాంక్ అగర్వాల్ స్ట్రీట్ ఫైటర్ నాకౌట్ రౌండ్ల నుంచి ఎలిమినేట్ అయ్యారు. టెన్నిస్‌లో సుమిత్ నగల్ మూడో రౌండ్‌లో తలపడుతున్నారు.

# వన్డే ప్రపంచకప్ జట్టును ప్రకటించిన శ్రీలంక

## స్టార్ ఆల్‌రౌండర్ దూరం

**కొలంబో:** శ్రీలంక ఎట్టకేలకు వన్డే ప్రపంచకప్ జట్టును ప్రకటించింది. మరో రెండు రోజుల్లో గడువు ముగుస్తుందనగా డాసున్ శనక కెప్టెన్‌గా 15 మందితో కూడిన జట్టు వివరాలను వెల్లడించింది. కుశాల్ మెండిస్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. చమిక కరుణరత్నెను ట్రావెలింగ్ రిజర్వ్‌గా ఎంపిక చేశారు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న ఆల్‌రౌండర్ వానిందు హసరంగను వన్డే ప్రపంచకప్ జట్టుకు ఎంపిక చేయలేదు. శ్రీలంక ప్రీమియర్ లీగ్‌లో గాయపడిన అతడు త్వరలో శస్త్రచికిత్స చేయించుకునే అవకాశముంది. హసరంగ లేకపోవడం శ్రీలంకకు గట్టిదెబ్బగానే చెప్పవచ్చు. ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో అతడు 7 మ్యాచుల్లో 22 వికెట్లు పడగొట్టి లంక ప్రపంచకప్‌కు అర్హత సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. పేసర్ దుష్మంత చమీరా భుజం గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో వరల్డ్ కప్‌కు దూరమయ్యాడు. ఇదిలా ఉండగా ప్రపంచకప్‌లో పోటీపడే 10 జట్లతో ఇప్పటివరకు శ్రీలంకతో కలిపి తొమ్మిది దేశాలు తమ జట్లను ప్రకటించాయి. బంగ్లాదేశ్ ఒక్కటే ఇంకా జట్టును ప్రకటించలేదు. సెప్టెంబరు 28 వరకు గడువు ఉంది. డాసున్ శనక, కుశాల్ మెండిస్, కుశాల్ పెరీరా, పాథుమ్ నిశాంక, దిముత్ కరుణరత్నె, సదీర సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ డి సిల్వా, దుషన్ హేమంత, మహీశ్ తీక్షణ, దునిత్ వెల్లలాగె, మతీశా పతిరన, లహిరు కుమార, దిల్షాన్ మధుశంక.

# నం.1 ర్యాంక్‌తో మాకు కొమ్ములు రాలేదు

## - కెప్టెన్ రోహిత్ శర్మ

**రాజ్‌కోట్:** వన్డే ప్రపంచకప్ ముందు టీమిండియా నెంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం సానుకూలాంశమని కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే ఈ నెంబర్ వన్ ర్యాంక్‌తో జట్టుకు ఒరిగేదేమే లేదని, ప్రస్తుత కాలంలో ఉంటూ మంచి క్రికెట్ ఆడితేనే విజయం దక్కుతుందని అభిప్రాయపడ్డాడు. నెంబర్ వన్ ర్యాంక్‌తో తమకు ఏం కొమ్ములు రాలేదని పరోక్షంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డే నేపథ్యంలో మంగళవారం మీడియతో మాట్లాడిన రోహిత్ శర్మ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ప్రస్తుతం తమ జట్టులో 13 మంది ఆటగాళ్లే అందుబాటులో ఉన్నారని చెప్పిన రోహిత్ శర్మ అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో చాలా మంది ఆటగాళ్లు చివరి వన్డేకు దూరమయ్యారని తెలిపాడు. మా జట్టులో కొందరు అస్వస్థతకు గురయ్యారు. మరికొందరు వ్యక్తిగత కారణాలతో ఇంటికివెళ్లారు. కొందరికి ప్రపంచకప్ నేపథ్యంలో రెస్ట్ ఇచ్చాం. దాంతో మూడో వన్డేకు 13 మంది ఆటగాళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నారు. రవిచంద్రన్ అశ్విన్ సీనియర్ ప్లేయర్. అతని అనుభవాన్ని ఉపయోగించుకునేందుకు మేం ఎప్పుడూ సిద్ధం ఉంటాం. అతను అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. బౌలింగ్‌లో వేరియేషన్స్ కూడా చూపిస్తున్నాడు. అవకాశం ఉంటే అతను ప్రపంచకప్ జట్టులోకి రావచ్చు. ప్రపంచకప్ టోర్నీకి బ్యాకప్స్ కూడా సిద్ధంగా ఉండటం మాకు కలిసొచ్చే అంశం. మెగా టోర్నీకి ముందు నెంబర్ వన్ ర్యాంక్ అందుకోవడం టీమిండియాకు సానుకూలాంశం. అయితే దీని వల్ల జట్టుకు ఒరిగేదీ ఏం లేదు. ప్రస్తుత కాలంలో ఉంటూ మంచి క్రికెట్ ఆడితేనే విజయం దక్కుతుంది. నెంబర్ ట్యాగ్‌తో వచ్చే ఉపయోగం ఏం లేదు అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను



ఇప్పటికే 2,0తో కైవసం చేసుకున్న టీమిండియా క్లీన్ స్వీప్‌పై కన్నేసింది. చివరి వన్డేలో విజయం సాధించి సిరీస్‌ను 3,0తో క్లీన్ స్వీప్ చేస్తే టీమిండియా అరుదైన ఘనతను సొంతం చేసుకుంటుంది. ఆసీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన జట్టుగా చరిత్రకెక్కుతుంది. తొలి రెండు వన్డేలకు దూరంగా ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఈ మ్యాచ్‌తో రీఎంట్రీ ఇవ్వనుండగా శుభ్‌మన్‌గిల్, మహ్మద్ షమీ, శార్దూల్ ఠాకూర్, హార్దిక్ పాండ్యాలకు రెస్ట్ ఇచ్చారు. రుతురాజ్ గ్వైక్వాడ్ సైతం వ్యక్తిగత కారణాలతో ఇంటికి వెళ్లిపోయాడు. దాంతో 13 మంది ఆటగాళ్లు మాత్రమే ఈ మ్యాచ్‌కు అందుబాటులో ఉన్నారు.



# 10 వేల మంది ఉన్న స్టేడియంలో పోయిన ఫోన్

## అయినా కనిపెట్టిన వలంటీర్లు

**హాంగ్‌ఝౌ:** పోగొట్టుకున్న ఫోన్ దొరకడం అంటే చాలా కష్టమే! అదీనూ స్విచాఫ్ చేసిన ఫోన్ రద్దీ ప్రదేశాల్లో పోతే ఇక దానిపై ఆశలు వదులుకోవాల్సిందే. చైనాలోని హాంగ్ ఝౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో ఓ క్రీడాకారిణికి ఇలాంటి పరిస్థితే ఎదురైంది. 10వేల మంది ఉన్న స్టేడియంలో ఆమె తన మొబైల్ ఫోన్ పోగొట్టుకుంది. అయితే అదృష్టమేమంటే ఆ ఫోన్ ఆమెకు దొరికింది. ఆసియా గేమ్స్ వాలంటీర్లు ఎంతో కష్ట పడి 24 గంటల్లోనే ఆమె ఫోన్‌ను కనిపెట్టేశారు. హాంకాంగ్‌కు చెందిన 12 యేళ్ల చెస్ క్రీడాకారిణి లియు తియాన్ యి హాంగ్‌ఝౌలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో పాల్గొంది. టోర్నీలో పాల్గొనేందుకు స్టేడియంకు వచ్చిన లియు తన ఫోన్‌ను పోగొట్టుకుంది. పైగా అది స్విచ్చాఫ్ చేసి ఉంది. దీంతో ఈ విషయాన్ని నిర్వాహకులకు చెప్పింది. దీంతో టోర్నీలు పూర్తయిన తర్వాత వలంటీర్లు ఫోన్ కోసం వెతికారు. 10వేల సీట్ల సామర్థ్యం, 5,23000 చదరపు మీటర్ల విస్తీర్ణం గల స్టేడియంలో అణువణువు గాలించారు. సీట్ల వద్ద ఏర్పాటు చేసిన వేలాది వ్యర్థాల బ్యాగుల్లో రాత్రంతా వెతికారు. చివరకు ఓ బ్యాగులో లియు ఫోన్‌ను గుర్తించి ఆమెకు అందచేశారు. ఈ విషయాన్ని ఆసియా గేమ్స్ తన అధికారిక ఖాతాలో వెల్లడించింది. అసాధ్యమనుకున్న ఈ పనిని తమ వాలంటీర్లు 24 గంటల్లోనే పూర్తి చేసి ఆ క్రీడాకారిణి ఫోన్‌ను కనిపెట్టారని వారిని ప్రశంసించింది. ప్రస్తుతం ఈ పోస్టు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. సెప్టెంబరు 23 నుంచి మొదలైన ఆసియా క్రీడలు అక్టోబరు 8వ తేదీ వరకు కొనసాగనున్నాయి. 45 దేశాల నుంచి దాదాపు 12 వేల మందికిపైగా అథ్లెట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ మెగా టోర్నీలో భారత్ పతకాల వేట కొనసాగిస్తోంది.

# వాణిజ్యం


# 10వేల కోట్లకుపైగా విదేశీ నిధుల ఉపసంహరణ!

**ముంబై, సెప్టెంబరు 26:** భారత్ ఈక్విటీల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు డబ్బులు వెనక్కి తీసుకుంటున్నారు. సెప్టెంబరు మొదటి మూడు వారాల్లోనే విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) మన మార్కెట్ల నుంచి రూ.10వేల కోట్లకుపైగా నిధులను ఉపసంహరించుకున్నారు. అమెరికాలో వడ్డీ రేట్లు పెరగడం, మాంద్యం భయాలు, దేశీయంగా కంపెనీల షేర్లు ప్రీమియంలో ఉండడం వంటి అంశాలు ఎఫ్‌పిఐ అమ్మకాలకు కారణం. గడచిన ఆరు నెలల్లో మార్చి నుంచి ఆగస్టు మధ్య ఎఫ్‌పిఐలు వరుసగా కొనుగోళ్లను కొనసాగించారు. ఈ మధ్య కాలంలో మొత్తం రూ.1.74 లక్షల కోట్లకు విదేశీ ఇన్వెస్టర్లు పెట్టుబడి పెట్టారు. భారత్ ఆర్థిక వృద్ధిలో అవకాశాలు, షేర్లు ఆకర్షణీయంగా ఉండడం, ప్రభుత్వ సంస్కరణలు విదేశీ పెట్టుబడులకు మద్దతిస్తున్నాయి. ఇటీవల కొంత అమ్మకాల ధోరణి కనిపించినప్పటికీ వచ్చే నెలలో విదేశీ పెట్టుబడులు తిరిగి ఈక్విటీల్లోకి వస్తాయని కూడా గణాంకాలు వెల్లడించాయి. తాజా డిపాజటరీ గణాంకాల ప్రకారం, సెప్టెంబరులో ఇప్పటి వరకు రూ.10,164 కోట్ల విదేశీ నిధులు బయటకు వెళ్లాయి. గత వారంలో ఎఫ్‌పిఐలు రూ.4,700 కోట్లకుపైగా ఉపసంహరించబడ్డాయి. దీంతో ఈ యేడాది ఇప్పటి వరకు భారత్ ఈక్విటీల్లోకి వచ్చిన మొత్తం నిధులు రూ.1.25 లక్షల కోట్లుగా ఉన్నాయి. డెట్ మార్కెట్లోకి రూ.28,476 కోట్లకు చేరాయి. ముఖ్యంగా విదేశీ ఇన్వెస్టర్లు మైనింగ్, ఎనర్జీ, సర్వీసెస్, ఆయిల్, టెలి కమ్యూనికేషన్ రంగాల నుంచి నిధులు వెనక్కి తీసుకున్నారు. ఫైనాన్స్, కేపిటల్ ఫుడ్స్, కన్స్యూమర్ సర్వీసెస్, ఐటి, రియాల్టీ రంగాల్లో కొను గోళ్లు జరిగాయి.



# ఎక్స్ డివిడెండ్ స్టాక్‌గా 'మహారాష్ట్ర స్కూటర్స్'!

**ముంబై, సెప్టెంబరు 26:** ఇంతకు ముందు కరోనాతో అనేక వ్యాపారాలు కుదేలైనప్పటికీ, ప్రస్తుతం మంచి రాబడులను ప్రకటిస్తున్నాయి. దీంతో తమ పెట్టుబడి దారులకు కూడా తాము సంపాదించిన లాభాలను చాలా కంపెనీలు పంచుతూ వారిని ధనవంతులుగా మార్చేస్తున్నాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర స్కూటర్స్ కంపెనీ ఇన్వెస్టర్లకు అతిపెద్ద గుడ్‌న్యూస్ అందించింది. దీంతో ఈ కంపెనీ షేర్లపై పందెం కాసిన ఇన్వెస్టర్లు సంతోషంలో ఉన్నారు. కంపెనీఒక్కో షేరుపై రూ.110 డివిడెంట్ రూపంలో చెల్లించాలని నిర్ణయించింది. రానున్న వారం స్టాక్ మార్కెట్లలో కంపెనీ ఎక్స్ డివిడెంట్ స్టాక్‌గా ట్రేడ్ అవుతోంది. అందుకే చాలా మంది ఇన్వెస్టర్లు ఈ స్టాక్‌పై దృష్టి పెట్టారు. మహారాష్ట్ర స్కూటర్స్ రూ.10 ఫేస్ వాల్యూ కలిగిన ఒక్కో షేరుపై 1100 శాతం డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. అంటే అర్హులైన షేర్ హోల్డర్లకు ఒక్కో స్టాక్‌పై రూ.110 డివిడెండ్ అందనుంది. దీనికోసం కంపెనీ సెప్టెంబరు 15, 2023ను రికార్డు తేదీగా ప్రకటించింది. అంటే ఈ తేదీ నాటికి కంపెనీ రికార్డు బుక్‌లో పేరు ఉన్న ఏ పెట్టుబడిదారుడైనా ఒక్కో షేరుపై రూ.110 లాభాన్ని పొందుతారు. గత నెలలో కంపెనీ షేరు ధర దాదాపు 21శాతానికిపైగా పెరిగాయి. అదే 6 నెలల క్రితం ఈ కంపెనీలో షేర్లను కొనుగోలు చేసిన ఎవరైనా పెట్టుబడి దారులు ఇప్పటి వరకు తమ హోల్డింగ్‌లో 82శాతం లాభం పొందారు. ప్రస్తుతం కంపెనీ తన యేడాది గరిష్ఠస్థాయి అయిన రూ.7,799కి సమీపంలో ట్రేడయింది.




# స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ వేళల్లో మార్పులు!

**ముంబై, సెప్టెంబరు 26:** భారత్ స్టాక్ మార్కెట్లను అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో అనేక కీలక మార్పులకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం దేశంలో స్టాక్ మార్కెట్లపై అవగాహన పెరగడంతో చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు. దీనికి తోడు స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ రోజురోజుకు పెరుగుతోంది. కరోనా కాలం నుంచి ట్రేడర్ల సంఖ్య విపరీతంగా పెరిగిన విషయం విదితమే. అందుకే మార్కెట్ రెగ్యులేటర్ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో భారీ మార్పులు చేయడానికి సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో దేశంలోని అతిపెద్ద స్టాక్ ఎక్స్ఛేంజీ ఎన్ఎస్ఇ తన ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ సమయాన్ని పొడిగించే పనిలో ఉంది. ఈ ప్లాన్ అమలైతే ఎఫ్అండ్ఒ ఇన్వెస్టర్లు రోజులో ఎక్కువ గంటలు ట్రేడింగ్ చేయవచ్చు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అర్థరాత్రి వరకు ట్రేడింగ్ అనుమతించవచ్చని తెలుసోతనంది. ప్రస్తుతం మార్కెట్లు ఉదయం 9.15 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఈక్విటీ, డెరివేటివ్ సెగ్మెంట్లలో ట్రేడింగ్ జరుగుతున్నాయి. అయితే ఈ వేళల తర్వాత సాయంత్రం 6-9 వరకు ట్రేడింగ్ చేయవచ్చని ఎన్ఎస్ఇ సెబి ముందు ప్రతిపాదన ఉంచింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రారంభ సమయాన్ని అర్ధరాత్రి వరకు పొడిగించవచ్చని నివేదికలు చెబుతున్నాయి. అంటే ఎన్ఎస్ఇ ఎఫ్అండ్ఒ ట్రేడింగ్ సెషన్‌లో రాత్రి 11:30 వరకు పొడిగించాలని ఆలోచిస్తోంది. ఎన్ఎస్ఇ తన ప్రతిపాదనను ఆమోదం కోసం సెబికి పంపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎఫ్అండ్ఒ ట్రేడింగ్‌ను రాత్రి 11:55 వరకు, స్టాక్ ట్రేడింగ్‌ను సాయంత్రం 5 గంటల వరకు కొనసాగించేందుకు వీలుగా సెబి ఇప్పటికే నిబంధనలను రూపొందించింది. సాయంత్రం వేళల్లో ట్రేడింగ్ గురించి కొన్ని నెలలుగా బ్రోకర్లు, ఇతరులతో ఎన్ఎస్ఇ చర్చలు జరిపింది. ఈ క్రమంలో సాయంత్రం సెషన్‌లో నిఫ్టీ, బ్యాంకు నిఫ్టీతో పాటు ఎఫ్అండ్ఒను అనుమతించాలని ప్రతిపాదించింది.



# అక్టోబర్‌లో బ్యాంకు సెలవులు ఇవే..

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** బ్యాంకులతో కస్టమర్లకు ఎప్పుడూ ఏదోక పని ఉంటుంది. పెద్ద మొత్తంలో డబ్బులు డిపాజిట్ చేయడం లేదా విత్ డ్రా చేసుకోవడం, ఏదైనా లోన్ తీసుకోవడం, చెక్ డిపాజిట్ చేయడం లాంటి పనుల కోసం బ్యాంకులకు ఖాతాదారులు తప్పనిసరిగా వెళ్లాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో బ్యాంకులకు ఏ రోజులు సెలవులు ఉంటాయనేది ముందుగానే తెలుసుకోవడం మంచిది. దీని వల్ల ముందే జాగ్రత్త పడి నగదు లావాదేవీలు నిర్వహించుకోవడంతో పాటు సమయం ఆదా అవుతుంది. ప్రాంతాలను బట్టి బ్యాంకు సెలవులు మారుతూ ఉంటాయి. ప్రాంతీయ పండుగలను బట్టి రాష్ట్రాల వారీగా బ్యాంకు సెలవులు వేర్వేరుగా ఉంటాయి. మొత్తం 15 రోజుల పాటు అక్టోబర్‌లో బ్యాంకులు మూతపడనున్నాయి. శనివారం, ఆదివారంతో పాటు గాంధీ జయంతి, దసరా, దుర్గాష్టమి సందర్భంగా బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయి. ఏయే రోజులు బ్యాంకులు మూతపడతాయనేది ఇప్పుడు తెలుసుకుందాం. తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్‌నెలలో 10 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. అక్టోబర్ 2 గాంధీ జయంతి, అక్టోబర్ 22 దుర్గాష్టమి, అక్టోబరు 24 దసరా సందర్భంగా బ్యాంకులకు సెలవులు ప్రకటించగా, అక్టోబరు 1, 8, 15, 22, 29వ తేదీలు ఆదివారాలు, అక్టోబరు 14 రెండో శనివారం, అక్టోబరు 28 నాలుగో శనివారం సందర్భంగా బ్యాంకులకు సెలవు.




# అకౌంటెంట్ల స్థానాలను భర్తీ చేయనున్న కృత్రిమ మేధ!

**ముంబై, సెప్టెంబరు 26:** ఇటీవల టెక్ రంగంలో ఎక్కువగా వింటున్న పదం కృత్రిమ మేధ( ఏఐ). ముఖ్యంగా ఈ కొత్త టెక్నాలజీ కారణంగా ఉద్యోగాలు పోతాయనే ఆందోళన ఎక్కువ మంది నుంచి వినిపించింది. ఇదే సమయంలో ఏఐ కారణంగా ఉత్పాదకత పెరుగుతుందని, కొత్త ఉపాధి అవకాశాలు ఉంటాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఏఐ వల్ల కొన్ని రకాల ఉద్యోగాలు ప్రభావితం అవుతాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. తాజాగా ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఆడిటర్లు, అకౌంటెంట్లు ఏఐ కారణంగా ఉద్యోగాలను కోల్పోయే ప్రమాదం ఉందని కేంద్ర ఆర్థిక కార్యదర్శి టివి సోమనాథన్ తెలిపారు. ఆడిటర్లు, అకౌంటెంట్లు చేసే పనిని ఏఐ వేగంగా చేయగలదని ఆయన పేర్కొన్నారు. వ్యాపార కార్యకలాపాల్లో ఆటోమేషన్‌ను ఏఐ మరింత శక్తివంతంగా మార్చగలదు. కాబట్టి ఆడిటర్లు, అకౌంటెంట్లు చేసే పనిని ఏఐ భర్తీ చేయగలదు. భారత్ ఆర్థికవ్యవస్థలోలన క్రెడిట్ రుణాల విస్తరణ భవిష్యత్తులో పెరగనుంది. ప్రస్తుతం దేశ జిడిపిలో ప్రైవేట్ రంగం 55శాతం క్రెడిట్‌ని కలిగి ఉంది. చైనాలో 180 శాతం ఉంది, అయితే ఇది ఆరోగ్యకరమైనదని చెప్పట్లేదు. జిడిపిలో క్రెడిట్ విస్తరణ పెట్టుబడుల వృద్ధిని వేగవంతం చేస్తుందని సోమనాథన్ వివరించారు. ఈ నేపథ్యంలో క్రెడిట్ విస్తరణ ద్వారా అకౌంటెంట్లకు డిమాండ్ మరింత వేగంగా పెరుగుతుందన్నారు. దేశంలో ఆదాయ పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుతుండడం కూడా దీనికి దోహదం కానుందని ఆయన వెల్లడించారు.




# టాప్‌గేర్‌లో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్స్ విక్రయాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కొత్తగా రిలీజ్ అయిన ఐఫోన్ 15 అమ్మకాల్లో ఆపిల్ దూసుకుపోతోంది. భారత్‌లో కూడా తొలిసారిగా మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్ విడుదల చేయడంతో సేల్స్ పీక్‌లో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇదే జోరులో భారత్‌కు ఆపిల్ మరో శుభవార్తను అందించనుంది.ఇండియాలో కొత్తగా ఐఫోన్స్ తయారీ ప్రారంభించిన ఆపిల్, మరో 5 యేళ్లలో తన ఉత్పత్తిని ఐదు రెట్లు పెంచాలని యోచిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తద్వారా గతేడాది 7 బిలియన్ డాలర్లు ఉన్న ప్రొడక్షన్‌ను ఏకంగా 40 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్లాన్ చేస్తున్నట్లు చెప్పాయి. కంపెనీ టాప్ 5 మార్కెట్లలో భారత్ ఒకటి కావడం వల్ల కంపెనీ ఆ దిశగా ఆలోచిస్తూ ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం భారత్‌లో ఐఫోన్‌లను తయారు చేస్తున్న ఆపిల్, ఐప్యాడ్‌లు లేదా ల్యాప్‌టాప్‌ల ఉత్పత్తికి ప్రస్తుతమైతే ఎటువంటి ఆలోచన లేదని ఓ ప్రభుత్వాధికారి వెల్లడించారు. ఐటి హార్డ్‌వేర్‌కు సంబంధించిన పిఎల్ఐ స్కీమ్‌లో పార్టిసిపేట్ చేసి ప్రణాళికలు ప్రస్తుతం లేవన్నారు. వారి దృష్టి అంతా ఉత్పత్తిని పెంచడంపైనే కేంద్రీకరించినట్లు చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఆపిల్ ప్రపంచవ్యాప్తంగా 191 బిలియన్ డాలర్ల విలువైన ఐఫోన్‌లు, 38.36 బిలియన్ డాలర్ల విలువైన ఇతర వేరబుల్, ఇంటి ఉపకరణాలను విక్రయించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల్లో ఐఫోన్ల అమ్మకాలు 4శాతం మేర 156.77 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇక మిగిలిన ఇతర విభాగాల్లో కూడా స్వల్ప క్షీణత నమోదైంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.